
ఫ్లాష్‌బ్యాక్ 1991

# జైలు గోడల మధ్య హీరో సుమన్

ఆంధ్రభూమి వీక్లీ సీరియల్




విజయార్కె

# ఫ్లాష్ బాక్

# జైలు గోడల మధ్య హీరో సుమన్

-విజయార్కె












**జైలు గోడల మధ్య హీరో సుమస్**

(1991 ఆంధ్రభూమి వీక్లీ సీరియల్)

by

**VIJAYARKE**

vijayarke06@gmail.com

manrobocreations@gmail.com

www.manrobo.com

Price Rs 100/-

First Edition

1992

Second Edition

January 2017

Cover Design

T.Srikanth

Manrobo Publications

www.manrobo.com

**శోకంలో నుంచి శ్లోకం ...ఇది ఒక వ్యక్తిత్వ వికాసం**

దాదాపు ఇరవైఆరు సంవత్సరాల క్రిందటి సంగతి.ఎన్ని విజయవంతమైన చిత్రాల్లో కథానాయకుడిగా నటించి,అవార్డ్స్ అనుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకునే సమయంలో ఒకానొక దురదృష్టకర సంఘటన సుమన్ జీవితాన్ని కొంతకాలం చీకటిచాటున దాచేసింది కాలం.అయినా చీకటిని చీల్చుకుంటూ,వెండితెర వెలుగుల్లో స్టార్ గా నిలిచాడు.

సుమన్ ను జైలుకు  వెళ్ళాడు ...వచ్చాడు.(జైలుకు వెళ్లడమంటే దోషిగా కాదు.రిమాండ్ లో భాగంగా )

తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకున్నాడు.చలనచిత్రసీమలో ఇలాంటి దురదృష్టకర సంఘటన జరగడం తొలిసారి.

కొన్ని పత్రికల్లో అసత్యప్రచారాలు...బ్లూ ఫిలిం కేసు లో సుమన్ అరెస్ట్ అన్న వార్తలు.

మంచికన్నా చేదు..నెగిటివ్ తొందరగా వైరస్ లా వ్యాపిస్తుంది.ఏసీ గదుల్లో.అభిమానుల ప్రాంచంలో.కెమెరాల మధ్య బిజీ గా వుండే సుమన్ ను ఓ కాళరాత్రి పోలీసులు సినిమా ఫక్కీలో తలుపుతట్టి...స్టేషన్ కు తీసుకువెళ్ళి."యు అర్ అండర్ అరెస్టు"  అంటే...

తన మీద వున్నా కేసు ఏమిటో కూడా తెలియని పరిస్థితి...

1990  ప్రాంతంలో ఆంధ్రభూమిలో సినిమా జర్నలిస్ట్ (ఫ్రీ లాన్సర్ )గా సినిమా ఇంటర్ వ్యూస్ చేస్తోన్న సమయంలో సుమన్ గురించి రాయాలన్న ఆలోచన వచ్చింది.అందులో చిన్న స్వార్థం కూడా వుంది.ఇంటర్ వ్యూ సినిమా విశేషాలు రాస్తే ఆ వారంతో పూర్తవుతుంది.అదే ఒక సీరియల్ గా రాస్తే...

పాఠకులకు కొత్తదనంగా ఉంటుంది.రెమ్యూనరేషన్ పరంగా బావుంటుంది (అప్పటి నా పరిస్థితికి)

సుమన్ జైలుకు వెళ్ళడానికి  ముందు,

వెళ్ళాక జైలులో జరిగిన సంఘటనలు,
బెయిల్ మీద బయటకు వచ్చేక...
నిర్దోషిగా తీరు వచ్చేక...
ఇలా నాలుగు వారలు రాస్తే బావుంటుందన్న ఆలోచన.
కానీ ఆంధ్రభూమి ఎడిటర్ ను ఇందుకు ఒప్పించడం ఎలా?
సుమన్ గారిని కన్విన్స్ చేయడమెలా?
ఎడిటర్ సికరాజు (సి.కనకాంబరరాజు గారు) నేను పత్రికాప్రపంచంలో కృతజ్ఞతలు చెప్పుకోవాలిసిన వ్యక్తి.
"నాలుగువారాల సీరియల్ కాన్సెప్ట్ చెప్పాను..నామీద నమ్మకంతో ఓకే అన్నారు.
ఇప్పుడు సుమన్ గారిని కన్విన్స్ చేయాలి...
అన్నపూర్ణ స్టూడియోలో సుమన్ గారిని కలిసాను.ఇప్పటిలా మొబైల్స్, ఉబెర్ క్యాబ్స్ మెరుగైన రవాణా లేదు...నాకు వెహికల్ లేదు.బస్సు లోనే ప్రయాణం...అన్నపూర్ణ స్టూడియోకి  నాలుగుకిలోమీటర్ల నడక.
'ముందుగా కొంత సందేహించినా తన నిర్దోషిత్వం లక్షలాది పాఠకులకు చేరడం పట్ల ఆంతోషాన్ని వ్యక్తం చేసారు.
అక్కడ మొదలైంది మహాయజ్ఞం.
కొని నెలలపాటు సుమన్ తో భేటీ..ప్రతీ విషయాన్నీ ప్రతీ చిన్న సంఘటనను నోట్ చేసుకున్నాను.ముఖ్యంగా జాలిగోడల మధ్య జరిగిన సంఘటనలు,సుమన్ గారి ఫీలింగ్స్...
మొదటి వరం ఊహించని స్పందన...ఈ సీరియల్ కు వచ్చిన పోస్ట్ సాధారణంగా లేదు.ఓసారి పోస్ట్ మేన్ ఉత్తరాలు సంచులు కిందనే వెళ్లేంత స్పందన...
ఆలా నాలుగువారాలు అనుకున్న సీరియల్ ఇరవైనాలుగు వారాలు కొనసాగింది.సుమన్ తో గెస్ట్ గా ఒకరోజు అంటూ"తమ అభిమాన నటుడిని కలుసుకునే ప్రయత్నం అప్పుడే చేసాం.కొన్నివేల ఎంట్రీలు....అందులో కొందరిని

సుమన్ సినిమా షూటింగ్ జరిగేప్రాంతానికి తీసుకువెళ్లడం జరిగింది.సుమన్ వారితో కలిసి లంచ్ చేసాడు.
అన్నింటికన్నా జైలుగోడల మధ్య హీరో సుమన్ సీరియల్ కు బ్రహ్మారథం పట్టారు.సుమన్ ఈవితంలో జరిగిన ఆ విషాదఘటనకు చలించిపోయారు.
ఈ సీరియల్ ను ఒక వ్యక్తిత్వవికాస రచనగా భావించారు ఆ రోజులోనే..
ఎందుకంటే డిప్రెషన్ ను జయించడం
ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవడం
ఏసీలో వున్న వెండితెర కథానాయకుడు నేలమీద పడుకోవడం
అయినా ఏ క్షణం కూడా తన ఆత్మస్థయిర్యాన్ని కోల్పోలేదు.
ఈ పుస్తకం
జైలుగోడల మధ్య హీరో సుమన్ ఒక వ్యక్తిత్వ వికాసరచన గా భావించాలి.
ఎందుకంటే జీవితాన్ని జయించాలనుకునే వ్యక్తి ఒత్తిడిని, ఓటమిని, అవమానాలను ఎదుర్కొని గెలుపు శిఖరాన్ని చేరుకోవాలనుకునే వ్యక్తి ఎలా ఉండాలో, సుమన్ జీవితంలో జరిగిన ఎదుర్కొన్నసంఘటనలే సాక్ష్యం.ఈ పుస్తకం లో థ్రిల్లర్ ని మించిన అనుభవాలు వున్నాయి.. ఈ పుస్తకంలో మనం నేర్చుకోవలిసిన విషయాలున్నాయి.. ఈ పుస్తకంలో జీవిత సత్యం, గెలుపుకోసం మనం ఎలా యుద్ధం చేయాలో చెప్పే అంశాలు వున్నాయి. ఆంధ్రభూమిలో 1991 లో వచ్చిన సీరియల్ ను కాలయంత్రంలో వెనక్కి వెళ్లి చదవండి.
మీ స్పందన తెలియజేయండి.. మీ ఫీడ్ బ్యాక్ పంపించండి...

manrobocreations@gmail.com

www.manrobo.com

థాంక్యూ

**విజయార్కె**

## ఫ్లాష్ బాక్

## జైలు గోడల మధ్య హీరో సుమన్

సెన్సేషనల్ స్టార్ సుమన్,

ఎన్నో విజయవంతమైన చిత్రాల హీరో, లక్షలాది అభిమానుల కథానాయకుడు.

ఆ నిశ్శబ్దాన్ని పరామర్శిస్తే....

ఎన్నో విషయాలు.

ఎన్నెన్నో విషయాలు, అతని మనసుకు తప్ప, మరో మనిషికి తెలియని విషయాలు....

ఆంధ్రభూమి పాఠకులకోసం, లక్షలాది తన అభిమానుల కోసం మనసు విప్పి చెప్పిన అనుభూతుల అక్షరాలు.

నిశ్శబ్దంలో సుమన్ ని స్పృశిస్తే...

ఆ రోజు ఏప్రిల్ 15

సమయం పన్నెండు కావడానికి ఒక్క నిమిషం వ్యవధి వుంది.అదే సమయంలో రెడ్ కలర్ మారుతీకారు ఆంధ్రభూమి కార్యాలయంలోకి ప్రవేశించింది.

మామూలుగా వుండే రీడర్స్ గ్లామర్ కు, ఆ నిమిషం సినిమా గ్లామర్ తోడయింది.

అప్పటికే క్లాక్ టవర్ దగ్గర హడావుడి.

అదిగో మారుతీ సుమన్, ఎవరో అరిచారు.

అంతే,

ఆ కారును ఫాలో అయ్యారు అభిమానులు,సెక్యూరిటీని దాటి లోపలికొచ్చింది మారుతీ.

అప్పటికే అభిమానులు 'సుమన్...సుమన్' అంటూ ఉత్సాహంగా అరుస్తున్నారు.

ఆంధ్రభూమి ఆహ్వానాన్ని అందుకుని, చెప్పిన టైంకన్నా ఒక్క నిమిషం ముందే వచ్చిన సుమన్ ని సాదరంగా ఆహ్వానించారు దక్కన్ క్రానికల్ గ్రూప్ ఆఫ్ పబ్లికేషన్స్ ఎంప్లాయిస్!

***

థర్డ్ ఫ్లోర్,
ఆంధ్రభూమి వీక్లీ కార్యాలయం,
ఎడిటర్ క్యాబిన్.
ఆంధ్రభూమి వీక్లీ ఎడిటర్ సి.కనకాంబరరాజు సెన్సేషనల్ స్టార్ సుమన్ ను సాదరంగా ఆహ్వానించారు.

ఎడిటర్ గారి ఎ.సి ఛాంబర్ లో పలకరింపులు, కాఫీలు ....కూల్ డ్రింక్స్ అయ్యాయి.

దక్కన్ క్రానికల్ గ్రూప్ ఆఫ్ పబ్లికేషన్స్ కు సంబంధించిన డిపార్ట్ మెంట్ హెడ్స్ ఎడిటర్ ఛాంబర్ లో వున్నారు. అందరి పరిచయాలు అయ్యాయి.

ఎన్నో విషయాలు.....ఎన్నెన్నో విషయాలు.

సినిమాలు గూర్చి,జీవితం గురించి, సుమన్ వివాహం గురించి ఎన్నో ముచ్చట్లు, క్షణాలు, నిమిషాలు, గంటలు చాలా ఈజీగా గడిచిపోతున్నాయి.

సుమన్ మొట్టమొదటిసారిగా మనసు విప్పి మాట్లాడుతున్న సమయం.

వాతావరణం చల్లగా వుంది. ఎయిర్ కండిషనర్ చప్పుడు తప్ప మరే శబ్దం రావడం లేదు.

తన కెరీర్ గూర్చి మాట్లాడుతూ, తన లైఫ్ లో జరిగిన విషాద సంఘటన గూర్చి డీప్ గా చర్చ...

సుమన్ ముఖంలో ఒక్క క్షణం విషాదం, జరగకూడనిది, జరగరానిది జరిగింది.

ఒక నింద అతని కెరీర్ ని కొంతకాలం అడ్డుకుంది. దోషి, నిర్దోషి మధ్య ఉన్న సన్నని సరిహద్దు రేఖ అతని గ్లామర్ ని అవతలివైపుకి కొద్దికాలం నెట్టివేసింది.

అప్పుడు జరిగిన సంఘటనను చెప్పారు. తన మనసుకు తప్ప, మరే మనిషికి తెలియని తన అంతరంగంలో ఆవేదన బయటకు వచ్చింది.

అప్పటి సంఘటనలు చెబుతుంటే కళ్ళముందు జరిగినట్టు, ఆ సంఘటనలను మనంకూడా అనుభవించిన ఫీలింగ్.

తననెలా అరెస్టు చేసింది ఆ తర్వాతేం జరిగింది, మద్రాస్ సెంట్రల్ జైలులో తనెలా

గడిపింది, ప్రతి విషయాన్ని ఓ దృశ్యంలా ముందుంచాడు సుమన్.

నిజంగా ఇంతటి విషాదాన్ని, మరొకరైతే ఎలా తట్టుకునేవాళ్ళు?

ఇరుకు గదిలో నిందితులతో సహవాసం....

కింద నేలమీద నిద్ర...

టీకోసం, బీడీల మార్పు...

ఇవన్నీ తన  అభిమానులకు తనెందుకు చెప్పకూడదు. తనం అభిమానించే వాళ్ళతో తన అనుభూతులను ఎందుకు పంచుకోకూడదు?

ఎడిటర్ గారి ఆలోచన అతన్ని 'సరే' అనిపించింది.

ఆ క్షణమే రాజుగారి ఆలోచనలు ఓ రూపుదిద్దుకున్నాయి. బాధ్యతను నాకప్పగించారు.

ప్రతిరోజు షూటింగ్ గ్యాప్ లో తన ఫీలింగ్స్ ను, జరిగిన విషయాలను చెబుతుండేవారు.

ఒక్కోసారి తీరిగ్గా వుంటే ఫోన్ చేసి ఇంటికి పిలిపించి మాట్లాడేవారు.

సుమన్ చెప్పే ప్రతి అక్షరం, ప్రతి విషయం జాగ్రత్తగా నోట్ చేయడం జరిగింది.

***

**ప్రారంభానికి ముందు**

సుమన్ బ్లూఫిలిం కేసులో ఇరుక్కున్నాడు. బ్లూఫిలింస్ లో నటించాడు.

సుమన్ పై దృష్ప్రచారం...

ఒక విధంగా ఇది సెంటిమెంట్ పై కొట్టే దెబ్బ. ఒక హత్య చేసినా అసహ్యం కలగదు. కానీ ఓ అమ్మాయిపై అత్యాచారం జరిపినా, ప్రయత్నం చేసినా అసహ్యం వేస్తుంది. అందుకేనేమో!

సుమన్ పై ఈ విధమైన ప్రచారం .

జరిగినదొకటి

ప్రచారం మరొకటి.

అసలు వాస్తవం ఇంకొకటి....

మూడేళ్ళ వ్యవధిలో కేసు అనేక మలుపులు తిరిగింది.

సుమన్ పై ప్రచారం జరిగినట్టుగా బ్లూఫిలింస్ కేసు సుమన్ పై బుక్ చేయబడలేదు.

అసలు జరిగిందేమిటో తెలుసుకోవాలంటే...

***

**ప్రారంభం**

19 , మే 1985

అర్ధరాత్రి 11 .30 దాటింది.

ఆ రోజే బి.ఎల్.వి ప్రసాద్ గారి 'ఇద్దరు మిత్రులు' షూటింగ్ చేసి వచ్చారు.

చాలా అలసటగా వుంది.

కళ్ళు బరువుగా అనిపించసాగాయి. క్షణం తీరిక లేకుండా షూటింగ్.

ఒక్క క్షణం డబుల్ కాట్ మీద పడుకున్నారు. ఎ.సి చల్లదనం ఆ గదినంతా పరుచుకుంది. కళ్ళు మూతలు పడుతున్నాయి.

తెల్లారితే మళ్ళీ షూటింగ్.

లైఫ్ అంతా బిజీ.

ఆలోచిస్తుంటే ఒక్కోసారి బోర్ , మరోసారి ఇంట్రెస్ట్.

అప్పుడప్పుడు నిద్రపడుతుంది.

టైం పన్నెండవుతుంది. బయట కుక్కలు అరుస్తున్నాయి.

ఇంతలో తలుపులు మీద ఎవరో దబదబా బాదిన చప్పుడు.

సుమన్ తల్లిగారికి మెలకువ వచ్చింది.

అప్పటివరకూ షూటింగ్ తో అలసిపోయి వచ్చిన కొడుకును డిస్టర్బ్ చేయదల్చుకోలేదు.

తనే లేచింది. లైట్స్ వేసి తలుపులు తెరిచింది.

ఇంత అర్ధరాత్రి వచ్చింది ఎవరై వుంటారో బోధపడలేదు. తలుపు తెరవగానే పోలీసులు...!!

మామూలుగా కాదు.

పోలీసు కానిస్టేబుల్స్, సబిన్స్పెక్టర్లు , ఇన్ స్పెక్టర్లు,

ఇంత అర్ధరాత్రి వేళ పోలీసులు తమ ఇంటికి రావడమేమిటి? ఆశ్చర్యం, భయం, అనుమానం....ఎన్నో భావాలు.

తన బెడ్ రూంలో డబుల్ కాట్ మీద పడుకొని తెల్లారి తీయబోయే సీన్ గూర్చి ఆలోచిస్తున్నాడు సుమన్.

బయట ఎవరో తల్లితో మాట్లాడుతున్నట్టు వినిపించింది. ఇంత అర్ధరాత్రివేళ ఎవరబ్బా అనుకుంటూ లేచి వెళ్ళాడు.

'ఏమిటి ఇన్ స్పెక్టర్, వాటీజ్ ద మ్యాటర్?'' అడిగాడు సుమన్.

''మీ ఇంట్లో ఎవరో బాంబు పెట్టినట్టు మాకు ఇన్ ఫర్మేషన్ వచ్చింది. మీ ఇంటిని సోదా చేయాలి'' చెప్పాడు ఇన్ స్పెక్టర్.

బయటకి తొంగిచూశాడు సుమన్. కానిస్టేబుల్స్ చాలామందివున్నారు. వాళ్ళ చేతుల్లో రైఫిల్స్.

కొందరు కానిస్టేబుల్స్ లోపలికి వచ్చేశారు. తలో మూలకు వెళ్లి ఇంట్లో వెతకసాగారు. డ్రాయింగ్ రూమ్, డైనింగ్ హాల్, కిచెన్, బెడ్ రూమ్ అన్ని వెతుకుతున్నారు.

ఇదంతా ఏమిటో అర్ధం కావడం లేదు! అంతా కంగారు, గడబిడ, గందరగోళం.

క్షణాలు...ఒక్కో క్షణం ఒక్కో ఫీలింగ్....

''మీరొకసారి  పోలిసు స్టేషన్ కు రావాలి'' ఇన్ స్పెక్టర్ కంఠం ఖంగుమంది. అప్పటికే సోదా పూర్తయింది. బాంబులు ఏవీ లేవు.

''ఎందుకు?'' అడిగింది సుమన్ తల్లి.

సుమన్ వైపు తిరిగి చెప్పాడు ఇన్ స్పెక్టర్ ''మీతో పనివుంది''

''రేపు మార్నింగ్ వస్తాను'' చెప్పాడు సుమన్.

''లేదు. ఇప్పుడే రావాలి. జస్ట్ కొద్దిసేపే. తర్వాత మీరెళ్ళిపోవచ్చు?'' ఇన్ స్పెక్టర్ చెప్పాడు ఆజ్ఞాపిస్తున్నట్టుగా.

''వచ్చింది పోలీసులు. వెళ్ళకపోతే బావుండదు. కానీ ఇంత అర్ధరాత్రివేళ తను వెళ్ళడమేమిటి?'' తనలో తానూ అనుకున్నాడు.

కానీ వెళ్ళక తప్పదు. వెళ్ళాలి.

''పదండి'' అన్నాడు బయటకు నడుస్తూ...

''బాబూ!'' తల్లి వారించబోయింది.

ఎందుకో ఆమె సిక్స్త్ సెన్స్ ఏదో హెచ్చరిస్తున్నట్టనిపించింది!

***

పోలీసు స్టేషన్.

ఇన్ స్పెక్టర్ అడగడం మొదలెట్టాడు. సుమన్ కు సంబంధించి ప్రతి విషయాన్ని అడిగాడు. మీ పేరేమిటి? స్వస్థలం మెక్కడ? మీ ఫ్రెండ్స్ పేరేమిటి? ఒక్కటేమిటి? సుమన్ కు సంబంధించిన ప్రతి విషయాన్ని అడిగాడు.

సుమన్ కు ఇవన్నీ ఏమిటో? ఎందుకో? అర్థం కావడం లేదు. అయినా యాంత్రికంగా అన్నింటికీ సమాధానాలు చెబుతున్నాడు.

''సార్. ఇంట్లో మమ్మీ ఒక్కర్తే ఉంటుంది వెళ్ళాలి'' ఇన్ స్పెక్టర్ తో చెప్పాడు సుమన్.

కొన్ని బ్లాంక్ పేపర్లు తీసుకొచ్చాడు ఇన్ స్పెక్టర్.

''వీటి మీద సైన్ చేయండి'' అన్నాడు.

''ఎందుకు?'' సుమన్ కన్ ఫ్యూజన్ లో పడిపోయాడు.

ఓ ఖైదీని సుమన్ ముందే చితకబాదారు. వాళ్ళేదీ డైరెక్ట్ గా చెప్పినట్టు అనిపించడం లేదు.

ఆలోచించుకునే వ్యవధి కూడా లభించలేదు.

తనున్నది పోలిసు స్టేషన్ లో.

అందులో అర్ధరాత్రి.

బయటపడాలంటే వాళ్ళు చెప్పినట్టు చేయడంతప్ప గత్యంతరం లేదు అనుకుంటూ. బ్లాంక్ పేపర్లమీద సంతకం చేశాడు.

అంతే కొద్దీ సమయం తర్వాత సినిమాట్రిక్ లా జరిగిందది!

''యూ ఆర్ అండర్ అరెస్ట్'' అన్నాడు ఇన్ స్పెక్టర్ హఠాత్తుగా.

''ఎందుకండీ?'' సుమన్ లో ఓవైపు అయోమయం, మరోవైపు ఆవేశం.

''తరువాత తెలుస్తుంది'' వెళ్ళిపోయాడు ఇన్ స్పెక్టర్.

ఇద్దరు కానిస్టేబుల్స్ వున్నారు.

సుమన్ కు ఏం చేయాలో పాలుపోవడం లేదు. ఏదో ఒకటి చేయాలన్న ఆలోచనకు బ్రేక్ పడింది. తను అనవసరంగా ఇందులో చిక్కు పడిపోయాడు.

***

నిశ్శబ్దం రాజ్యమేలుతోంది.

పూజాగదిలో కూర్చున్నది సుమన్ తల్లి.

క్షణాలు...నిమిషాలు...గంటలు...

కొడుకు ఎప్పుడు వస్తాడా అని ఎదురుచూస్తోందా తల్లి.

చిరునవ్వడైనా బాబూ వచ్చావా? అని ప్రశ్నించాలనే తపన. అక్షరాల్లోకి తర్జుమా చేయలేని కన్నతల్లి ఆరాటం ఆ గదిలో నిస్సహాయంగా నిలబడిపోయింది.

ఎదురుగా షిరిడి సాయిబాబా విగ్రహం. బాబా ముందు మోకరిల్లిందామె.

***

తెల్లవారింది.

అప్పటికే సుమన్ ను రాత్రి స్టషన్ కు తీసుకెళ్ళిన విషయాన్ని సుమన్ తల్లి అందరికీ తెలియపరిచింది.

లాయర్లు, శ్రేయోభిలాషులు, తల్లి అందరూ స్టేషన్ కు బయలుదేరారు. అసలు సుమన్ ఎక్కడున్నాడో వాళ్ళకు్కూడా తెలియదు.

సుమన్ ను ఏ స్టేషన్ లో అయితే ఉంచారో అదే స్టేషన్ కు వచ్చాడు సుమన్ వెల్ విషర్స్ లాయర్, తల్లి.

సుమన్ లేరని చెప్పారు వాళ్ళు.

తల్లి కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా వున్నాయి.

ఇలాంటి విపత్కర పరిస్థితి ఆమె కలలో కూడా ఊహించలేదు.

సుమన్ లోపలున్నాడు, చూస్తున్నాడు. తల్లి వచ్చింది. వెళ్ళింది చూశాడు. కానీ వాళ్ళు దూరంలో వున్నారు.

ఎందుకిలా జరుగుతోంది?

టీ ఇచ్చినా తాగలేకపోయాడు. అసలు తననెందుకు అరెస్టు చేశారో తెలియాలి. అప్పటివరకూ తనకి టార్చర్ తప్పదు.

మధ్యాహ్నం మరో ఇన్ స్పెక్టర్ వచ్చాడు. పేరు డేవిడ్. చూడ్డానికి మంచి వ్యక్తిలా వున్నాడు. అతనన్నాడు ''సారీ...మిమ్మల్ని స్టేషన్ లో ఉంచక మాకు తప్పదు. దయచేసి మీరు నన్నేం అడగవద్దు. మీకేం కావాలో చెప్పండి. మీకిష్టమైన ఫుడ్ తినండి '' అన్నాడు.

''అదేమిటండీ. అసలు నన్నెందుకు అరెస్టు చేశారో చెప్పండి. నా వెనుక ఏం జరుగుతుందో చెప్పండి. ప్లీజ్'' సుమన్ అతన్ని రిక్వెస్ట్ చేశాడు.

''సారీ. దయచేసి నన్నేం అడగవద్దు. ఒక్కటి మాత్రం చెప్పగలను. మీకు ఏసు మంచి చేస్తాడు. మీకు న్యాయం జరుగుతుంది. మీరు బాగా భోంచేయండి. మళ్ళీ మంచి ఫుడ్డు ఎప్పుడు తింటారో!''బాధగా అన్నాడతను.

అతని మంచితనానికి చలించాడు సుమన్

అతని మాటల వెనుక ఏదో హెచ్చరిక వినిపించింది.

అప్పటికే సుమన్ అప్ సెట్టయ్యాడు.

''మిమ్మల్ని ఈవినింగ్ ఓ ప్లేస్ కు తీసుకెళ్తారు'' చెప్పాడు ఇన్ స్పెక్టర్.

''ఎక్కడికి?'' అని అడగాలకున్నాడు. కానీ లాభం లేదు. చెప్పరు కూడా.

***

సైదాపేట కోర్టు.

జనం ఎవ్వరూ లేరు. ఒక్క పోలీసులు, తాను తప్ప.

అన్ని గదులూ మూసేవున్నాయి. ఒక రూమ్ ఓపెన్ చేశారు.

స్పెషల్ మేజిస్ట్రేట్ (ప్రత్యేక న్యాయమూర్తి) వున్నారక్కడ.

''మీ మీద మూడు కేసులున్నాయి. మీరేమంటారు?'' జడ్జి అడిగారు.

సుమన్ ఒక్క క్షణం షాక్ నుండి తేరుకోలేకపోయాడు.

తన మీద మూడు కేసులా?

తన మీద కేసులెందుకుంటాయి?

''సెక్షన్ 307 అట్టెంప్ట్ మర్డర్, సెక్షన్ 420 చీటింగ్, అంతేగాక గూండాస్ యాక్ట్ కింద కూడా కేసులు బుక్ అయ్యాయి.''

షాక్...షాక్...మామూలు షాక్ కాదు! అతని కళ్ళముందు విస్ఫోటనం!

షూటింగ్స్ తప్పితే ఇల్లు, తప్పితే సరదాగా షాపింగ్. అలాంటి తనపైనే ఇలాంటి కేసులు బుక్ చేయడమేమిటి?

జడ్జి అన్నారు.

''మీరు మీ తరపున లాయర్ ని పెట్టుకోవచ్చు''

తనది నాన్ బెయిలెబుల్ కేసు.

అంటే తనకు బెయిల్ అవకాశం కూడా లేదు. సుమన్ కు క్షణం ఏమి తోచలేదు.

ఇదంతా నిజంగా నిజమా? ఆ షాక్ నుండి కోలుకోకముందే మద్రాసు సెంట్రల్ జైలుకు తరలించారు సుమన్ని..

ఆదివారం రాత్రి–

సాధారణంగా సాయంత్రం ఆరు దాటిందంటే జైలు గెట్ ఓపెన్ చేయరు.

సుమన్ను  క్లోజ్ ప్రిజన్ లో ఉంచారు.

కేవలం ప్రమాదకరమైన వ్యక్తులను, తీవ్రతమైన నేరస్థులను మాత్రమే క్లోజ్ ప్రిజన్ లో ఉంచుతారు. ఇక్కడ ఎంతకాలం గడపాలో?

చిత్రంగా అంత బాధలో ఒక కన్నీటి చుక్క కూడా నేలరాలలేదు.

అమ్మ...

అమ్మ... జ్ఞాపకం వచ్చింది. నిరంతరం తన శ్రేయస్సుకోసం, తనని కంటికి రెప్పలా కాపాడుకునే తల్లి.

ఏం చేస్తుందో? ఎంత వ్యధ చెందుతోందో..

***

''బాబూ'' ఉలిక్కిపడి అరిచింది తల్లి.

ఆమె కళ్ళు ఎర్రగా జ్యోతులయ్యాయి. కంటికి నిద్ర దూరమైంది కొడుకు ఎక్కడ వున్నాడో, ఎలా వున్నాడో తెలియదు.

పచ్చి మంచినీళ్ళు ముట్టకుండా అలాగే జీవశ్చవంలా పడివుంది.

కొడుకు ఏమైపోయాడో అనే ఆరాటం!

మరోవైపు తన నిస్సహాయత్వం.

***

సెంట్రల్ జైలు! దాంట్లో సుమన్.

కలలోకూడా ఊహించని విషయం. ఒక రైజింగ్ స్టార్ సెంట్రల్ జైలులో వుండడం బహుశా చలనచిత్ర చరిత్రలో మొదటిసారేమో!

ఆ రోజు రాత్రి అంతా  నిద్రలేదు.

ఆ రాత్రంతా జాగరమే.

తెల్లవారింది.

తాను వుంది జైలులో. లోపలికి పేపరు వచ్చింది.

పేపరులో చూశాడు సుమన్.

అందులో అరెస్టు వార్త ప్రముఖంగా వచ్చింది. గుండాస్ యాక్ట్ తదితర సెక్షన్ల క్రింద అరెస్టు చేసినట్లు వుంది.

ఓ పెద్ద పుస్తకం ఇచ్చారు.

తన మీద ఫైలుచేసిన ఎఫ్.ఐ.ఆర్ అది.

దాన్ని స్టడీ చేసి చదుకోమన్నారు. సుమన్ గుర్తులు తీసుకున్నారు. తర్వాత సంబంధితాధికారి వచ్చి జైలు నియమ నిబంధనలు చెప్పరు.

సుమన్ వాటిని యాంత్రికంగా వినసాగాడు.

కాలం ఆగిపోయినట్లు అనిపించింది. ఆ క్షణం ఏం చేయాలో అర్థం కాలేదు.

***

కేసుకు ఏమాత్రం సంబంధం లేకుండా మరుసటిరోజు పేపర్లలో (తెలుగు పత్రికలలో కాదు) బ్లూఫిలిం కేసులో సుమన్ అనే సారాంశంతో కూడిన వార్తలు ప్రత్యక్షమయ్యాయి.

అది చూసి ఏం చేయాలో తోచలేదు సుమన్ కు.

అసలిదంతా ఏమిటి?

పత్రికలూ తనపై వచ్చిన ఆరోపణలను ఈ విధంగా క్యాష్ చేసుకుంటూన్నాయా?

ఎఫ్.ఐ.ఆర్ లో తన మీద వున్న కేసులకు పత్రికలలో వచ్చిన వార్తలకు పొంతనలేదు.

ఇది నిజంగా ఆశ్చర్యపడవలసిన విషయమే. ఇప్పటికి సుమన్ మీద బ్లూఫిలిం కేసు ఉందని, ఆ కేసు గూర్చే జైలుకు వెళ్ళాడని అంతా అనుకుంటారు. నిజంగా మాత్రం ప్.ఐ.ఆర్ లో బ్లూఫిలిం ప్రసక్తే లేదు.

ఆ వార్త చదివిన సుమన్ హర్ట్ అయ్యాడు.

ఆ తరువాత తమిళ పత్రికలూ ఈ వార్తను ప్రముఖంగా ప్రచురించడం ప్రారంభించాయి. వాటిమీద రోజుకో విధంగా వార్తలు బయలుదేరాయి. సుమన్ మీద ఫైల్ చేసిన ఎఫ్.ఐ.ఆర్ న్యూస్ కన్నా ఈ వార్తకే అక్కడి పత్రికలూ

ప్రచారాన్నిచ్చాయి. వాటి ట్రాన్సలేషన్స్ ను తెలుగు పత్రికలూ వేశాయి.

ఈ విషయంలో తెలుగు ప్రెస్ కు నేను థాంక్స్ చెప్పాలి. ఎందుకంటే తెలుగు ప్రెస్ మిగతా కొన్ని పత్రికలు సమంగా రెండు వెర్షన్స్ ప్రచురించాయి అన్నాడు సుమన్.

***

సుమన్ ను చూడడానికి తల్లి వచ్చింది.

''బాబూ''

ఎదురుగా తల్లి ఆమె కళ్ళల్లో కన్నీళ్ళు సుడులు తిరక్కపోయినా మనిషి గంభీరంగా వున్నా అది కొడుకు కోసమే.

ఒక్కోసారి కన్నీళ్ళు కార్చడం కన్నా కన్నీళ్ళను దిగమింగుకోవడమే పెద్ద పనిష్మెంట్ అవువుతుంది.

కొడుకును ఆ పరిస్థితుల్లో చూడవలసి వస్తుందనుకోలేదు. తాను కొడుకును ఓదార్చాలా? ఎలా?

''ఎలా వున్నావమ్మా?''

''బాబూ..'' అతని చేతుల మీద తన చేతులు వేసింది. ఆమె గొంతు వణుకుతోంది.

''అంతా సర్దుకుపోతుంది బాబు.నేను లాయర్లతో మాట్లాడాను'' అంతకు మించి మాట్లాడలేకపోయింది.

ఇద్దరి మధ్యా మౌనం.

ఎవర్ని ఎవరు ఓదార్చాలో తెలియని పరిస్థితి.

***

జైలు వాతావరణానికి అలవాటుపడడం చాలా కష్టం. అయినా సుమన్ వాటిని పెద్దగా పట్టించుకోలేదు.

పక్కకు తిరిగాడు. నేలమీదే పడక. ఒక బెడ్ షీట్, దిండు, చిన్నగది.

అందులో తనతోపాటు మరో ముగ్గురు.

***

అందులోనే ఓ మూల లెట్రిన్, బాత్రూమ్, కిచెన్ అన్నీ ఆ గదిలోనే ఓ కుండలో నీళ్ళు. ఆ నీళ్ళనే అన్నింటికీ ఉపయోగించుకోవాలి.

మామూలు వ్యక్తులకు ఓకే.లగ్జరీలో పుట్టి పెరిగిన సుమన్ లాంటి వ్యక్తికి అదీ సినిమా ఇండస్ట్రీలో హీరోగా వున్న వ్యక్తికి అలాంటి వాతావరణం నిజానికి ఇబ్బందే. కష్టమే.

ఒక్కోసారి ఆ గదిలో ఏడుగురు కూడా వుంటారు.

ఉదయం లేవడం, బ్రేక్ ఫాస్ట్ గా రెండు చపాతీలు, కప్పు టీ

లంచ్ కు రైస్, పప్పు, నైట్ లో రెండు చపాతీలు ఇదీ అక్కడ సుమన్ ఆహారం.

రోజూ క్యూలో నిలబడ్డాం, ఆహారం తెచ్చుకోవడం....

ఆ జైల్లో వున్నవాళ్ళకు సుమన్ గూర్చి తెలుసు అతనో హీరో అని.

తమిళంలో కూడా సుమన్ పిక్చర్స్ చేశాడు. తమిళ ప్రేక్షకులకు కూడా సుమన్ పరిచయమే.

అలాంటి వ్యక్తి కేవలం తిండికోసం క్యూ కట్టడం వాళ్ళను బాధించింది. వాళ్ళలోవాళ్లే తీసుకొచ్చే వాళ్ళు.

స్నానానికి నీళ్ళు కూడా తోడేవారు. కానీ సుమన్ కిది నచ్చలేదు తనకోసం వాళ్ళు అలా చేయడమెందుకు? తానూ ఓ మనిషే.

వాళ్ళతో మాట్లాడ్డం తన దినచర్యలో ఓ భాగం చేసుకున్నాడు. వాళ్ళవల్ల ఎన్నో విషయాలు తెలిసాయి. వాళ్ళ చరిత్ర, కథలు వింటుంటే సుమన్ కు ఆశ్చర్యం కలిగేది.

నిజజీవితంలో కూడా సినిమా కథలను మించిన విషాదకరమైన గాథలుంటాయని తెలుసుకున్నాడు.

***

చాలా మంది లాయర్లు వెనుకంజ వేశారు.

సుమన్ కేసును టేకప్ చేయడమంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫైట్ చేయడమే.

బహుశా అందుకేనేమో ఎవ్వరూ ముందుకు రాలేదు.

ప్రతిరోజు లాయర్లను సంప్రదించడానికి ముందు బాబాను వేసుకునేది సుమన్ తల్లిగారు ."బాబా నా కొడుకు ఏ తప్పు చేయలేదని నీకు తెలుసు...నా బిడ్డకు నువ్వే దారి చూపించాలి"అని వేడుకుంది.

ఆ రోజు ప్రముఖ లాయర్ జి. రామస్వామిగారిని కలిసింది.

కేసు విషయం అర్థం చేసుకున్న లాయర్ హృదయం ఆర్ద్రమైంది. అప్పటికే సుమన్ కేసు పేపర్లలో చదివాడు

''చూడమ్మా తల్లి గుండెకోతను అర్థం చేసుకోగలను. మీ అబ్బాయి కేసును నేను టేకప్ చేస్తాను. అతను నిర్దోషి అని నాకనిపిస్తే ఆ కేసును నేను వాదిస్తానమ్మా '' అన్నారాయన.

జి.రామస్వామిగారు జి ఆర్ గా తమిళనాడులో ప్రఖ్యాతిగాంచిన న్యాయవాది.

***

లాయర్ జి.రామస్వామిగారు సుమన్ ను కలుసుకున్నారు.

''మీ కేసు నేను టేకప్ చేస్తాను. అయితే ఒక కండిషన్. డాక్టర్ల దగ్గర, లాయర్ల దగ్గర ఏది దాచకూడదు. ఏం జరిగిందో మొత్తం నాకు తెలియాలి. అందులోమీతప్పు ఎంత ఉందొ తెలియాలి. నిజాలు అన్నీ నాకు తెలిస్తే నేను కేసును వాదించి గెలిపించగలను.''

''సార్ మీరు నా కేసును టేకప్ చేస్తున్నందుకు చాలా ఆనందంగా వుంది. మీ ముందు నేను దాచిపెట్టేది ఏమి లేదు.. ఒక్కటి మాత్రం చెప్పగలను. నేను నిర్దోషిని'' అన్నాడు సుమన్.

''ఒక వేళ తర్వాత తెలిస్తే నేను చేయగలిగింది ఏమి ఉండదు'' సుమన్ నుండి నిజాన్ని రాబట్టడానికి మరోసారి ప్రయత్నం చేశారు లాయర్ జి.ఆర్.

తానూ నిర్దోషినని మరింత దృఢంగా చెప్పాడు సుమన్.

''ఓకే ఆల్ రైట్ నేను మీ కేసు టేకప్ చేస్తాను'' అంటూ డిటైల్స్ తీసుకున్నారు.

వెళ్లేముందు మరోసారి హెచ్చరించారు లాయర్ జి.ఆర్

సరిగ్గా నెల తరువాత సుమన్ ను గుండాస్ యాక్ట్ కాంపౌండ్ లో అంటే క్లోజ్ ప్రిజన్ లోకి పంపించారు.

***

దాదాలు, రౌడీషీటర్స్, డ్రగ్స్ అమ్మేవాళ్ళు-ఇలాంటి వాళ్ళని ఉంచే సెల్ అది. అందులో సుమన్ ని ఉంచారు. ఆ రోజుకూడా నిద్రకు దూరమయ్యాడు సుమన్.

బలవంతంగా నిద్రపోవాలన్నా జరిగిన సంఘటనలు అతనిలో ప్రశాంతతని దూరం చేస్తున్నాయి.

తరచుగా సెల్ మార్చేవాళ్ళు.

దానివల్ల రోజు కొత్త పరిచయాలు.

ఒక్కో సెల్ లో నలుగురు నుండి ఏడుగురు వరకూ ఉండేవారు. సుమన్ సెల్ గ్రౌండ్ ఫ్లోర్ లో వుంది.

డైనింగ్ టేబుల్ ముందు, ఖరీదైన ప్లేట్లలో బ్రేక్ ఫాస్ట్ చేసిన తను సత్తు పళ్లెంలో తినడం మర్చిపోలేని అనుభవం, అలాగే అన్నం కూడా. అసలు ఆ వాతావరణంలో ఇమడడానికి సుమన్ చాలా కష్టపడవలసి వచ్చింది.

రోజు క్యూలో నిలబడ్డం.

ఇక్కడో విషయం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

సుమన్ ను తరచూ సెల్ మార్చడంవల్ల ఓ విధంగా మంచి జరిగిందనే చెప్పాలి.

ఇదే విషయాన్ని సుమన్ ఇంటర్వ్యూలో ప్రస్తావిస్తూ ''వాళ్ళ దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను. వాళ్ళలో రకరకాల నేరాల మీద వచ్చిన వాళ్ళున్నారు. వాళ్ళు కోర్టులో ఎలా మాట్లాడాలి? కోర్టులో ఎలా ప్రశ్నలడుగుతారు ? లాంటి విషయాలు చెప్పేవారు.

అంతేకాదు, ఒక్కోసారి వాళ్ళను చూస్తుంటే ఆశ్చర్యం కలిగేది నాకు. ఇలాంటి క్యారెక్టర్స్ సినిమాల్లోనే కాదు, రియల్ లైఫ్ లో కూడా వుంటారా? అసలు నేరాలు ఎలా చేస్తారు, ఎందుకు చేస్తారు? అనే విషయాలు సమాజంపట్ల అవగాహన

చాలావరకు వీళ్ళ దగ్గర నేర్చుకున్నాను.

అక్కడ కూడా అప్పుడప్పుడు చిన్నచిన్న గొడవలు జరిగేవి. కానిస్టేబుళ్ళందరి ముందు కొట్టినా రాయిలా వుండేవారు. అసలు గట్స్ అంటే ఏమిటో వాళ్ళ దగ్గర నేర్చుకున్నాను. అంతేకాదు దెబ్బతిన్న మనుషుల్లో ప్రతీకారం ఎలా వుంటుందో కళ్లారా....చూశాను.''

ఆ రోజు మే 23 .

''అమెరికా అల్లుడు' రిలీజ్ అయింది.

ఆ చిత్రం రెలీజవుతుందంటే ఆత్రుతే- ఆదుర్దా! ఒక అనీజీ ఫీలింగ్.

ఆ చిత్రం రిలీజ్ రోజున థియేటర్ లో అభిమాన ప్రేక్షకుల మధ్య కూర్చోవాలనుకున్నాడు. ఆడియన్స్ చప్పట్లతో, అభిమానుల అల్లర్ల మధ్య ఆనందాన్ని, అనుభూతిని పంచుకోవాలనుకున్నాడు.

మామూలుగా అయితే రిలీజ్ అయిన సెంటర్లనుండి వచ్చే ప్రోగ్రెస్ ను వింటూ కూర్చునేవాడు.

ఇప్పుడా...అవకాశం లేదు!

జైలు  గోడల మధ్య వున్నప్పుడు రిలీజైన మొదటి పిక్చర్ అది!

ఓ ప్రక్క ఆందోళన. ప్రేక్షకులు  ఈ చిత్రాన్ని ఎలా రిసీవ్ చేసుకుంటారో? తను జైలుకు రావడం, తన మీద పత్రికల్లో వార్తలు రావడం, దీని ప్రభావం సినిమా మీద ఎంతవరకు పడుతుందో?

ఆరోజు ప్రతీ క్షణాన్ని లెక్కిస్తూ గడిపాడు. 'అమెరికా అల్లుడు' బాగానే పోతుందని తెలిసింది.

''చాలు....ఆ మాత్రం చాలు... ఒక నటుడికి తను నటించిన చిత్రం బాగాపోవడం నిర్మాత 'సేఫ్' అవ్వడం కన్నా కావలసిందేముంటుంది- తృప్తిపడ్డాడు.

***

సుమన్ తల్లి కొడుక్కి బెయిల్  కోసం ప్రయత్నిస్తోంది. తమిళనాడులో ప్రముఖ లాయర్ జి.ఆర్ కేసు టేకప్ చేయడానికి అంగీకరించారు.

జి.ఆర్ (జి.రామస్వామి) గారు తన ప్రయత్నాలు మొదలుపెట్టారు. జైలులో వారానికో సినిమా వేస్తారు(మధ్యలో సుమన్ సినిమా ఉన్నప్పటికీనీ వేయలేదని తెలిసింది(?)

తల్లి వారానికి మూడుసార్లు వస్తుంది.

వచ్చిన ప్రతీసారీ మౌనంగా కొడుక్కు ధైర్యం చెప్పడం తప్ప మరేమీ చేయలేకపోతోంది ఆమె.

***

''అమ్మా''

ఉలిక్కిపడి లేచాడు సుమన్.

అప్పుడే తెల్లారుతోంది. సెల్ లోనివాళ్ళు నిద్రలేచారు. సుమన్ వైపు ఆశ్చర్యపడి చూశారు. ''ఏమిటి భాయ్ కలవరిస్తున్నావు'' అడిగాడు ఓ వ్యక్తి.

తర్వాత తెలిసింది వాళ్ళకు ఆ రోజు సుమన్ బర్త్ డే అని. అందరూ కలిసి సుమన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. దాదాపు అన్ని సెల్స్ లోని వాళ్ళూ పాటలు పాడారు.

ఆ రోజు బ్రేక్ ఫాస్ట్ చేయబుద్దేయలేదు.

సుమన్ తల్లి వచ్చింది!

ప్రపంచంలో వున్నా దిగులంతా ఆవిడ కళ్ళలో ప్రస్ఫూట మవుతోంది.

విషాదం మూర్తీభవించిన ఆమెని చూస్తుంటే సుమన్ కడుపు తరుక్కుపోతోంది.

ఇద్దరి మధ్య నిశ్శబ్దం.

మౌనంగా కొడుకును ఆశీర్వదించింది. అంతకన్నా ఏం చేయగలదా తల్లి.

***

రాఖీ పండుగ రోజు సాధారణంగా జైలుకు కాలేజీ స్టూడెంట్లు మార్వాడీ అమ్మాయిలు వచ్చిజైలులో వున్నా వాళ్ళకు రాఖీ కట్టి వెళ్తారు .

ఓ మార్వాడీ అమ్మాయి వచ్చి ''అన్నయ్యా నీకు రాఖీ కడతాను'' అంది. సుమన్ కు అన్నలు, తమ్ముళ్ళు, లేరు. అక్కచెల్లెలు లేరు.

''అన్నయ్యా, నువ్వు నిర్దోషివి, నువ్వు త్వరగా బయటకు వస్తావు. వచ్చే సంవత్సరం నేను నీకు రాఖీ కట్టను ఈ జైలులో'' అంది సిన్సియర్ గా ఆ అమ్మాయి. ఆ క్షణాన .

సుమన్ ను ఇంటర్వ్యూలో సినిమా ట్రిక్ లా జరిగిన ఓ సంఘటన చెప్పారు.

''మా సెల్ దగ్గరగా కాళీ అనే గూండా ఉండేవాడు. అతను అప్పుడప్పుడు ఫుడ్ గూర్చి గొడవ చేసేవాడు. అతనికి పెట్టిన కోటా సరిపోయి కాదు. అందరి దగ్గరా అడ్డుక్కునేవాడు. బెదిరింపుతో, దౌర్జన్యంతో ఓసారి నన్ను అడిగాడు. అతను అడిగిన పద్ధతి నచ్చలేదు.

అతను రెచ్చిపోయాడు. నాలో సహనం నశించింది. ఫిజికల్ గా ఫైట్ కు ప్రిపేరయ్యాను. కానీ కొందరు వచ్చి అతన్ని తీసుకెళ్ళారు.

ఆ తర్వాత నాకే ఎలాగో అనిపించింది. రిలీజ్ అవ్వడానికి వన్ వీక్ ముందనుకుంటాను అతను ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆ రోజు చాలా ఫీలయ్యాను. అన్నకూడా తినాలన్పించలేదు.

మరో అనుభవం చెబుతూ-

''మాకు ఒకేసారి టీ ఇచ్చేవాళ్ళు. నేను టీ బాగా తాగేవాడిని టీ తో పాటు బీడీల కట్ట ఇచ్చేవాళ్ళు. నాకు సిగరెట్, బీడీ అలవాటు లేదు. టీ మాత్రం అలవాటుంది.

ఆ తర్వాత నా వంతుగా వచ్చిన బీడికట్ట అవసమున్న వాళ్ళకు ఇచ్చేసి ,అతని టీ తీసుకునే వాడిని. ఆ అనుభవం మర్చిపోలేనిది. కేవలం టీకోసం బీడీలు మార్చుకునే వాడిని. ఆ టీని మూడుసార్లు వేడి చేసుకొని కొద్దికొద్దిగా తాగేవాడిని.

ఆ సెల్ లోనే మూడు చిన్న చిన్న రాళ్ళను తయారుచేసి టీని లోటాలాంటి దానిలో కాచుకుని త్రాగేవాడిని.

క్లోజ్ ప్రిజన్ లో ఉన్నప్పుడు-

రెండు వారాల తర్వాత ఓ రోజు ఉన్నట్టుండి అర్ధరాత్రి మంటలు వచ్చాయి. మా

జైలుకు అవతలివైపు మార్కెట్ వుంది. అది తగులబడింది. ఆ మంటలు వేడి మా వరకూ వచ్చిందంటే, అవి ఎంత భయంకరమైన మంటలో ఊహించుకోండి!

ఖచ్చితంగా టైం ఎలా తెలుసంటే 'ఎర్లీ మార్నింగ్ ఫోర్ కు ఎలక్ట్రిక్ ట్రెయిన్ వెళ్తుంది. అప్పుడే ఫైరింజన్ వచ్చింది. దగ్గర్లోవున్న కార్పొరేషన్ బిల్డింగ్ ప్రతీ అరగంటకు గంట కొడుతుంది.

ఆ రోజు చాలా కంగారుపడ్డాను. మంటలు మా సెల్ కు వ్యాపిస్తాయన్నంత భయంకరమైన మంటలు అవి!

నేను జైలులో ఉన్న సమయంలోనే మీనంబాకం బాంబ్ బ్లాస్ట్ కేసులో తొమ్మిదిమందిని హత్యచేసిన కేసులో నిందితుడైన వ్యక్తి జైలుకొచ్చాను.

***

సెల్ అంతటా నిశ్శబ్దం.
సెంట్రీ పహారాతప్ప మరో మనిషి కదలిక లేదు.
సెంట్రీ బూట్లశబ్దం నిశ్శబ్దాన్ని హెచ్చరిస్తోంది.
ఆ నిశ్శబ్దం సుమన్ ని చిత్రవధ చేస్తోంది.
షూటింగ్ బిజీ లేదక్కడ.
సమస్యలు లేవు, భయాలు లేవు, హడావిడి లెద్దూ.
ఉన్నదల్లా నిశ్శబ్దం.
ఉన్నదల్లా ఒంటరితనం.
ఆ ఒంటరితనం, నిశ్శబ్దం కలిసినవేళ...
చుట్టూ చూశాడు సుమన్.
అందరూ పడుకున్నారు.
పక్కకు ఒత్తిగిల్లి పడుకున్నాడు. ఎదో కాలిమీద పాకిన అనుభూతి.
ఒక్క క్షణం ఒళ్ళు జలదరించింది. తేలు, జెర్రి లానివి కాదు కదా!

దిగ్గున లేచాడు. ఓ బొద్దింక కాలుమీద్ది నుండి దర్జాగా పైకెళ్లిపోతోంది. చేతిలో దానిని తీసేశాడు. వీపు నొప్పులతో బాధపెడుతోంది. ఆ నిశ్శబ్దాన్ని

భరించలేకపోతున్నాడు. తనెందుకు బ్రతకాలి? ఆలోచనల అన్తర్మథనం.

తనెందుకు చావాలి? వివేచనతో భేటీ!

కార్పొరేషన్ బిల్డింగ్ గడియారం గంట కొట్టింది.

లేచి కూర్చున్నాడు సుమన్. ఆలోచనలకు ఆనకట్ట వేయలేదు. అలా అని ఆలోచించలేదు.

ఊచల మధ్య నుండి బయటకు చూశాడు. చీకటిని పారద్రోలడానికి వెలుతురు చేస్తున్న ప్రయత్నం. మసక వెలుతురు. పైకి చూస్తే ఆకాశం కనిపించదు.

బయటకు కళ్ళు చించుకుచూసినా బయట ప్రపంచం కనిపించదు.

కళ్ళను అలాగే తెరచి వుంచాడు.

అలాగే మౌనిలా వుండిపోయాడు.

అన్నింటికీ అతీతంగా మెడిటేషన్ చేయసాగాడు.

(సుమన్ కంచుకవచం చిత్రాన్ని నిర్మించిన నిర్మాత జైలులోవున్న సుమన్ గూర్చి చెబుతూ 'నేను ఎప్పుడు సుమన్ గారిని కలుసుకోవడానికి వెళ్లినా అలాగే కూర్చుండిపోయేవాడు. ఓ మౌనిలా మెడిటేషన్ తో అన్నింటికన్నా అతీతమైన స్థాయికి వెళ్ళాడేనన్న ఫీలింగ్ కనిపించేది' అన్నారు)

మెడిటేషన్ నిజంగా చాలా కష్టసాధ్యమైన విషయం.

గంటలు...రోజులు...నెలల తరబడి మెడిటేషన్ తో అలాగే ఉండిపోవడం ఎంతో మానసిక స్థయిర్యం, ఆత్మవిశ్వాసం వుంటేతప్ప ఎవరికీ సాధ్యపడని విషయం.

ఈ విషయాన్ని సుమన్ దగ్గర ప్రస్తావిస్తే ఇలా అంటారు.''నిజం చెప్పాలంటే ఇప్పుడా సంఘటనలు తలుచుకుంటే నాకే అలా ఎలా వుండగలిగానా అని ఆశ్చర్యం వేస్తోంది. అంతేకాదు నేను అతనికృష్టమైన జీవితాన్ని, అతికష్టం, దుర్లభం అయినా జీవితాన్ని జైలులో చవిచూశాను.'' అంటారు.

ఎట్ లాస్ట్ సుమన్ బెయిల్ లభించేలా చేయాలని ప్రముఖ లాయర్ జి.ఆర్ గారు ట్రై చేయసాగారు. ఇది మామూలు వ్యవహారం కాదు. పోలిసు శాఖకు సంబంధించింది.

మళ్ళీ మధ్యలో రెండుమూడుసార్లు వచ్చారు జి.ఆర్ గారు.

ప్రతిసారి సుమన్ ఒకే విషయాన్ని చెప్పేవాడు.

''సార్ నేను నిర్దోషిని. తప్పు చేస్తే శిక్ష అనుభవించాలనుకుంటున్నాను. కానీ ఏ తప్పు చేయకుండానే శిక్షను అనుభవించడానికి సిద్ధంగా లేను. నేను దోషినని వాళ్ళు (పోలీసులు) ప్రూవ్ చేస్తే సంతోషంగా శిక్ష అనుభవిస్తాను. సార్...నేను నిర్దోషిని.''

స్థిరంగా, సిన్సియర్ గా, దృఢంగా చెప్పారు సుమన్.

***

నిద్ర లేవగానే ఒళ్ళంతా బరువుగా అన్పించింది.

అంతేకాదు ఒళ్ళు వేడిగా వుంది.

నోరంతా అదోలా వుతుంది.

జ్వరం వచ్చింది.

తోటివాళ్ళు వెంటనే ఆ విషయాన్ని పసిగట్టారు.

జైల్ హాస్పిటల్ కు సుమన్ ని తరలించారు. నడవడానికి ఓపికలేదు. తలంతా బరువుగా, పోట్లు పడుతున్నట్టుగా వుంది.

లోపల బెడ్స్ ఖాళీ లేవు. సుమన్ ను నేలమీద పడుకోబెట్టారు.

''అమ్మా'' సుమన్ పెదవులు విచ్చుకున్నాయి.

''అమ్మా...'' మూలుగుతున్నాడు. ఒళ్ళంతా వేడిగా వుంది. కళ్ళు మూతలు పడుతున్నాయి. తల్లి జ్ఞాపకం వచ్చింది.

''నాకు జ్వరంగా వుంది మమ్మీ... నువ్వొచ్చేయి మమ్మీ'' అతని మనసు తల్లికోసం ఆక్రోశిస్తోంది!

డాక్టర్ వచ్చి ఏవో బిళ్ళలు ఇచ్చి వెళ్ళాడు.

రెండురోజులు హాస్పిటల్ లోనే ఉన్నాడు.

ఫ్యాన్స్ లేదు. ఓ పక్క ఉక్కపోతగా వుంది.

డియాబిటిస్ పేషెంట్లు, లెప్రసి పేషెంట్ల మధ్య సుమన్ పడుకున్నాడు.

ఆ వాతావరణంలో ఒక్క క్షణం కూడా వుండాలనిపిన్చలెదు.

వాళ్ళందర్నీ విజిట్ చేసింతర్వాత డాక్టర్ సుమన్ దగ్గరికి వచ్చి ఏవో బిళ్ళలు ఇచ్చాడు.

బయటకు వెళ్లే అవకాశం కూడా లేదు.

ఆ హాస్పిటల్ లో వున్నా ఆ రెండ్రోజులూ భయంకరంగా గడిచింది సుమన్ కు.

(హాపిటల్ అనుభవం గూర్చి చెబుతూ సుమన్ ''నాకెప్పుడూ 'నీట్' గా ఉండటమంటే ఇష్టం. నేనేకాదు. నా చుట్టూ వుండే పరిసరాలు కూడా 'నీట్' గా వుండాలనుకునేవాడిని. నేను షూటింగ్ కు వెళ్ళినా ఆ 'ప్లేస్' నీట్ గా ఉండాలి. మనకు మంచి మూడ్ వుంటేనే కదా ఏ పని అయినా చేయగలిగేది. నేను హాహాస్పిటల్ లో వున్నా ఆ రెండ్రోజులూ ఆ అనీజీని భరించాను. ఇక్కడ పేషంట్లను అసహ్యంచుకోవడం కాదు. వీళ్ళకైనా ప్రత్యేకంగా ఓ గదివేస్తే వీళ్ళకూ మంచిదే కదా! వాళ్ళందరి మధ్య రెండ్రోజులు రెండు యుగాల్లా గడిపాను. ఓ వైపు జ్వరం బాధ, అంత జ్వరంలోనూ అమ్మా ఎలా ఉందోననే దిగులు.'')

***

సుమన్ ను చూడ్డానికొచ్చింది తల్లి.

చాలా నీరసంగా వున్నా సుమన్ ని చూసి ఎంతో కంగారుపడింది.

జ్వరం వచ్చిన విషయం తెలుసుకుని చాలా ఫీలయింది. 'నీకు జ్వరం వస్తే కనీసం నీ దగ్గరుండి నీకేమి చేయలేకపోయాను' ఆమె మనసులో బాధ.

''ఎలా ఉందిరా?'' మాతృవాత్సల్యం కట్టలు  తెగింది. కన్నీటి ఆనకట్ట కట్టలు తెంచుకుని ప్రవహించింది.. కనుకొలకుల సరిహద్దులు  దాటిన ఆశ్రువులు నక్షత్రాల్లా మెరుస్తూ నేలరాలాయి.

కొడుకు చేతులను తన చేతుల్లోకి తీసుకుంది.

కొడుకును ఏమని ఓదార్చాలో అర్థం కాలేదు.

గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది.

కూడుకు ముందు నిలబడి, కొడుక్కు దూరంగా వుండలేకపోయింది. జైలుగోడలు

బద్దలుకొట్టి కొడుకును తీసుకెళ్ళలన్నంత ఆరాటం. కన్నపేగు మమకారం అది.

సుమన్ కు తల్లి అంటే పంచప్రాణాలు. ఇంటర్వ్యూలో తల్లి ప్రస్తావన వచ్చినప్పుడు ఒక్క క్షణం సైలెంటయి చెప్పాడు.''తాను నాకు తల్లి మాత్రమే కాదు. గురువు, దైవం అన్నీ. నాకోసం ఆమె తపించిపోయింది.

అనుక్షణం తన వృత్తి నిర్వహణలో బిజీగా వుంటూ నాకోసం...నేను బయటకు రావడానికి నిరంతరం కృషిచేసింది.

క్షణాలు....నిమిషాలు....గంటలు...రోజులు...

ఎన్ని నిశ్శబ్ద క్షణాలు మౌనంగా రోదించిందో నాకు తెలుసు. నాకు ధైర్యం చెబుతూ తను లోపల ఎంత ఆవేదన పడిందో నేనూహించగలను.

అందుకేనండి ఆమె ''అమ్మ''.

మళ్ళీ...మళ్ళీ...నేను మరో జన్మలోకూడా ఆ అమ్మకే కొడుగ్గా పుడతాను.

***

అక్టోబర్ 1

రాత్రి ఏడున్నర అవుతోంది.

ఓ మెసెంజర్ వచ్చాడు.''మిమ్మల్ని బెయిల్ మీద రిలీజ్ చేస్తున్నామని'' చెప్పాడు.

ఒక్కక్షణం

ఆనందం ఆర్ణవమై

అనుభూతి అపురూపమై

వాస్తవం రెక్కలు పైచుకున్న స్వేచ్ఛ పక్షిలా...

తను బెయిల్ మీద బయటకు వెళ్తున్నందుకు మాత్రమేకాదు. తను తల్లిని చూడబోతున్నాడు. స్వేచ్ఛా ప్రపంచంలోకి వెళ్లబోతున్నాడు.

అందరికీ తెలిసిందావార్త. అందరిలోనూ సంతోషం.

సుమన్ బెయిల్ మీద బయటకెళ్ళడాన్ని పండుగలా సెలబ్రేట్ చేసుకున్నారు.

సుమన్ వెళ్తున్నాడన్న బాధ ఓ క్షణం వాళ్ళకు కలిగినా ఆ పంజరం నుండి బయటపడుతున్న సంతోషమే ఎక్కువయిందా క్షణంలో.

సుమన్ నిర్దోషి.

అదీ వాళ్ళ నిశ్చితాభిప్రాయం.

అందరూ సుమన్ కు ఆనందంగా వీడ్కోలు చెప్పాలనుకున్నారు.

తెల్లారితే తనకు స్వేచ్ఛ.బయట ప్రపంచంలోకి తను అడుగుపెట్టబోతున్నాడు.

ఆ రాత్రి.

సుమన్ ప్రశాంతంగా వున్నాడు.

***

అర్ధరాత్రి దాట్టింది. సుమన్ ఇంట్లో మాత్రం లైట్లు వెలుగుతూనే వున్నాయి. సుమన్ తల్లి దేవుడి గదిలో నుండి బయటకు వచ్చింది. ఆనందాన్ని దాచుకునే ప్రయత్నమేదీ ఆమె చెయ్యట్లేదు.

తెల్లవారితే కొడుకు ఇంటికొస్తాడు. తన పేగు తెంచుకు పుట్టిన తన చిన్నారి కన్న ఇంటికొస్తాడు.

మాతృత్వపు మమకారాన్ని అనువాదమేది?

ఇల్లంతా నీట్ గా సర్దింది.

రంగురంగుల కాగితాలతో ఇల్లంతా అలంకరించింది.

ఆరునెలలుగా బోసిపోయిన ఈ ఇల్లు నా కొడుకు రాకతో కళకళలాడాలి. ఆ తల్లి తపన అది. ఆ రాత్రి అంతా  అలాగే కొడుకు గూర్చి ఆలోచిస్తూ గడిపేసింది.

జైలర్ సుమన్ ను పిలిచి చెప్పాడు.

''మీరు తిరిగి వస్తామని చెప్పకండి. వెళ్తున్నానని చెప్పండి. మీరు తిరిగి రాకూడదు. మీరు స్వేచ్ఛా ప్రపంచంలో వుండాలి. మీరు నిర్దోషి అని నా మనసు చెబుతోందన్నారు'' జైలర్.

కండీషనల్ బెయిల్ మీద సుమన్ ను రిలీజ్ చేస్తున్నారు, మదురైలోనే వుండాలి.

సిటీ దాటిపోకూడదు.

రోజూ ఉదయం పది గంటలకు పోలిసు స్టేషన్ కు వచ్చి సైన్ చేయాలి. నలభై ఎనిమిది గంటలు మధురైలో వుండాలి. ఇన్ని కండిషన్స్.

అక్టోబర్ 2.

జైలు గది గోడలు మధ్యనుండి సుమన్ బయటకు వచ్చాడు.

అదీ కండీషనల్ బెయిల్ మీద.

(గుండాస్ యాక్ట్ మీద కేసు బుక్ అయి బెయిలు మీద బయటకు వచ్చిన మొదటి వ్యక్తి సుమన్).

బయట సుమన్ కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. తల్లి, శ్రేయోభిలాషులు.

తమిళ్ ప్రెస్, తమిళ పాత్రికేయులు రెడీగా వున్నారు.

ఫోటోగ్రాఫర్స్ కెమెరాలు క్లిక్ మన్నాయి. ఫ్లాష్ లు వెలిగాయి. సుమన్ ముందుగా చూసింది తల్లిపే. చల్లనిగాలి అందర్నీ పరామర్శిస్తున్న వేళ.

అందమైన భావం, అపురూపమైన అనుభూతిగా మిగిలిపోయిన వేళ.

''అమ్మా'' ప్రపంచంలో బాష ఏదైనా భావం ఒక్కటే అయినా పిలుపు. తల్లిలో ఊపిరి పోసుకున్న శిశువుకు తొలిదైవం అడుగులు వేగంగా తల్లివైపు.

ఆరడుగుల సుమన్ కాస్త వంగి తల్లి పాదాలు తాకబోయాడు.

''బాబూ...'' ఆ తల్లి దీవెన మౌనంగా.

మాతృదేవోభవ అంటూ గాలి వేదంలా ఘోషిస్తున్న భావన. బయటకొచ్చిన బిడ్డను అపురూపంగా చూసుకునే తల్లి.

ఆరునెలలుగా జైలు గది గోడల మధ్య భయంకర నిశ్శబ్దం మధ్య వేదన అనుభవించిన కొడుకును ఆప్యాయంగా ఈ రోజు దగ్గరికి తీసుకుంది.

ఆ అపురూప దృశ్యాన్ని కెమెరాలు తమలో బంధించుకున్నాయి. పాత్రికేయులకు కలం నిండా పని;

ప్రశ్నలు...ప్రశ్నలు...ప్రశ్నలు.

అందరికీ ఓపికగా చాలా ఓపికగా సమాధానాలు చెప్పాడు సుమన్.

శ్రేయోభిలాషులు ఒక్కరొక్కరు వచ్చి సుమన్ ను అభినందిస్తున్నారు.

అన్నింటినీ చిరునవ్వుతో స్వీకరిస్తూ సుమన్.

***

ప్రముఖ లాయర్ జి.ఆర్ గారి దగ్గరికి వెళ్ళి థాంక్స్ చెప్పాడు సుమన్.
జిఆర్ గారు ఒక్కరు మాటన్నారు.
''నువ్వు నిర్దోషివని నేను నమ్ముతున్నాను.''

***

ఓ భయంకరమైన రాత్రి పోలీసులతో బయటకెళ్లిన సుమన్ తిరిగి ఇప్పుడు ఇంటికొచ్చాడు.

ఆ కాలనీలో అందరూ సుమన్ ను చూడడానికి వచ్చారు.

తన ఇల్లు.

తన ఇంటి పరిసరాలు.

అన్నీ అన్నీ తనవే.

కొన్ని భావాలను అనుభవించగలమేతప్ప వివరించలేము. సుమన్ లో ఆ భావాలు అలాగే వున్నాయి.

ఎప్పుడూ సెల్, జైలు గది గోడలు తప్ప బయట ప్రపంచాన్ని చూడ్డానికి అవకాశం లేని తను ఈ రోజు స్వేచ్ఛ విహంగం.

ఆ కాలనిలో అందరూ సుమన్ ను అభిమానించేవారే. సుమన్ కూడా ఎప్పుడు తనో సినిమా హీరోలా ఫీలవలేదు.

అందరితో కలిసిమెలిసి వుండేవాడు.

సుమన్ సింప్లిసిటీ అంటే అందరికీ ఇష్టం.

దిష్టితీసి కొడుకును లోపలి తీసుకెళ్ళింది తల్లి.

***

మరో నలభై ఎనిమిది గంటలలో మదురైలో వుండాలి.
మద్రాసు నుండి మదురైకు సుమారు మూడువందల కిలోమీటర్లు వుంటుంది.

రోజూ క్యూలో నిలబడి సత్తు పళ్ళెంలో అన్నం తినడం, అదో భయంకరమైన అనుభవం. ఇల్లంతా తిరిగాడు.

ఇది తన ఇల్లు, తనిష్టం, బెడ్ రూంలోకి వెళ్ళి డబుల్ కాట్ మీద పడుకున్నాడు.

ఎ.సి పనిచేస్తోంది

చల్లటి గాలి, బెడ్ రూమ్ లో తను నటించిన వివిధ చిత్రాల షీల్డ్స్, మెమొంటోలు.

అప్పటి ఆ సంఘటన గుర్చి చెబుతూ సుమన్.

''ఆ సంఘటన మర్చిపోలేనండి. ఇల్లంతా తిరిగాను. ఎందుకో సెల్ లో ఒంటరిగా అటు ఇటు తిరిగి శూన్య ప్రపంచంలో జైలు గది గోడల మధ్యవున్న నేను ఇంట్లోకి రాగానే నాది అనే భావం. అందుకేనేమో ఇల్లంతా పిచ్చిగా తిరిగాను. సోఫాలో, నా రివాల్వింగ్ ఛెయిర్ లో కాసేపు కూర్చుని చుట్టూ తిరిగాను. ఇంద్రభవనం లాంటి ఆ ఇంట్లో కొన్ని క్షణాలు కొన్ని నిమిషాలు అలా తిరుగుతూ వుండిపోయాను.

ఎందుకో ఆ క్షణం నాకనిపించింది. ఆరునెలలు జైలులో ఎలా వున్నాను? మానసికంగా చస్తూ ఎలా బ్రతికాను? అని ఆశ్చర్యమేసింది.''

***

సినిమా ఇండస్ట్రీ నుంచి సుమన్ ను చూడ్డానికి వచ్చిన మొదటి వ్యక్తి మోహన్ బాబు.

స్వయంగా ఇంటికొచ్చి మోహన్ బాబు పలకరించారు. ఇండస్ట్రీ విషయాలు ముచ్చటించారు.

''మీ కేసు త్వరలో పరిష్కారమవుతుంది. మీరు నిర్దోషిగా బయటకొస్తారని'' భరోసా ఇచ్చాడు.

ఆ రోజంతా తల్లి సుమన్ తోనే వుంది. కాసేపు డబుల్ కాట్ మీద పడుకున్నాడు.

ఎ. సి చల్లదనం సుమన్ ను పరామర్శిస్తోంది. తానిప్పుడు తాత్కాలికంగా జైల్ నుండి బెయిల్ మీద బయటకు వచ్చాడు. ముందుగా బ్యాలెన్స్ వున్నా పిక్చర్స్ పూర్తిచేయాలి.

షూటింగ్స్ బయట ప్రదేశాల్లో చేయడానికి వీల్లేదు. కొత్త సినిమాలు ఒప్పుకోవాలా?

తన సినిమా కెరీర్ ఏ విధంగా మొదలవుతుంది? ఇవీ సుమన్ ఆలోచనలు.

ఆ ఆలోచనలు అలా సాగుతుండగానే ఆ రాత్రి జర్నీ చేయాల్సి వచ్చింది.

తెల్లారి ఉదయం పది గంటలకు పోలీసు స్టేషన్ కెళ్ళి సైన్ చేయాలి.

ఆ రాత్రే ప్రయాణానికి సిద్ధమయ్యాడు. సుమన్ తో పాటు అతని ఫ్రెండ్ ఎం.వి.ఎస్ ప్రసాదరావు బయలుదేరారు.

***

అక్టోబర్ 3

మదురైకి చేరుకున్నాడు సుమన్ ఫ్రెండ్ ప్రసాదరావుతో. హోటల్ పాండ్యన్ లో వున్నారు.

స్నానం చేసి ఫ్రెష్ అయ్యాక టైమ్ చూసుకుంటే తొమ్మిది గంటలు అయింది. పోలీసు స్టేషన్ కు వెళ్ళి సంతకం పెట్టి రావాలి.

మదురైలో కొన్ని థియేటర్స్ లో సుమన్ పిక్చర్స్ వేసేవారు అంతేకాదు. ఆర్టిస్టుగా సుమన్ ప్రేక్షకులకు, ప్రజలకు బాగా పరిచయం.

కొంతమంది అభిమానులకు తెలిసింది. వాళ్ళు పాండ్యన్ హోటల్ కు వచ్చారు సుమన్ ను చూడగానే అభిమానులు ఆనందంతో క్షణకాలం మాట్లాడలేకపోయారు. థియేటర్ లో తెరమీద కనిపించి, విలన్లను చితకబాదే ఆరడుగుల అందాల హీరో తమముందే కనిపించడం అభిమానులకు థ్రిల్.

''సార్ మేము మీ అభిమానులం'' వాళ్ళు కాస్తదూరంలో వుండే అన్నారు. దగ్గరికి వెళ్ళవచ్చో వెళ్ళకూడదు, అందులో హీరో సుమన్ వాళ్ళ భావాన్ని పసిగట్టినట్లుగా తనే వాళ్ళ దగ్గరకు వచ్చి షేక్ హ్యాండిచ్చాడు.

అభిమానుల్లో చెప్పలేని ఆనందం, ఇది నిజమా? వాళ్ళలో చాలామందికి ''సినిమావాళ్ళు మాట్లాడరనే అపోహ వుంది'' కానీ సుమన్ ఇలా వచ్చి మాట్లాడేసరికి ఉబ్బితబ్బిబ్బయ్యారు.

వాళ్ళు ఇక ఆగలేక మాట్లాడ్డం మొదలుపెట్టారు ఆనందంతో. సుమన్ కు కాస్త ఇబ్బందిగా వుంది.

టైమ్ తొమ్మిదిన్నర అవుతోంది.

వాళ్ళకు సుమన్ కేసు విషయం తెలుసు. అందుకే వాళ్ళు కాస్త ఆవేశంగా మాట్లాడారు.

''సార్ మీరు నిర్దోషి. మిమ్మల్ని అనవసరంగా ఇరికించారు. మేమంతా (అభిమానులం) మీకు సపోర్టుగా వుంటాం'' అందులో కాలేజీ కుర్రాళ్ళుకూడా వున్నారు.

సుమన్ ఇబ్బందిగా ఫీలవుతున్నాడు. మరో సమయంలో అయితే ఆనందంగా మాట్లాడేవాడు. అప్పటి సంఘటన గూర్చి చెబుతూ ''నిజం చెప్పాలంటే అభిమానులంటే నాకూ అభిమానమే. నన్ను హీరోగా నిలబెట్టింది, నా వెనుక ఏ గాడ్ ఫాదర్ లేకున్నా, నన్ను ఈ స్థాయికి తెచ్చింది అభిమాన ప్రేక్షకులే.

***

అయితే ఇక్కడ సమస్య పది గంటలకు నేను పొలిసు స్టేషన్ కు వెళ్ళి సంతకం పెట్టాలి. ఇది నిజంగా చాలా ఇబ్బంది కలిగించే సన్నివేశం. మీకేరోజు (ఇంటర్వ్యూలో) ఈ విషయాన్ని ఇంత ఈజీగా చెబుతున్న, ఆ రోజు నా ఫీలింగ్ చెప్పలేనండి.

నేను వాళ్ళకు ఎలా చెప్పాలి. పొలిసు స్టేషన్ కు వెళ్ళి సైన్ చేసొస్తా అని చెప్పాలి. అదీ డైలమా.

కానీ పాపం ఆ అభిమానులు ఏమర్థం చేసుకున్నారో ''సార్ మేమిక వెళ్తాము, మళ్ళీ కలుస్తాం'' అంటూ ఆటోగ్రాఫ్ తీసుకుని వెళ్ళిపోయారు.

నిజం చెప్పాలంటే నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. నేనేమిచ్చి ఆ అభిమానుల రుణం తీర్చుకోగలను?''

పోలీసు స్టేషన్ లో సైన్ చేస్తుంటే ఎందుకో మొదటిసారిగా చేతులు వణికిన ఫీలింగ్.

ఎన్నో సినిమాలో పోలీసు ఆఫీసర్ కారెక్టర్స్ వేశాను. నేరస్థులను పట్టుకుని న్యాయస్థానం ముందు నిలబెట్టిన పాత్రలూ పోషించాను. కానీ దీన్ని విధి అంటారో, మారేమంటారో, నేను స్టేషన్ కు వచ్చి సంతకం చేయవలసి వచ్చింది. ఇలాంటి పరిస్థితి ఏ ఆర్టిస్టుకూ రాలేదేమో! రాకూడదు కూడా!'' అన్నాడు సుమన్.

రూమ్ కు వచ్చాడు.

త్వరలో ఫినిష్ చేయాల్సిన పిక్చర్స్ వున్నాయి.

తనవల్ల నిర్మాతలు ఇబ్బందులకు గురవకూడదు.

కానీ తన శరీరం మళ్ళీ తనకు సహకరిస్తోందా!

కెమెరా ముందు తను నిలబడి మునుపటిలా ఒకే షాట్ లో ఓకే చేయగలడా?

అది అపనమ్మకం కాదు, సందిగ్ధం!

వి.సి.ఆర్ తెప్పించాడు.

సినిమా క్యాసెట్స్ తెప్పించాడు.

తను మళ్ళీ నటుడిగా స్క్రీన్ మీద నిలబడాలి. ఎంత కష్టమైనా సరే, వేసిన ముందడుగు వెనక్కి తీసుకోకూడదు.

నిరాశలు, నిట్టూర్పులు, నిస్పృహలు అన్నీ... పక్కకు నెట్టి,

తను మళ్ళీ స్టార్ గా నిలబడ్డానికి సమాయత్తం కావాలి.

అదే తన ధ్యేయం.

అందుకే దీక్షగా, పట్టుదలగా ఓ నిర్ణయానికొచ్చాడు.

ఇతర సినిమాల క్యాసెట్లు చూశాడు.

తను నటించిన చిత్రాలూ చూశాడు. వి.సి.ఆర్ లో తను నటించిన చిత్రాలూ చూస్తుంటే అదో ఫీలింగ్.

నేను మళ్ళీ అలా నటించగలనా?

ఒక్కటి కాదు, అన్నీ - బాషల సినిమా క్యాసెట్లు చూశాడు.

మధ్యాహ్నం తల్లికి ఫోన్ చేశాడు.

''బాబూ! క్షేమంగా చేరావా?' ఆ తల్లి అడిగిన మొదటి ప్రశ్న.

తల్లితో కాసేపు మాట్లాడి భోజనం చేశాడు. అప్పటికే కొంతమంది ప్రజలుసుమన్ ను చూడ్డానికి రావడం మొదలుపెట్టారు .

వాళ్ళని నిరాశపరచలేదు.

వచ్చిన ప్రతివారితో ఓపిగ్గా మాట్లాడి పంపేశాడు.

ఆ రాత్రి సుమన్ కు నిద్రపట్టలేదు. ప్రతిక్షణం జైల్లో గడిపిన జ్ఞాపకాలే.

ప్రతిక్షణం తనను దోషిగా నిలబెట్టిన దురదృష్టకర క్షణాల గూర్చిన ఆలోచనలే రాత్రంతా ఆలోచిస్తూనే గడిపాడు.

***

యదావిధిగా పోలిసు స్టేషన్ కు వెళ్ళి సైన్ చేశాడు. అక్కడినుండి టెంపుల్స్ చూడాలనుకున్నాడు. అలాంటి ప్రదేశాలు కాస్తయ్యినా మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. మధుర మీనాక్షి ఆలయానికి వెళ్ళాడు.

సుమన్ రాగానే జనం ఇంట్రెస్ట్ గా చూశారు. నటుడిగా తెలిసిన సుమన్ అతని కేసుగూర్చి కూడా తెలుసు.

ఆ విషయం గూర్చి సుమన్ ఇంర్వ్యూలో చెబుతూ ''వాళ్ళు అలా చూస్తున్నందుకు నాకు కాస్త బాధ కలిగించింది. ఒక ఆర్టిస్ట్ గ మాత్రమే కాదు. వాళ్ళు ఓ విధమైన సానుభూతితో చూశారు. వాళ్ళ అభిమానం, సానుభూతి ఎందుకో ఆ క్షణం భరించలేకపోయాను.

ఒక్క విషయం మాత్రం నాకానందాన్ని, గర్వాన్ని కలిగించింది. అందులో ఏ ఒక్కరూ నా గూర్చి హేళనగా మాట్లాడలేదు. ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు.

కొంతమంది అమ్మాయిలైతే ఒక సోదరుడితో మాట్లాడినట్లుగా మాట్లాడారు.

''అన్నయ్యా, మీరు నిర్దోషిగా బయటకు వస్తారు'' అని ఆశాభావం వెలిబుచ్చారు.

ఆలయ ప్రాంగణంలోకి వెళ్ళాడు.

గర్భగుడి ఎదురుగా వినమ్రంగా చేతులు జోడించాడు. మధుర మీనాక్షి విగ్రహంఎత్తుగా  చిరునవ్వులు చిందిస్తూ వుంది.

చేతులు జోడించి సుమన్ ప్రార్థించాడు. తన ఆరోగ్యం కోసం కాదు.

''అమ్మా మధుర మీనాక్షి! నాకు మనస్థయిర్యం కలిగించు తల్లీ!'' అని ప్రార్థించాడు.

దాదాపు పరిసర ప్రాంతాల్లో ఉన్న టెంపుల్స్ అన్నీ చూశాడు. శివం టెంపుల్ పురోహితులు స్వయంగా రుద్రాక్ష పూజ చేశారు.

***

కేసు ఇంకా నడుస్తూనే వుంది. చేయాల్సిన చిత్రాలూ చాలా వున్నాయి.
ఈ మూడు నెలలు మదురైలోనే వున్నాడు.
అపీల్ చేశాడు సుమన్.
మదురై, మద్రాస్ రావచ్చు. సిటీ లిమిట్స్ దాటి వెళ్ళకూడదు. చెంగల్పట్టు పోలీస్ స్టేషన్ లో రోజు పది గంటలకు సైన్ చెయ్యాలి.

ఈ కేసు తేలేవరకూ ఇలాగే జరుగుతుంది. చెంగల్పట్టు లో ఓ ఫ్లాట్ అద్దెకు తీసుకున్నాడు.

ఎప్పటికపుడు సుమన్ విషయాలు తల్లి తెలుసుకుంటూనే వుంది.

***

**తుఫాన్**

బీభత్సాన్ని సృష్టించడానికి తుఫాను సమాయత్తమవుతోంది. ఆకాశానికి చిల్లులు పడ్డట్టు వర్షం...మామూలు వర్షం కాదు, కుంభవృష్టి, భయంకరమైన తుఫాన్ తాకిడికి మద్రాసు నగరం అట్టుడికిపోయింది.

ఎక్కడ చూసినా అంధకారం, అల్లకల్లోలం. అంతకన్నా అల్లకల్లోలంగా వుంది సుమన్ మనసు తుఫాన్ వార్త తెలిసిన మరుక్షణం.

సుమన్ కు ఆదుర్దా ఎక్కువయింది. వెంటనే తల్లికి ఫోన్ చేయాలనుకున్నాడు. అనుకున్నదే ఆలస్యం ఫోన్ చేశాడు. బ్యాడ్ లక్ అతని వెంటే వుందేమో! టెలిఫోన్ లైన్స్ కట్.

పౌర జీవనం స్తంభించింది. రవాణా బంద్, రాకపోకలు లేవు. కమ్యూనికేషన్స్ దెబ్బతిన్నాయి.

***

అలా క్షణాలు...నిమిషాలు...గంటలు గడిపాను.
మరునాడు కొద్దిగా తగ్గుముఖం పట్టింది. అయినా ఏమిటి లాభం. నేను అమ్మను

చూడ్డానికి వీల్లేదు.
అలా మూడ్రోజులు ఏంత్తో టెన్షన్ గా గడిపాను.
ప్రతి క్షణం ఫోన్ దగ్గరే వుండేవాడ్ని.

***

ఇద్దరు మిత్రులు చిత్రంలో ఓ పాటు బ్యాలెన్స్ వుంది.
సుమన్ అరెస్టు కావడానికి ముందు వీజిపిలో అదేపాట షూటింగ్ జరుపుకుంది. దాని తాలూకు పాట పూర్తిచేయాలి.

షూటింగ్ ఎ.వి.ఎంలో చేసుకోవాలి.

కొన్ని నెలల తర్వాత షూటింగ్.

కొన్ని నెలల తర్వాత మొదటిసారిగా ముఖానికి రంగు వేసుకోబోతున్నాడు.

తెల్లారితే షూటింగ్.

ఆ రాత్రి అంతా ఒక విధమైన టెన్షన్ ఆవరించింది సుమన్ ని. కిటికీలో నుండి బయటకు చూశాడు. ఆకాశంవైపు చూశాడు. మబ్బులు లేకుండా నీలాకాశం నిర్మలంగా వుంది.

తన జీవితానికే కారుమబ్బులు.

కానీ అవీ తాత్కాలికమే. అదీ సుమన్ నమ్మకం.

తెల్లారి తీయబోయే సీన్ (డ్యూయెట్) గూర్చి ఆలోచిస్తున్నాడు. తన బాడీవైపు చూసుకున్నాడు.

తన శరీరం తనకు సహకరిస్తుందా? తనుమునుపటిలా నటించగలడా?

***

ఎ.వి.ఎం స్థూడియో.
చాలామంది జనం వచ్చారు.
జూనియర్ ఆర్టిస్టులు వున్నారక్కడే.
సుమలత స్పాట్ కు వచ్చింది (పాత సుమలత, సుమన్ ల పైనే) అందరిలోనూ

అదోరకమైన ఫీలింగ్. జూనియర్ ఆర్టిస్టులైతే సుమన్ వైపు అపనమ్మకంగా చూశారు. ఈ వ్యక్తి నేరం చేశాడా? ఈ వ్యక్తి గుండానా? షూటింగ్ లో తమతోకూడా (జూనియర్ ఆర్టిస్టులతో) ఎంతో మంచిగా సరదాగా మాట్లాడే సుమన్ ని దోషిగా అంగీకరించడం లేదు వాళ్ళ మనసు.

(''జూనియర్ ఆర్టిస్టుల్లో నాపట్ల వున్న అభిమానం ఆ రోజు ప్రత్యేకంగా చూశాను. కొందరైతే కంట తడిపెట్టారు – మీరేమిటి సార్, జైలు కెళ్ళడమేమిటి సార్, మీరు ఏ తప్పూ చేయలేదు, మీరు నిర్దోషి, మనస్ఫూర్తిగా ఆ జూనియర్ ఆర్టిస్టులు నాతో అన్నారు. వాళ్ళు జూనియర్ ఆర్టిస్టులే కావచ్చు. కానీ వాళ్ళకున్న నమ్మకం, మంచితనం...నిజంగా కొన్ని కొన్ని చిన్న సంఘటనలు ఎంతో కదిలిస్తాయి– ఇంటర్వ్యూలో ఆనాటి సంఘటన చెబుతూ సుమన్ చెప్పిన విషయం)

డాన్స్ డైరెక్టర్, డైరెక్టర్, కెమెరామాన్ అందరూ రెడీ అయ్యారు. సుమన్ అక్కడో అట్రాక్షన్ పాయింట్, చాలామంది  సుమన్ ను చూడ్డానికే వచ్చారు.

ఇన్ని నెలల తర్వాత వచ్చిన సుమన్ ఎలా వున్నాడు?

జైలులో సుమన్ ని ఏమైనా చేశారా? సుమన్ చిక్కిపోయాడా? ఇలాంటి విషయాలు తెలుసుకోవాలనుకునేవాళ్ళు చాలామంది వచ్చారక్కడికి.

కానీ, సుమన్ మాత్రం మామూలుగానే వున్నాడు. టెన్షన్స్, ఆలోచనలు– అన్నింటినీ పక్కకు నెట్టాడు.

ఇప్పుడు కావాల్సింది కాన్ సెంట్రేషన్.

తీయబోయే సన్నివేశం తప్ప మే విషయం గూర్చి ఆలోచించదల్చుకోలేదు.

అది అతని మూడ్ ని డిస్టబ్ చేస్తుంది. ఇదే విషయాన్నీ ఇంటర్వ్యూలో చెబుతూ సుమన్.

'' ఆ క్షణం కెమెరా స్టార్ట్ అవ్వగానే ఒక విధమైన ఫీలింగ్. ఇన్ని నెలల తర్వాత కెమెరా ముందుకు వచ్చాను. ఒకే టెక్ లో ఓకే కావాలి. అదీగాక చాలామంది కళ్ళు నా మీదే వున్నాయి. నేనెలా బయటకొచ్చానో, ఎలా వున్నానో చూడాలనుకునేవాళ్లే చాలామంది వున్నారు.

అంతేకాకుండా,

మైండ్ ని మొత్తం ముందుగా బ్లాంక్ గా చేసి, తీయబోయే సన్నివేశాన్ని గూర్చి ఆలోచించడం మొదలుపెట్టాను.

డైరెక్టర్ ఓకే అనేంతవరకూ టెన్షన్.

ఆ అనుభవం గమ్మత్తుగా వుంది. ఏమిటి నేను కలకంటున్నానా? నేను నిజంగా కెమెరా ముందు వచ్చానా?

ఇది నిజమేనా? అనే డైలమా!

(అంతగా నాటుకుపోయింది జైలు అనుభవం భయంకరంగా నాలో)

సుమన్ చూడ్డానికి విజయశాంతి వచ్చింది. నటి శ్రీలక్ష్మి కూడా వచ్చింది. ఆ తర్వాత ఒక్కొక్కరూ సుమన్ ని కలిశారు. విజయశాంతి ఓ పావుగంటసేపు మాట్లాడి వెళ్ళింది.

చాలా కాలం తర్వాత మెంటల్ గా హేపీగా ఫీలయ్యాడు సుమన్. అంతా సినిమా వాతావరణం. సినిమా మనుషులు, కోఆర్టిస్టులు.

మళ్ళీ తనదైన లోకంలోకి వచ్చాడు.

అదీ సుమన్ తృప్తి. ఒక ఆర్టిస్టుకు అంతకుమించి ఆనందం ఏముంటుంది?

ఇంటర్వ్యూలో ఆర్టిస్టుల ప్రస్తావన వచ్చినప్పుడు సుమన్ నటి సుహాసిని గూర్చి చెబుతూ

(మొట్టమొదటిసారిగా నా గూర్చి నోరు విప్పి ప్రెస్ కు (తమిళ ప్రెస్ కు) ధైర్యంగా నేను అలాంటి వ్యక్తిని కానని నిర్దోషినని నమ్మకాన్ని పత్రికా ముఖంగా వ్యక్తం చేసిన ఆర్టిస్టు సుహాసినిగారు. నా పట్ల ఒక ఆర్టిస్టుకు ఉన్న నమ్మకం, నాకెంతో మానసిక స్థైర్యాన్నిచ్చింది. సుహాసినీగారి సంస్కారానికి, వ్యక్తిత్వానికి నా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను''.)

***

సుమన్ బెయిల్ మీద బయటకొచ్చిన విషయం నిర్మాతలకు తెలిసిపోయింది.

ఫినిష్ కానీ పిక్చర్స్ వున్నాయి.

ముందు వాటిని ఫినిష్ చేయాలనుకుంటున్నాడు సుమన్.

***

సుమన్ ఇంటి ప్రక్కనే (చెంగల్పట్టులో) పొలిసు స్టేషన్, ఆ పొలిసు స్టేషన్ లో పోలీసులు ఇన్ స్పెక్టర్ చాలా బాగా ట్రీట్ చేశారు. ఎప్పుడూ సుమన్ ని దోషిగా చూడలేదు.

ఆర్టిస్టుగా, వ్యక్తిగా సుమన్ ని అభిమానించేవారు. (చెంగల్పట్టులో) ఇంట్లో ఫోన్ లేదు. పొలిసు స్టేషన్ వాళ్ళ ఫోన్ ని ఉపయోగించేవారు సుమన్.

పొలిసు స్టేషన్ లో నుండే బావి నీళ్ళు తీసుకెళ్ళేవాడు అవసరమైతే.

***

ఇక్కడో విషయాన్ని ప్రస్తావించాలి.
సుమన్ బెయిల్ మీద వచ్చాక అతని గూర్చి ఎగనెస్ట్ గా కూడా ప్రచారం జరిగింది.
కొంతమంది ఆర్టిస్టులు హీరోయిన్ గా సుమన్ సరసన నటించడానికి నిరాకరించారు.
కానీ సుమన్ కు వాళ్ళ మీద కోపం కలగలేదు. తన పరిస్థితిని అలా క్యాష్ చేసుకుంటున్న వాళ్ళ మీద బాధ, సానుభూతి కలిగింది.
తాను చేసిన నేరమేమిటి? ఒక ఆర్టిస్టు ఈ విధంగా మెంటల్ గా బాధించడం ఎంతవరకు సమంజసం?

***

కెమెరా ముందు నిలబడ్డాడు సుమన్.
కెమెరామెన్, డాన్స్ డైరెక్టర్, డైరెక్టర్, టెక్నీషియన్స్ అందరూ వున్నారు. నగరాల్లో నుండి పాత వినిపిస్తోంది. సైలెన్స్ యాక్షన్...మామూలు సన్నివేశం కాదు. పాత...దానికి మూమెంట్స్ అవసరం. మనసులో ఎలాంటి ఫీలింగ్స్ అయినా వుండవచ్చు. అవి పర్సనల్...

అందుకే సాధ్యమైనంత వరకూ సుమన్ ఆ ఫీలింగ్స్ ని తరిమివేయడానికి ప్రయత్నిస్తున్నాడు. శరీరం కదులుతోంది. అడుగులు తడబడకూడదు. తాను క్లీన్, తనపైన ఎంపీన ఆరోపణలు గూర్చి ఆలోచించకూడదు. అలా మనసులోనే క్షణాల మీద తనను తానూ బ్యాలెన్స్ అవుతూ హిప్నటైజ్ చేసుకుంటున్నాడు.

నిజానికి ఇలాంటి పరిస్థితి ఆర్టిస్టుకు కత్తిమీద సాము లాంటిది.

మెంటల్ బ్యాలెన్స్ ను ఏమాత్రం కోల్పోకూడదు. ఆలోచనలను దగ్గరికి రానివ్వకూడదు.

కానీ ఎలా సాధ్యం?

ప్రతీ దృశ్యం క్లోజ్ షాట్ లా కళ్ళముందు మెదులుతుంటే.

అయినా బెదరలేదు.

ఒక్క లిప్తకాలం పాటు కళ్ళు మూసుకున్నాడు.

తనిప్పుడు స్టెప్స్ వేస్తున్నాడు. అంతే...

అడుగులు కదిలాయి.

పూర్తిగా నటనలో నిమగ్నమయ్యాడు. ఫ్లాష్ లైట్లు మెరుపులతో ఓ ప్రక్క, ఎండవేడి మరోప్రక్క, మానసిక వేదన ఇంకోప్రక్క. ఈ మూడింటిని బ్యాలెన్స్ చేస్తూ సుమన్.

షాట్ ఓకే అయింది.

అప్పటివరకూ రెప్పలార్పకుండా ఆ దృశ్యాన్ని చూసిన వాళ్ళందరూ చప్పట్లు కొట్టారు. అది ఆనందం. సుమన్ అవలీలగా నటించగలడని తెలుసు! కానీ ఈ పరిస్థితిలో ఎలా నటించగలడు? అది అందరూ టెన్షన్ గా చూశారు.

సుమన్ రిలీఫ్ ఫీలయ్యాడు.

వచ్చి చెయిర్ లో కూర్చున్నాడు.

అసిస్టెంట్ వచ్చి దగ్గరగా నిలబడ్డాడు. కళ్ళు మూసుకున్నాడు. అభిమానులు సుమన్ ని చూడాలని తోసుకువస్తున్నారు.

వాళ్ళని రానివ్వమన్నట్టుగా సైగచేశాడు. అందరూ పరిగెత్తి ఆటోగ్రాఫ్ లు అడిగి తీసుకున్నారు.

లంచ్ బ్రేక్.

ఏ.సి గదిలో కూర్చున్నాడు. కూడా అసిస్టెంట్స్, ప్రొడక్షన్ బోయ్ వున్నారు. క్యారియర్ వచ్చింది. ప్లేట్ లో అన్నం సర్దారు.

రకరకాల పదార్థాలు. వెజ్, నాన్ వెజ్,పెరుగు, రసం, సాంబారు. చెయిర్ లో వెనక్కు వాలి కూర్చున్నాడు సుమన్.

''సార్. భోజనం రెడీ.''

కళ్ళు తెరిచి చూశాడు. ఎదురుగా అసిస్టెంట్స్, బోయ్....చేతులు కట్టుకుని నిలబడ్డారు.

ఆహ్లాదపరుస్తుంది.

***

సుమన్ కు జైలు గుర్తుకొచ్చింది.

జైలులో తన తిండి గుర్తుకొచ్చింది.

ఆ భోజనం...కోసం....

లంచ్ బ్రేక్ గంట మోగింది.

సత్తుపల్లెంలాంటి ప్లేట్ అందుకుని అందరూ కదిలారు. నేలమీద పడుకున్న సుమన్ లేచాడు.

ఆకలిగావున్న అన్నం తినబుద్దేయడంలేదు.

ప్రశాంతంగా నిద్రపోతే చాలనుకున్నాడు. కానీ ఆ జైలు గోడల మధ్య తోటి నాలుగురైదుగురుకి మించికూడా వుండే ఆ గదిలో మాటలతో, అరుపులతో నిద్రపట్టే ప్రసక్తి లేదని తెలుసు సుమన్ కు.

అందరూ క్యూ కడుతున్నారు.

లేచాడు సుమన్.

చేతిలో సత్తుపళ్ళెం.

క్యూ దగ్గరికి నడిచాడు.

''మీరెందుకులెండిసార్, మీరు కూర్చోండి.. నేను తెస్తాను'' ఆ ప్లేట్ ని లాక్కోబోయాడు ఖైదీ.

వద్దన్నట్టు తల అడ్డంగా తిప్పాడు సుమన్. వాళ్ళకు తన మీద అభిమానం వుంటే వుండవచ్చు.

కానీ ఆ అభిమానం ఇలా వుండకూడదు. తమ వాళ్ళలానే జైలు గాడి గోడల మధ్య వున్నాడు.

కేవలం తాను స్టార్ అయినంత మాత్రాన, వాళ్ళు అభిమానం చూపిస్తున్నంత మాత్రాన, దాన్ని ఇలా ఉపయోగించుకోకూడదు. అదీ సుమన్ అభిప్రాయం.

అక్కడున్న ఖైదీలందరూ మనస్ఫూర్తిగా బాధపడ్డారు. ఎందుకో సుమన్ తమతోపాటు సత్తుపళ్ళెం పట్టుకుని క్యూ కట్టడం నచ్చలేదు.

ఏ.సి గదుల్లో వున్న వ్యక్తి ఇలా తినడం వాళ్ళని బాధించింది.

సుమన్ క్యూలో అందరితోపాటు కదిలాడు క్యూలో తొక్కిసలాట.

సుమన్ కు ఆ క్షణం అనిపించింది. ఆకలికోసం ఇంత ఆరాటమా!

నిజంగా ఆకలి ఇంతగా మనిషిని ప్రభావితం చేస్తుందా? పొరపాటువల్లో, అవసరంవాల్లో ఆవేశంలోనో నేరం చేసే ఖైదీలుకూడా అన్నంకోసం ఇలా క్యూ కడుతున్నారు.

అసలు ఈ నేరాలకు మూలంకూడా ఆకలి కావచ్చు.

***

ఇలా సాగుతున్నాయి సుమన్ ఆలోచనలు. సత్తుపళ్ళెం పట్టాడు సుమన్. కాస్త అన్నం,పప్పు , రసం, ఆ ప్లేట్ తీసుకుని ముందుకు సాగాడు.

అన్నంలో చేయి పెట్టగానే వాంతి వచ్చినంత పనయింది. అయిదారు కూరలతో వేడి వేడి అన్నం డైనింగ్ టేబుల్ మీద ఏ.సి రూమ్ లో తినే సుమన్ కు ఆ భోజనం సహించలేదు.

కానీ ఆకలి!

ప్రపంచాన్ని సైతం గడగడలాడించి నేరస్థులను సైతం తయారుచేసే ఆకలి.

ప్రతి మనిషిని నిరంతరం పారుగులు తీయించే ఆకలి అన్నంలో చేయి పెట్టేడు.

అన్నం ముద్ద ముద్దగా వున్నది.

అన్నం కలుపుతుంటే చేతులు వణుకుతున్నాయి.

ఒక్క ముద్ద నోట్లో పెట్టుకోగానే పొలమారింది.

నెత్తిమీద కొట్టాడు ఖైదీ.

''ఎవరో జ్ఞాపకం చేసుకుంటున్నారు సార్'' చెప్పాడా ఖైదీ .

అవును, తలచుకుంటుంది అమ్మ (ఆ తర్వాత ఖైదీలు బలవంతంగా తామే క్యూ కట్టి అన్నం తెచ్చిచ్చేవారు. సుమన్ వద్దని పారేసేవాడు. ఇక్కడంతా సమానమే అంటూ).

అదో మర్చిపోలేని చేదు అనుభవం.

ఆ క్యూ, ఆ వాతావరణం చూస్తే అసలు అన్నం వేళయితేనే భయం వేసేది.

సార్, భోజనం చల్లారుతుంది అసిస్టెంట్ అనడంతో వాస్తవంలోకి వచ్చాడు. అన్నం తినబుద్దేయలేదు.

గతం, వర్తమానానికి వీడ్కోలు చెప్పినా వర్తమానం భవిష్యత్తుకు స్వాగతం చెప్పి గతంలో కలిసినా ఆ భవిష్యత్తు వర్తమానమేనా. తనకు గతమెప్పుడూ ఓ దుర్ఘటన.

ఆ గతం తాలూకు ఆలోచనలు సుమన్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆ విషయం గూర్చి చెబుతూ ఇంటర్వ్యూలో సుమన్ మీరు నమ్ముతారో లేదా అలా ఓ వారం రోజులపాటు సరిగ్గా అన్నం తినలేకపోయాను. ఆ రోజు జైలులో భోజనం కోసం క్యూ కట్టాను. ఈ రోజు ఏ.సి రూమ్ లో తింటున్నాను.

అందుకే గతం ఎంత మరిచిపోద్దామన్నా బాధిస్తుంది. ఒంటరితనమంటే నాకూ ఇష్టమే. కానీ ఈ దుర్ఘటన జరిగాక, షాట్ గ్యాప్ లో కూడా ఒంటరితనాన్ని భరించలేకపోయేవాడ్ని.

క్షణకాలం ఒంటరిగా వున్నా జ్ఞాపకాల బూచి నన్ను భయపెట్టేది. నా కళ్ళ ముందు జైలు గాడి గోడలు స్క్రీన్ మీద కనిపించినట్టు కనిపించేది.

షాట్ గ్యాప్ లో ప్రతిక్షణం నన్ను నేను బ్యాలెన్స్ చేసుకుంటూ ఉండేవాడిని. ఎందుకంటే నేనేమాత్రం ఆబ్సెంట్ అయినా ఆ నిర్మాత నష్టం ఆ ఒక్క రోజుకే వేలల్లో ఉంటుంది. అందుకే నేను హుషారుగా వుంటూ కోఆర్టిస్టులను ఎంకరేజ్ చేసేవాడ్ని.

సరదాలు, సంతోషాలు, ముచ్చట్లు...

షాట్ గ్యాప్లో.

సినిమా ముచ్చట్లు చెప్పుకునేవాళ్ళం.

నేను అందరితో ఫ్రీగా మాట్లాడేవాడిని.

ఓ ప్రక్క షూటింగ్ లు, మరో ప్రక్క కేసు నడుస్తూనే వుంది.

ఓ రోజు ఏ.వీ.యం కు విజయశాంతి వచ్చింది.

***

కొన్ని సంఘటనలు హృదయాన్ని కదిలిస్తాయి.

అలాంటి సంఘటన ఒకటి జరిగింది. ప్రతీ నటుడు 'స్టార్' గా ఎదగడానికి అభిమానుల తోడ్పాటుకూడా వుంటుంది. నటుడికి ప్రతిభావంతమైన నటన ఒక ప్లస్ పాయింటవుతే, అభిమానుల ప్రోత్సాహం, అభిమానం మరో ప్లస్ పాయింటవుతుంది.

ఆ రోజు షూటింగ్ జరుగుతున్నది. నెక్స్ట్ సీన్ కోసం ఎదురుచూస్తూ కుర్చీలో రిలాక్సవ్వకుండా దూరంగా వున్నా ఓ చెట్టు దగ్గరికి వెళ్ళాడు.

అక్కడ ప్రశాంతంగా వుంది. చెట్టు నీడలో సేద తీరుతూనే దూరంగా వస్తున్న అభిమానుల్ని చూశాడు.

'నేటి భారతం' వంటి సూపర్ హిట్ చిత్రంలో 'సుమన్' నటనకు ప్రేక్షకులు పట్టంకట్టారు.

అభిమానులు రోజూ వందల సంఖ్యలో ఉత్తరాలు రాసేవారు. సుమన్ కు అభిమానుల ఉత్తరాలు ఎంతో సంతోషాన్నిచ్చేవి.

అభిమానులు కేవలం తమ అభిమానాన్నేకాక సూచనలు, అభిప్రాయాలు వ్రాసేవారు.

అభిమానుల అభిప్రాయాలను గౌరవించే వాడు సుమన్.

అభిమానులు చెట్టుకింద ఉన్న సుమన్ ను గుర్తుపట్టడంతోనే పరుగున వచ్చేసి చుట్టుముట్టారు.

వాళ్ళలో చాలామంది సుమన్ జైలులో ఉన్నప్పుడు కూడా ఉత్తరాలు రాసేవారు.

సుమన్ ను అంతా దగ్గరలోనూ చూసేసరికి వాళ్ళకి మాటలు రావడంలేదు.

సుమన్ షూటింగ్ అక్కడ ఉందని తెలిసివచ్చారు. చాలారోజుల తర్వాత తమ అభిమాన హీరోని చూడాలన్న కోరికతో వ్యయ ప్రయాసల కోర్చి దూరమునుండి

వచ్చారు. సుమన్ వారిని చూసి పలకరింపుగా నవ్వారు.

బాగా అలిసిపోయి వున్నాడు సుమన్. కాస్త  గడ్డం మాసి వుంది. ఎందుకో అభిమానులకు సుమన్ ను చూడగానే అప్రయత్నంగా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

''ఎక్కడినుండి వచ్చారు'' ఓ అభిమాని భుజం తట్టి అడిగాడు. ఆ అభిమాని చాలా సెన్సిటివ్. సుమన్ అంటే పిచ్చి అభిమానం. ఆ అభిమానానికి ఏమనిపించిందో సుమన్ చేతులను తన చేతుల్లోకి తీసుకున్నాడు.

''సార్....మీరు నేరం చేయలేదు సార్. నిజం...మీరు నేరం చేయలేదు....''

ఆ అభిమాని వెక్కుతున్నాడు.

సుమన్ ఆ పరిణామాన్ని ఊహించలేదు. అతని భుజం తట్టాడు. 'లేదు సార్...మా అభిమాన కథానాయకుడు అలాంటివాడు కాదు. మీరంటే మాకు ఇష్టం సార్. మా అమ్మ , మా అక్క, మా చెల్లెలు, మా తమ్ముడు అందరూ మీ సినిమాలను పిచ్చిగా చూస్తారు. నిజం సార్... అతడు ఏడుస్తూనే అన్నాడు.''

అతనో విధమైన ట్రాన్స్ లోకి వెళ్ళిపోయాడు. అతనిలో అభిమానం ఆర్ద్రతగా మారి ఆశ్రువులతో అభిమాన కథానాయకుడిని అభిషేకిస్తున్నాడు.

అక్కడున్న అభిమానులు ఆ సంఘటన చూసి చలించిపోయారు.

సుమన్ వాళ్ళందర్నీ కూర్చోమని టీ ఆఫర్ చేశాడు. అభిమానుల్లో పదహారేళ్ళ వయసు నుండి ముప్పై దాటినా వాళ్ళూ ఉన్నారు.

ఆ సంఘటన గుర్చి చెబుతూ సుమన్- నిజంగా అభిమానుల ఋణం ఏమిచ్చి తీసుకోగలను. ఇండస్ట్రీలోని వారే చాలామంది ముఖం చాటుచేసుకున్నారు. నేను నిర్దోషినని తెలిసినా భయంవల్లో,  ఎందుకులే అనే నిర్లప్తతా భావంవలో మిన్నకుండిపోయారు. వాళ్ళను నేను తప్పు పట్టడం లేదు. కానీ అభిమానులు తమ పాకెట్ మణితో తమ సరదాలు తీర్చుకోకుండా ఇంత దూరం నాకోసరం వచ్చి సిన్సియర్ గా నేను నిర్దోషినని చెబుతుంటే ఆ క్షణం అనిపించింది,కోర్టు తీర్పు ఎలా వచ్చినా ఫర్వాలేదు. నన్ను ఈ రోజు హీరోగా నిలబెట్టిన అభిమానులా మనస్సులో

నిర్దోషినని భావం నాకెంతో మానసిక స్థయిర్యాన్నిచింది.

అభిమానుల ఆశ్రువులు చూస్తుంటే నా కళ్ళల్లో నీళ్ళు ఆగనంటూ బయటకొచ్చాయి.

***

ఓపక్క షూటింగ్ నిర్విరామంగా జరుగుతూనే వుంది. మరోపక్క కోర్టు టెన్షన్.

జడ్జిమెంట్ ఎప్పుడొస్తుందో?

ఎలా వస్తుందో??

నిజానికి సుమన్ వీటిగూర్చి ఆలోచిస్తున్నా మనసును మాత్రం సాధ్యమైనంతవరకూ నటనమీదే కాన్ సెంట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

వరండాలో కుర్చీలో కూర్చుని ఆలోచిస్తున్నాడు సుమన్. అక్కడ సుమన్ తల్లిగారు....

***

ఒంటరిగా వుంది. చీకటిపడింది.

డైనింగ్ టేబుల్ మీద తల ఆన్చింది.

కళ్ళు తెరిచే వున్నాయి. ఆలోచనలు ఆమెని కందిరీగల్లా చుట్టుముట్టాయి.

ఉదయంనుండి అన్నం తినలేదు.

తినాలని కూడా అనిపించడం లేదు.

ఎదురుగా వెండి గిన్నె.

ఆ గిన్నె కావాలనే అక్కడ పెట్టించింది. అది సుమన్ కు చిన్నప్పుడు అన్నం తినిపించిన గిన్నె.

చిన్నప్పుడు అన్నం తినమని మారాం చేస్తే ఆ గిన్నెలో అన్నం కలిపి, బయటకు తీసుకొచ్చేది.

ఆ కబుర్లు ఈ కబుర్లు చెప్పేది.

మారాం చేసేవాడు సుమన్.

అప్పటికి చాలా చిన్న వయసు. చుట్టుప్రక్కల వాళ్ళు సుమన్ అంటే అభిమానంగా చూసేవారు. తెల్లగా, బొద్దుగా, ముద్దుగా వుండేవాడు సుమన్.

''అన్నం తింటే నీకు కారు కొనిస్తాన్రా కన్నా'' అని కొడుకుని బుజ్జగించి మరీ అన్నం తినిపించేది.

సుమన్ మారాం చేస్తే హైస్కూల్ చదువు రోజుల్లోనే సుమన్ కు కారు కొనిచ్చారు. కాలేజీలో అడుగుపెట్టిన కొత్తలోనే డ్రైవింగ్ నేర్చుకున్నాడు.

ఆ వెండి గిన్నె చూసినప్పుడల్లా గుర్తుకొస్తాడు సుమన్.

ఇప్పుడు ఎక్కడున్నాడు? ఏం చేస్తున్నాడు?? అన్నం కలిపి తినిపించాలనే బలమైన కోరిక ఆ తల్లి మదిలో మెదిలింది.

''ఎందుకయ్యా బాబా! మాకీ పరీక్షా, నా బిడ్డ చేసిన పాపమేమిటి బాబా'' బాబాని నిలదీసింది.

ఇక్కడ సుమన్ కూడా అదే పరిస్థితిలో వున్నాడు. ఒంటరిగా కూర్చుంటే ఆలోచనలు చెదపురుగుల్లా మానసిక ప్రశాంతతను తినేస్తూన్నాయి.

***

ఆ రోజు ఎందుకో మనసులో అనీజీగా వుంది.

రాత్రి పది దాయింది.

క్షణాలు నిమిషాలై గంటలవుతున్నాయి.

పదకొండు....పన్నెండు....ఒంటిగంట...

అప్పుడు కొద్దిగా నిద్రపట్టింది.

కళ్ళు మూతలు పడుతుండగా ఎదురుగా తలుపు చప్పుడైంది. అది నిజమా? భ్రమా అనే డైలమాలో వుండిపోయాడు సుమన్. కళ్ళు మూసుకున్నాడు.

కళ్ళు తెరిచి చూస్తే జైలు

కల భయంకరమైన కల....

***

సెల్ లో నేలమీద పడుకున్న సుమన్, వంటికి ఏదో వేడినోకేసరికి కళ్ళు తెరిచాడు. వేడి...భయంకరమైన వేడి. ముఖానికి తాకుతోంది. అర్థం కావడానికి అర నిమిషం పట్టింది. మార్కెట్ బిల్డింగ్ అంటుకుంది. జైలుకు సమీపంలోనే మార్కెట్ వుంది. దాన్ని ఆనుకునే రైల్వే ట్రాక్.

మంటల వేడి ఉధృతంగా వుంది. రాత్రివేళ కాబట్టి మంటల వెలుగు స్పష్టంగా కనిపిస్తోంది. అప్పటికే సెల్ లో కలకలం...అందరూ లేచారు.

మంటలు...మంటలు అరుస్తున్నారు. ఆ మంటలు జైలును చుట్టుముట్టాయి. సెల్ ను చుట్టుముట్టాయి. సెల్ బయట తాళం వేసివుంది.

అందరూ కంగారుగా, భయంగా అరుస్తున్నారు. సుమన్ కు ఏం చేయాలో పాలుపోవడం లేదు. ఇది సినిమా కాదు. మరింకేం ఆలోచించకుండా సీల్ ఊచలు వంచడానికి ప్రయత్నం చేయసాగాడు.

ఒకటి...రెండు...మూడు...ఊహు...క్షణాలు  మంటల్లో కరిగిపోతున్నాయి.చేతులు బొబ్బలెక్కాయి. మంటలు లోపలి వ్యాపించాయి.

రక్షించండి...రక్షించండి...ఏడుపులు.. ఆర్తనాదాలు...పెడబొబ్బలు... సెంట్రీలు పరుగెత్తుకొస్తున్న చప్పుడు.

ఇద్దరు ముగ్గురిని మంటలు ఆక్రమించుకున్నాయి. వాళ్ళు కంగారుగా సుమన్ ను పట్టుకున్నారు.

క్షణాల మీద అగ్నిహోత్రుడి ఆవేశం ఆ పరిసరాలను పరామర్శించింది.

అంటా అయోమయం...భయంకరం...

మంటలు సుమన్ ను కూడా సమీపించాయి. మంటలను ఆర్పుకుంటూనే మరోవైపు సెల్ లో వున్నవాళ్లు కాపాడాలని సుమన్ శతవిధాల ప్రయత్నం చేస్తున్నాడు. కానీ సాధ్యపడడం లేదు. ఏదో జరుగుతోంది...ఏదో జరగబోతుంది. సుమన్ కు స్పృహతప్పింది.

ఎవరో డాక్టర్ కు ఫోన్ చేసినట్టున్నారు. అంబులెన్స్ వచ్చింది.

***

కళ్ళు తెరిచి చూసేసరికి హాస్పిటల్ లో వున్నాడు సుమన్

ఏడుపులు...అరుపులు...మూలుగులు వినిపిస్తున్నాయి. పక్కకు చూశాడు. వరుసగా బెడ్స్ మీద ఖైదీలు ఉన్నారు. అందరూ కాలిపోయి గాయాల్తో వున్నారు. కొందరిని కొద్దిగా ఆక్రమిస్తే మరికొందరిని పూర్తిగా ఆక్రమించాయి మంటలు.

చర్మం ఊడివచ్చింది కొందరికి. బాధ భరించలేక నేను చస్తాను అంటూ ఏడుస్తున్నారు కొందరు.

తన చుట్టూ తెర. ఏదో మాంసం కాలిన వాసన.

ఓ డాక్టర్ సుమన్ ని సమీపించి తలవంచుకున్నాడు. జైలు అధికారుల ముఖాలన్నీ విచారంగా వున్నాయి.

అప్పుడు వినిపించాయి వెక్కిళ్ళు.

తల తిప్పి ఇటుపక్కకు చూశాడు.

తల్లి–

''అమ్మా ...నువ్వెప్పుడొచ్చావు?

కన్నీళ్ళను దాచుకునే ప్రయత్నమేదీ చేయకుండా చెప్పింది తల్లి"రెండు రోజులైంది"

''రెండ్రోజులా...అంటే రెండ్రోజులు నేను ఇలానే స్పృహ కోల్పోయి వున్నానా?''

సుమన్ కు ఏమి అర్థం కావడం లేదు.

''ప్లీజ్...ముందు మీరు రిలాక్సవండి...'' డాక్టర్ చెప్పాడు.

''ఏమిటి డాక్టర్...నాకేమైంది'' సుమన్ అయోమయంగా అడిగాడు.

''మరేమి కాలేదు...ప్లీజ్ రిలాక్స్'' చెప్పాడు. జైలు అధికారి.

''ఏమిటి మమ్మీ ఇదంతా, నాకీ తెర ఏమిటి? తన చుట్టూ కట్టిన దోమతెరలాంటి దాన్ని చూస్తూ అడిగాడు.

''ఏం లేదురా కన్నా! నువ్వు విశ్రాంతి తీసుకో'' తల్లి కొడుకు నుదుటిమీద చేయి వేయబోయి ఆగింది.

''ప్లీజ్ మమ్మీ చెప్పు'' అంటూ తల్లి చేయి పట్టుకుని అమ్మా అన్నాడు బాధగా.

అప్పుడు చేయి వంక చూసుకున్నాడు. చేతికున్నాడు. చేతికున్న చర్మం కాలి ఊడిపోయింది.

చేయి వంక చూసుకుని అరిచినంత పని చేశాడు.

''నా చేయి మమ్మీ...నా చేయి ఎలా కాలిందో చూడు'' సుమన్ అన్నాడు.

ఆ తల్లి మాట్లాడలేకపోతోంది.

***

చేయి కాలినందుకు ఇలా విలవిల్లాడిపోతున్నావు. నీ శరీరం ఒక్కసారి నువ్వు చూసుకుంటే...ఆ తల్లి ఆ ఊహను కూడా భరించలేకపోతుంది.

కన్నీళ్ళు ఆమె మాతృహృదయాన్ని ఓదార్చే ప్రయత్నం చేస్తున్నాయి.

ఆవేదన ఆమె మనసు ఓదార్చలేక నిస్సహాయంగా ఉండిపోయింది.

గొంతు దాటి రావడానికి మాటలు సహకరించడం లేదు.

అక్కడ గాలి నిశ్శబ్దంగా వుండిపోయింది.

''మమ్మీ...'' సుమన్ మెల్లగా లేచే ప్రయత్నం చేశాడు. అప్పుడే...అప్పుడు ప్రారంభమైంది నొప్పి.

ఎదలోతుల్లోనుండి శరీరపు అణువణువులో నుండి ''అమ్మా...'' సృష్టిలో ప్రాణి మొదటి పిలిచే పిలుపు. సృష్టికే తొలి పలుకు 'అమ్మ'.

బాధ కలిగినా సంతోషమేసినా అమ్మా అనే పిలుపు.

'బాబూ...నువ్వు కదలొద్దు. విశ్రాంతి తీసుకో బాబు' కొడుకును పాడుకోబెట్టే ప్రయత్నం చేసింది.

'లేదు మమ్మీ' అంటూ లేచి వాష్ బేసిన్ దగ్గరికి వెళ్ళాడు.

సుమన్ వాష్ బేసిన్ దగ్గరికి చేరుకున్నాడు. తన శరీరం వైపు అప్పటివరకూ చూచుకొని సుమన్, వాష్ బేసిన్ ను చేరుకుని ముఖంమీద నీళ్ళు చల్లుకుందామనుకున్నాడు. అప్పుడు చూశాడు.

వాష్ బేసిన్ మీద వున్న అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకున్నాడు.

ఏ మూలో అప్పటివరకూ అణిగివున్న బాధ పెటీలుమని బయటకొచ్చింది.

పెద్ద విస్ఫోటం...అది మనసులోనే జరిగింది. కెవ్వున వేయబోయిన కేక్ను తనలోనే అదిమి పెట్టాడు.

వెనకనుండి తల్లి వెక్కిళ్ళు స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఒక నిజాన్ని అబద్దంగా మార్చి ఆనందాన్ని కలిగించటానికి తల్లి చేస్తోన్న ప్రయత్నానికి తన గుండెని కరిగించి తల్లి

పాదాలను అభిషేకించాలనిపిస్తోంది సుమన్ కు.

'మమ్మీ' తల్లి తలమీద చెయ్యేసాడు. అద్దంలో తన ప్రతిబింబం భయంకరంగా కనిపిస్తోంది. అందమైన తన ముఖం వికృతంగా మాడిపోయి తోలు ఊడి వచ్చేసింది. తన శరీరమంతా కాలిపోయింది.

అది కాదు తనని బాధపెడుతోంది.

ఒక ఆర్టిస్టుగా లక్షలాది ప్రేక్షకుల  ముందు నటించిన తాను ఒక గ్లామర్ హీరోగా అభిమానుల హృదయాల్లో నిలిచిన తను నటించడానికి పనికిరాకుండా కెమెరా ముందు నిలబడే అర్హతను కోల్పోయి...

''సారీ మీరిక కెమెరా ముందు నిలబడలేరు"

''అయ్యో...వళ్ళంతా కాలిపోయింది. ఇక ఎలా యాక్ట్ చేస్తాడు''

''సుమన్ వళ్ళు కాలిపోయింది. ఇక యాక్టింగ్ కు గుడ్ బై''

నో...నో....అరిచాడు సుమన్.

అప్పుడు గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు.

కల...భయంకరమైన కల...

జైలు గోడల మధ్య తనకొచ్చిన భయంకరమైన కల సుమన్ కనుల ముందు కదలాడింది.

ఆ భయంకరమైన కల గూర్చి చెబుతూ సుమన్...

నృత్యం ప్రాణంగా భావించే కళాకారిణి తన కాళ్ళు పోగొట్టుకుంటే బ్రతకలేదు.

నిత్యం నర్తించే పాదాలు చక్రాల  కుర్చీకే  అంకితమయితే ఆమె జీవితాంతం మానసికంగా చస్తుంది.

అలాగే గ్లామర్ ప్రపంచంలో సినిమా పరిశ్రమలో అభిమానుల హృదయాల్లో గ్లామర్ హీరోగా, నటుడిగా వున్న తన వ్యక్తి సౌందర్యాన్ని కోల్పోయి వికృతంగా మారితే అతని మనసు తల్లడిల్లిపోతుంది.

తను ఇక నటించలేడని  ప్రేక్షకుల ముందుకు రాలేడని తెలిస్తే  నిస్సహాయంగా

వుండిపోవాల్సి వస్తుంది.

టిప్పుసుల్తాన్ షూటింగ్ లో సంజయ్ ఖాన్ అగ్నిప్రమాదానికి గురైనప్పుడు ఎంతలా విలవిల్లాడిపోయాడో తల్చుకుంటే బాధేస్తుంది.

నాకొచ్చిన కలగూర్చి నేనూ అలాగే భ్రమపడ్డాను. కలలో నా శరీరం కాలిపోయి వికృతమవ్వడం, నేనిక ఇండస్ట్రీలో పనికిరాననడం, జీవచ్ఛవంలా నేను నాలుగుగోడల మధ్యే వుండడం...ఓహ్ ఇదంతా కలే అయినా నాలో ఆ బాధ... ఆర్టిస్టుకు అందం, మంచి ఫిజిక్ ప్రాణం. సహజమైన ఆ ఫిజిక్ యాక్సిడెంటల్ గా కోల్పోతే.

ఆ భయంకరమైన కల నాకు అనుక్షణం గుర్తొస్తుంది. నిజమే. ఆర్టిస్టు ఇండస్ట్రీలో నుండి బయటపడలేడు. ఒక్కసారి సినిమా ప్రపంచంలోకి వచ్చాక అదే తనదైన ప్రపంచంగా భావిస్తాడు.

అభిమానుల ఆదరణ, చిత్ర పరిశ్రమలో కలకాలం వుండేలా చేస్తుంది.

ఫైర్ సన్నివేశాల్లో నటిస్తే నాకా కల గుర్తుకొచ్చి ఒక క్షణం ఒళ్ళు గగుర్పొడుస్తుంది.

***

పోలీస్ స్టేషన్ కు వెళ్ళి సంతకం పెట్టాలి.

పోలీస్  స్టేషన్ పక్కనే. తయారై స్టేషన్ కు వెళ్ళాడు.

ఇన్ స్పెక్టర్ వున్నాడా సమయంలో.

''రండి'' మర్యాదగా ఆహ్వానించాడు ఇన్ స్పెక్టర్.

సాధారణంగా పోలీస్  స్టేషన్ కు వచ్చి సంతకం చేసేవాళ్ళమీద మంచి అభిప్రాయం వుండదు. నిందితులైన, నేరస్థులైనా వాళ్ళకుండే అభిప్రాయం చాలా తక్కువరకంగా వుంటుంది.

కానీ సుమన్ పట్ల వాళ్లెప్పుడూ అలా ప్రవర్తించలేదు. సుమన్ చదుకున్న వ్యక్తి. సంస్కారం వున్న వ్యక్తి. పైగా నటుడిగా పేరు వున్న వ్యక్తి.

ఆ ఇన్ స్పెక్టర్ ను ఎప్పుడూ ఆ విషయమే బాధిస్తుంది. గ్లామర్ హీరోగా, యాక్షన్ హీరోగా పేరు తెచ్చుకున్న సుమన్ పొలిసు స్టేషన్ కు వచ్చి తమ ముందు నిలబడి సైన్ చేయడాన్ని భరించలేకపోతున్నారు.

సుమన్ నటించిన నేటిభారతం ఆ ఇన్ స్పెక్టర్ చూశాడట. ఆ విషయమే చెబుతూ ఆ ఇన్ స్పెక్టర్ ''మీరు ఇలా స్టేషన్ కు వచ్చి సంతకం చేయడం నన్ను కూడా బాధపెడుతోందండీ'' అన్నాడు.

సుమన్ మాత్రం సిన్సియర్ గా ''అది మీ సంస్కారం. నాపట్ల మీకున్న అభిమానం, మీరు మీ డ్యూటీ చేస్తున్నారు.''

''లేదండి! వృత్తిపరంగా నేనలా ఫీలవుతున్నట్లు ఆత్మవంచన చేసుకుంటున్నానేమో. మీరు నటించిన నేటి భరతం చూశాను. అందులో ఇన్ స్పెక్టర్ పాత్రకు జీవం పోశారు. అది చూసి నిజంగా ఇలా ప్రతి పోలీసాఫీసర్ వుంటే బాగుండును అనుకున్నవాడ్ని. కానీ అలా ఆ పాత్రకు ప్రాణం పోసిన గొప్ప ఆర్టిస్టు ఇలా ఇండ్లను భరించాల్సి వస్తుందనుకోలేదు.
మీరు ఖచ్చితంగా నిర్దోషి అని నా నమ్మకం, వ్యక్తిగతంగా నేను మిమ్మల్ని అభిమానిస్తాను. మళ్ళీ మీరు ఇండస్ట్రీలో నిలబడతారు. పెద్ద స్టార్ గా మీరు నిలదొక్కుకోగలరు.''

సుమన్ కదిలిపోతూ అన్నాడు. ''నిజాన్ని కోర్టు నమ్ముతుందని నమ్మకముంది. మీలాంటి పోలీసాఫీసర్లు నమ్మితే చాలు'' అన్నాడు.

ఇది చాలా అరుదైన సంఘటన.

ఆ ఇన్ స్పెక్టర్ ఎప్పుడూ సుమన్ ని ఒక కళాకారుడిగా గౌరవించేవారు.

సుమన్ ఆ అభిమానాన్ని కాపాడుకునేవాడు.

ఒక్క ఇన్ స్పెక్టర్ మాత్రమే కాదు. ఆ పొలిసు స్టేషన్ లో వున్న పోలీసులు కూడా సుమన్ పట్ల అభిమానాన్ని ప్రదర్శించేవారు.

''నేను ప్రతిరోజు పొలిసు స్టేషన్ లో సంతకంమ్ చేస్తున్నాను. నేనే నేరం చేయలేదని ఆ న్యాయదేవతకు చేస్తున్న విన్నపము ఈ సంతకం''
సుమన్ మనసులో దృఢమైన అభిప్రాయం. తన నిజాయితీపట్ల తనుకున్న నమ్మకం.

నేను నమ్మే వృత్తి. నన్ను ఆదరించే అభిమానులు. నాకు జన్మనిచ్చిన నా కన్నతల్లి...నా అంతరాత్మ...

ధర్మదేవత నాలుగుపాదాల మీద నడుస్తుందని నమ్మితే నేను నిర్దోషినని వాళ్ళూ నమ్ముతారు.

ఇంతకన్నా నేను ఇంకేం కోరుకోగలను. త్వరలో నేను నిర్దోషి అనే ముద్రతో బయకొస్తాను'' అలసటగా కళ్ళు మూసుకున్నాడు సుమన్.

***

కళ్ళు మూతలు పడ్డా నిద్రాదేవి కరుణించడం లేదు.

నిద్రరాని ఆ రాత్రిని ఎలా గడపాలి?

''అమ్మా అమ్మా జోలపాట పాడతావా? జోలపాట పాడి నన్ను నిద్రపుచ్చుతావా? ట్వింకిల్ ట్వింకిల్'' అంటూ రైమ్స్ చెబుతావా?అనగనగా ఓ రాజు అని కథలు చెబుతావా?

నన్ను నిద్రపుచ్చావా అమ్మా చిన్నప్పటి చందమామ కథలు చెప్పవా? నేను నిద్రపోనని మారాం చేస్తే నన్నెత్తుకుని ఆకాశం. నిర్మలంగా వుందని దేవుడు దిగివచ్చి నను ఎత్తుకుని నిద్రపుచ్చుతాడని చెప్పేదానివి కదమ్మా. ఇప్పుడు నన్ను నిద్రపుచ్చు అమ్మా...''

మనసు పొరల్లో ప్రకంపనలు.

''అమ్మా...''

వేదనతో, ఆవేదనతో ఎన్ని నిద్రలేమి రాత్రిళ్ళు గడిపాను. దోషి, నిర్దోషి అదే పాదాల మధ్య అగాథం మధ్య నిద్రలేమి కళ్ళతో ఎన్ని రాత్రిళ్ళు జాగారం చేశాను.

నువ్వు రావాలి అమ్మా, నువ్వొచ్చి నిద్రపుచ్చు.

చిన్నప్పుడు నన్నెత్తుకుని కథలు చెబుతూ నీ ఒడిలో బజ్జోపెట్టునేదానివే. అలా నన్ను నిద్రపుచ్చమ్మా''

అతనిప్పుడు ఆరడుగుల మనిషి కాదు. గ్లామర్ ప్రపంచంలో హీరోకాదు. అభిమానుల గుండెల్లో తిష్టవేసుకున్న సినిమా హీరో కాదు.

కేవలం అతనిప్పుడు చిన్నారి సుమన్. తిరిగిరాని బాల్యాన్ని తానె సవంతం చేసుకోవాలి. ఆ బాల్యం అలాగే తన తల్లి వదిలే నిలవాలని అనుకునే ఊహ కూడా

రాణి పనివాడు.

కళ్ళు మండుతున్నా నిద్రరాని ఆ రాత్రి...

చిన్ననాటి అనుభూతికి అక్షరీకరణ చేయడానికి ఆ భయంకరమైన రాత్రిని మరిచిపోవడానికి అతని మనసులోని అందమైన బాల్యపు అనుభూతి సమాయత్తమవుతోంది.

''సుమన్...ఒరేయ్ కన్నా ఎక్కడున్నావురా నా చిట్టి తండ్రీ. నువ్వెక్కడున్నా ఈ అమ్మ దగ్గరకి రావాలి'' ఆ తల్లి పిలుస్తోంది. అనురాగాన్ని రంగరించి ఆప్యాయతని కలబోసి మాతృత్వపు మమకారాన్ని కొడుక్కి వడ్డించడానికి పిలుస్తోందా తల్లి.

చిన్నారి ఆ సుమన్ బదులుపలకలేదు.

తల్లి మనసు తల్లడిల్లిపోతోంది.

చిన్నపుడు స్తన్యమిచ్చి పెరిగాకా గోరుముద్దలు తినిపించి తప్పటడుగులు వేయకుండా తన చేతులు ఊతమిచ్చే ఆ కన్నతల్లి కన్నా ప్రేమ మరోసారి పిలిచింది.

''కన్నా...నా చిట్టికన్నా...ఈ సారి రాలేదు చిన్నారి సుమన్.

అప్పుడు కలిగింది భయం ఆ తల్లికి. భరించలేకపోయింది. నా సుమన్ ఎక్కడ...? ఏ మూలో దాక్కుని తనని ఆట పట్టిస్తున్నాడని తెలిసినా, ఆ తల్లిలో ఆందోళన తగ్గలేద్దు. కొడుకు ఒక్క క్షణం దూరమైనా తల్లడిల్లిపోతుందా తల్లి మనసు.

చేతిలోని వెండిగిన్నె డైనింగ్ టేబుల్ మీద పెట్టి, పక్క రూమ్ లోకి వీళ్లింది. అందులో దాక్కున్నాడేమోనని.

వచ్చేసరికి వెండిగిన్నె కనిపించలేదు.

''మమ్మీ''

డైనింగ్ టేబుల్ కింద కూర్చుని అన్నం తింటున్నాడు.

ఆ దృశ్యాన్ని చూసిన తల్లికి చిన్నికృష్ణుడు గుర్తొకొచ్చాడేమో.

''ఒరేయ్ కన్నా. ఏమిట్రా ఈ అల్లరి. బుద్ధిగా డైనింగ్ టేబుల్ మీద కూర్చుని దర్జాగా అన్నం తినక...ఇదేందిరా'' ముద్దుగా మందలించింది.

''నేను కనిపించకపోతే నువ్వేం చేస్తావు మమ్మీ'' చాలా అమాయకంగా

అడిగాడు. అప్పటికి సుమన్ కు ఆరేడేళ్లుంటాయి.

''ఒరేయ్ కన్నా...అలా అనొద్దురా...నువ్వొక్క క్షణం కనిపించకపోతే తల్లడిల్లిపోతుందిరా ఈ తల్లి మనసు'' కొడుకును గుండెలకు హత్తుకుంది.

కళ్ళు తెరిచి చూస్తే చీకటి.

ఒక్కోసారి బాల్యం ఆనందాన్నిస్తుంది. అదే బాల్యం బాధనూ కలిగిస్తుంది!

కళ్ళు మూసుకుంటే తనకొచ్చేది నిద్రాకాదు. గతం తాలూకు ఆలోచనలు.

ఆ విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ సుమన్.

''నేను ఎన్ని నిద్రలేని రాత్రిళ్ళు గడిపానో తెలియదు. నిర రాదు. కళ్ళు మూసుకుంటే గతం కళ్ళముందు కదలాడుతుంది. నాకు బాలం ఇప్పటికి ఓ అద్భుతంగా తోస్తోంది.

చిన్నప్పుడు నాకు అన్నం తినిపించడానికి 'మమ్మీ' ఎన్ని తంటాలు పడేదో? నేను 'మమ్మీ' ని ఆట పట్టించేవాడిని. కానీ, ఇప్పుడనిపిస్తోంది. నేను సరదాగా చేసిన అల్లరి ఆ తల్లి మనసును నొప్పించిందేమోనని...

అయినా తానెప్పుడూ నన్ను కోప్పడేది కాదు. దగ్గరగా తీస్కొని ''ఇదేమిట్రా కన్నా'' అనేది(కళ్ళల్లో తడి)

''నిజంగా తాను (మమ్మీ) డిగ్నిఫైడ్ లేడి...కష్టాలను - కన్నీళ్ళనూ- బాధలను - ఆవేదనలనూ అన్నింటినీ తట్టుకునేది'' మరో వ్యక్తి సానుభూతి తానెప్పుడూ ఆశించలేదు.

***

నేను సరదాగా ఒక్క క్షణం కనిపించకపోతే తల్లడిల్లిపోతానంది మమ్మీ.
అలాంటిది నేను ఆరునెలలు కనిపించకపోతే ఎంతగా తల్లడిల్లిపోయిందో...
కానీ ఎప్పుడూ తన బాధను వ్యక్తపరచలేదు. తాను పైకి ధైర్యంగా వుంటూ, నాకు ధైర్యాన్నిచ్చేది.
అందుకే నాకు 'మమ్మీ' ఎప్పుడూ ఓ అద్భుతం. చిన్నప్పుడు ఆకాశంలో ఫ్లయిట్ కనిపిస్తే చాలు సంబరం పట్టలేక చప్పట్లు కొట్టేవాడిని.

అలాగే ఆకాశం వంక చూసేవాడిని ఆ ఫ్లయిట్ కనుమరుగయ్యేవరకూ.

నేను కూడా అలా ఫ్లయిట్ లో ప్రయాణం చేయాలి.

ఒక్కోసారి అనిపించేది.

అసలు కిందపడకుండా ఫ్లయిట్ ఎలా వెళ్తోందీ అనీ...ఏమో. ఒకసారి ఫ్లయిట్ లో ఎక్కితే తెలుస్తుందేమో! అలాంటి ఓ సమయంలో అనిపించింది.

నేనూ ఫ్లయిట్  నడిపించాలి.

ఆ ఆలోచనే నాకా వయసులో థ్రిల్ ని కలిగించింది. నేనూ పైలట్ ని అవ్వాలి.

అలా చిన్నప్పటినుంచి కోరిగా ఉండేది.

మీకు తెలుసా, నేనూ ఫ్లైయింగ్ క్లూబ్ లో మెంబెర్ ని. నేనూ సినిమాల్లో రాకపోతే ఖచ్చితంగా పైలట్ ని అయ్యుండేవాడ్ని.

***

రోజులు రొటీన్ గా గడిచిపోతున్నాయి.

సెకన్ ముళ్ళు, పెద్దముల్లు, చిన్నముల్లు.

క్షణాలు...నిమిషాలు...గంటలు...రోజులు...అంతా రొటీన్ గా అనిపించినా ప్రతీక్షణం టెన్షనే.

కోర్టులో కేసు నడుస్తూనే వుంది. తన తరపున వాదించడానికి ప్రముఖ లాయర్లను కుదుర్చుకున్నాడు సుమన్.

వాళ్లకు తను ఒక్కటే చెప్పాడు.

''నేనూ నిజంగా నిర్దోషిని. నేరం చేస్తే శిక్ష అనుభవించడానికి రెడీ, చేయని నేరానికి మాత్రం శిక్ష అనుభవించలేని. నేనూ నిర్దోషినని నా నమ్మకం.''

వాళ్ళూ సుమన్ మాటలను విశ్వసించారు.

సుమన్ ను చూస్తే వాళ్ళకూ దోషిలా కనిపించలేదు. తప్పు చేసిన వాళ్ళను ఒక్క చూపుతోనే కనిపెట్టగల ఉద్దండులైన న్యాయవాదులు వాళ్ళు. సుమన్ ని నిర్దోషిగా భావించారు. అందుకే కేసు టేకప్ చేశారు.

నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది.

అయితే ఇన్ని టెన్షన్ల మధ్య కూడా సుమన్ తనఆత్మ విశ్వాసాన్ని, గుతుండే నిబ్బరాన్ని కోల్పోలేదు.
వీటిని ఇతరుల మీద రుద్ది వాళ్ళను ఎందుకు బాధించడం.
షూటింగ్ సమయాల్లో ఎంతో నిగ్రహంతో వ్యవహరించేవాడు సుమన్.
తన బాధ ఏమాత్రం తన ముఖంలో ప్రస్ఫుటమైన నిర్మాత ఇబ్బందుల్లో పడతాడు.
కెమెరా ముందు తను ఓ పాత్రధారుడు. ఆ పాత్రలో తను జీవించాలి.
మనసును కంట్రోల్ లో వుంచులోవాలంటే మెడిటేషన్ ఎంతో అవసరం.
అందుకే జైలు గోడల మధ్య  వున్నా సుమన్ తన పెర్సనాలిటీని అలాగే మెయింటెయిన్ చేసాడు.
సుమన్ ను కోర్టులో హాజపరిచేప్పుడు చాలామంది అభిమానులు కోర్టుకు వచ్చేవారు.
కానీ, సుమన్ వాళ్లకు కనిపించే అవకాశం కలుగలేదు.
అదెలా అంటే...
ఈ సీరియల్ రాస్తోన్న సమయంలో నిర్మాత కుమార్ ఆంధ్రభూమి ఆఫీసుకు వచ్చారు.
సీరియల్ తనసెలా స్పందింపజేసిందీ చెబుతూ, సుమన్ అరెస్టు అయ్యాక తానెదుర్కొన్న కొన్ని అనుభవాలను, ఆసక్తికరమైన విషయాలను చెప్పారు.
దామరాజు కుమార్, హనుమంతరావులు (సోదరులు) కలిసి సుమన్ హీరోగా 'కంచుకవచం' అనే చిత్రాన్ని నిర్మించారు.
ఇది సుమన్ అరెస్టుకు ముందు జరిగిన విషయం. సుమన్ అరెస్టు అయ్యారు.
ఓ విషాద కెరటం జైలుగోడల మధ్యకు సుమన్ ను లాక్కెళ్ళిన తర్వాత...
ఆర్కాట్ స్ట్రీట్ లో...
ప్రొడక్షన్ ఆఫీసులో హన్మంతరావు, కుమార్ లు కూర్చున్నారు. అప్పుడే గుప్పుమందా వార్త.
''సుమన్ ను అరెస్టు చేశారు. జైల్లో ఉంచారు'' ఇండస్ట్రీలో వేడి వేడి న్యూస్.
ముందుగా ఏదో రూమర్ అనుకున్నారు. కానీ కాసేపట్లోనే అది రూమర్ కాదు, గుండెల్ని పిండిచేసే చేదు నిజమని తెలిసింది.

సుమన్ ఇంటికి వెళ్ళాడు కుమార్.
ఇల్లంతా బోసిపోయి వుంది.
ఎప్పుడో నిర్మాతలతో, అభిమానులతో కళకళలాడే ఆ ఇల్లు వెలవెలబోయింది.
చుట్టుప్రక్కల వాళ్ళుకూడా విచారంగా కనిపించారు.
ఆ ప్రాంతానికి సుమన్ కు సంవత్సరాల సాన్నిహిత్యం వుంది. సుమన్ అంటే అక్కడున్న వాళ్ళందరికీ అభిమానమే. అందుకే వాళ్ళు షాక్ న్యూస్ ని తట్టుకోలేకపోయారు.
సెంట్రల్ జైలుకు వెళ్ళారు.
సబ్ జైలర్ వున్నారు.
సుమన్ ను కల్సుకోవాలనుకున్న విషయాన్ని చెప్పగానే అతను చాలా క్యాజువల్ గా ''దానిదేముంది కల్సుకోవచ్చు'' అంటూ లోపలి వెళ్ళి కాసేపటికే వచ్చాడు.
అతని ముఖంలో ఏదో గిల్టీనెస్ లాంటిది. ''సారీ...అతడ్ని వాళ్ళ మమ్మీ వచ్చి కలిసింది. చాలా దగ్గరివాళ్ళు ఎవ్వరో ఒక్కరే చూడాలి. కుదరదు'' చెప్పాడు.
సుమన్ ను చూడాలన్న బలమైన కోరికను అణుచుకుంటూ వెనుదిరిగారు కుమార్, హనుమంతరావులు.
ప్రొడక్షన్ ఆఫీసుకు వచ్చేసరికి అక్కడ ఇద్దరు కానిస్టేబుళ్ళు ఉన్నారు. ఎందుకో అర్థం కాలేదు ముందు. (తర్వాత అర్థమయింది తమ మీద నిఘా వేయడానికాని).
ఆఫీసు ముందు ఎందుకున్నట్టు? అదే విషయాన్ని అడిగాడు కుమార్.
''సి.ఎం గారి భద్రతకోసం'' రెడీమేడ్ ఆన్సర్. ( అప్పటి ముఖ్యమంత్రి ఎం.జి.ఆర్ గారిల్లు ఆర్కాట్ స్ట్రీట్ లోనే వుండేదట).
ట్రాఫిక్ కంట్రోల్ కోసమనే సాకు వాళ్ళు చెప్పేవారు.
సుమన్ జైలులో వున్నాడనే విషయం కుమార్ ని ఎంతో బాధించింది.
ఎ.సి రూముల్లో వుండే వ్యక్తి జైలుగోడల మధ్య ఎలా వుండగలడు?
సుమన్ ను కోర్టుకు తీసుకువచ్చారు.
కోర్టుకు తీసుకువచ్చే ముందు రాజ్ భావం దగ్గర అయి చెట్లకిందకి తీసుకెళ్ళి కేసులను

ఒప్పుకోవాల్సిందిగా ఫోర్స్ చేసేవారట. పొలిసు జీపువెంటే మేమూ వెళ్ళేవాళ్ళం.
కోర్టు ముందు జీపు ఆగగానే ముందుగా పోలీసులు దిగి సుమన్ చుట్టూ వలయంలా ఏర్పడ్డారు.

అంతమందిలో కూడా సుమన్ కనిపించాడు. ఆరడుగుల పెర్సనాలిటీ సుమన్ ది.
అప్పటికే సుమన్ ను చూడాలని అభిమానులు ఉదయం నుండి అక్కడ వెయిట్ చేశారు.

సుమన్ ను చూడగానే వాళ్ళలో చెప్పలేనంత ఆనందం ఒకవైపు, ఇలాంటి పరిస్థితిలో చూడాల్సి వచ్చిందన్న బాధ మరోవైపు.

''సుమన్ జిందాబాద్- సుమన్ జిందాబాద్'' అభిమానుల జేజేలు.

ఆనందబాష్పాలు, హర్షధ్వానాలయ్యాయి. సుమన్ ను చూసి ఒక్కక్షణం చాలు వాళ్ళనందంలో వుండిపోవడానికి.

విషాదంలో ఆనందం ఎలా ఉంటుందో ఆ క్షణం తెలిసింది.

కుమార్ ముందుకు కదిలాడు.

అభిమానులు సుమన్ ను చూడాలని రామదండులా ముందుకు కదిలింది.

కానీ ఆ అవకాశం లేకుండానే సుమన్ ను కోర్టులోకి తీసుకెళ్ళారు.

మళ్ళీ వచ్చేప్పుడు కూడా ఆ అవకాశం ఎవ్వరికీ లేదు.

సుమన్ తో మాట్లాడాలనుకునేవాళ్ళ ఆశలు నిరాశలు చేస్తూ పొలిసు జీపు ముందుకు దూసుకెళ్ళేది.

ఈ విషయాలన్నీ ప్రస్తావిస్తూ కుమార్-

''నిజం చెప్పాలంటే సుమన్ అరెస్టయ్యాక సుమన్ గూర్చి చాలా తేలికగా మాట్లాడేవాళ్ళు కొంతమంది పనిగట్టుకుని సుమన్ గూర్చి మాకు భయంకరమైన వార్తలు వచ్చేవి.

సుమన్ చేతి వేళ్ళు తీసేశారని, అందుకే జేబులో చేతులు పెట్టించి కోర్టుకు వస్తున్నదని ప్రచారం చేసేవాళ్ళు.

కేవలం మేము బాధను మాత్రమే అనుభవిస్తున్నాం పరోక్షంగా.

కానీ –

సుమన్ జైలులో ఎలా గడుపుతున్నాడో అని ఆలోచిస్తే గుండె తరుక్కుపోయేది మాకు. ''మాకు తెలియని కొన్ని విషయాలు ఆశ్చర్యాన్ని, అనుమానాన్ని కలిగించాయి'' అన్నారు కుమార్.

సుమన్ కు సంబంధించిన నిర్మాతల మీద, మిత్రుల మీద కూడా నిఘా వేయబడిందని, అందుకేనేమో సుమన్ అరెస్టయ్యాక మా ఆఫీసు దగ్గర కూడా పోలీసులు కనిపించారు.''

ఇదిలావుంటే సుమన్ ఇంటి దగ్గరికి తరచుగా జీపులు తిరుగుతుండేవని, పోలీసు వ్యాన్లు వస్తుండేవని కూడా చెప్పారు కుమార్. బహుశా ఆ చుట్టుప్రక్కల వాళ్ళలో ఏదో ఒక భయాన్ని కలిగించడానికి అయివుండవచ్చు.

సుమన్ బెయిల్ మీద బయటకు వచ్చాక కూడా కొన్ని అనుకోని సంఘటనలు జరిగాయి. అవి సుమన్ ను నొప్పించినా చిరునవ్వును చెక్కుచెదరనీయకుండా వున్నారు సుమన్.

బెయిల్ మీద చెంగల్పట్టులో వున్నప్పుడు జరిగిందా సంఘటన.

సుమన్ మిత్రుడు కుమార్ తో కార్లో వస్తున్నాడు.

సుమన్ గూర్చి అప్పటికే అందరికి తెలుసు.

జనం మనస్తత్వం కొన్ని పరిస్థితుల్లో విచిత్రంగా వుంటుంది. నెగిటివ్ సబ్జెక్ట్ లో తొందరగా రియాక్టవుతారు. ముందు వెనుకలు ఆలోచించకుండా.

సరిగ్గా అప్పుడు అదే జరిగింది సుమన్ కారులో రావడం ఎవరో పోకిరి కుర్రాడు చూశాడు. అదిగో సుమన్ వస్తున్నాడ్రా అరిచాడు.

అక్కడ అప్పుడప్పుడు పోకిరీలు సహజంగా బీట్ వేస్తుంటారు.

సుమన్ ను చూడ్డంతోనే అసభ్యంగా ప్రవర్తించసాగారు.

తమ వెకిలిచేష్టలు ప్రదర్శించసాగారు. కారు గ్లాస్ డోర్ నుండి చూసిన సుమన్ ఒక్క క్షణం బాధపడ్డాడు. కానీ అంతలోనే సర్దుకున్నాడు.

''తన మీద వచ్చిన నెగిటివ్ పబ్లిసిటీని చూసి వాళ్ళు అలా ప్రవర్తిస్తున్నారు. వాళ్ళ

తప్పేముందిలే'' అనుకున్నాడు.

అది సుమన్ సంస్కారం.

కానీ కుమార్ మాత్రం సుమన్ రియాక్టవుతాడని లేదా హర్ట్ అవుతాడని భావించాడు.

రియాక్టవలేదు. బాధను వ్యక్తపరచలేదు.

అలాంటి సంఘటన మరొకటి జరిగింది.

ఓ రోజు కారులో వస్తుంటే కూలు పిల్లలు ఎదురొచ్చారు.

సుమన్ కు పిల్లలంటే ఎంతో ఇష్టం.

కారు స్లో చేశాడు సుమన్.

ఆ పోకిరి కుర్రాళ్ళే పిల్లలకు ఏదో చెప్పినట్టున్నారు.

ఆ పిల్లలు చిన్న చిన్న గులకరాళ్ళు అందుకుని కారువైపు విసిరారు. ఒక్క క్షణం నిర్ఘాంతపోయాడు.

గుండెలోతుల్లో నుండి పొంగుకొచ్చిన ఆవేదన. మనసు లోతుల్లో ఏదో సంఘర్షణ.

బాధగా కళ్ళు మూసుకున్నాడు సుమన్.

ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్ అంటూ తన దగ్గరికి వచ్చే చిన్నారులు తన మీద...

అయినా సుమన్ చలించలేదు. కారు ఆపాడు.

ఓపాప భయంగా సుమన్ వైపు చూసింది.

తను రాయి విసిరినందుకు కొడతాడేమోనని.

సుమన్ దగ్గరికి వెళ్ళి ఆ పాపను దగ్గరికి తీసుకున్నాడు.

ఆ పాప భయం పోయింది.

''సారీ అంకుల్ అంది'' తలొంచుకుని.

పశ్చాత్తాపం ఆ చిన్నారితో తొంగిచూసింది.

''అలా రాళ్లు విసరడం తప్పుకదమ్మా'' అనునయంగా అన్నాడు.

***

ఈ సంఘటన ఆ చిన్నారుల్లో పశ్చాత్తాపం కలిగించింది. నెక్స్ట్ డే సుమన్ వస్తుంటే – ఎక్కడ తెచ్చారో గులాబీలు కారు మీద విసిరారు.

సుమన్ ఆ  సంఘటన పట్ల ఎంతో తృప్తిని వ్యక్తం చేశాడు.

ఆ తర్వాత ఆ పోకిరి కుర్రాళ్ళు కూడా ఏమనుకున్నారో సుమన్ కారు కనిపిస్తే టాటా చెప్పేవాళ్ళు.

ఈ విషయం గూర్చి కుమార్ ప్రస్తావిస్తూ ''ముందుగా నేను ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎంతో భయపడ్డాను. కానీ సుమన్ మాత్రం ఎంతో ధైర్యంగా వుండేవారు.

నెగిటివ్ పబ్లిసిటీవల్ల కొందరు నెగిటివ్ గా ప్రవర్తించినా అది తాత్కాలికమే.

సుమన్ ను ఒక్కసారిగా చూసిన వాళ్ళెవరైనా సరే సుమన్ మీద నెగిటివ్ దృక్పథం ఏర్పరచుకోరు.

అలాంటి సంస్కారి సుమన్.

షాట్ గ్యాప్ లో కూడా ఎవరు తనని పలకరించినా చక్కగా మంచిగా మాట్లాడుతారు.

***

ఓ రోజు చెంగల్పట్టులోని సుమన్ ఫ్లాట్ కు వచ్చాడు కుమార్.

ఏదో కాలుతున్న వాసన వస్తోంది.

''ఏమిటిది...ఏదో కాలుతున్నట్టుంది? అడిగాడు కుమార్. సుమన్ అటువైపు తిరిగి వున్నాడు.

సుమన్ ఆలోచనలన్నీ గజిబిజిగా వున్నాయి.

ఎంతకాలం ఇలా బెయిల్ మీద ఉండడం?

ఏదో ఓ పరిష్కారం కావాలి.

బెయిల్ మీద వున్నా జైలులో వున్నా ఫీలింగే.

రోజూ వెళ్ళడం సంతకం పెట్టి రావడం?

''ఏదో కాలుతున్నట్టుంది? అడిగాడు కుమార్ మళ్ళీ.

''దగ్గరలో స్మశానం వుంది'' చెప్పాడు సుమన్.

కుమార్ కు అద్భుతంగా తోస్తున్నాడు సుమన్.

ఈ మనిషిలో ఎంతటి గుండె నిబ్బరం. ఇన్ని పరిస్థితులను తట్టుకుని కూడా

ఇండస్ట్రీలో నిలబడగలుగుతున్నాడు. మరో వ్యక్తి ఈ పరిస్థితుల్లో ఉంటే తట్టుకోవడం

ఇంపాజిబుల్.

కాసేపు మాట్లాడి వెళ్ళిపోయాడు కుమార్.

***

పడుకోవాలని బలమైన కోరికను నిద్రాదేవి తీర్చడం లేదు. ఆలోచనలు అతని మనసును అనుక్షణం బాధిస్తూనే నిద్రేలా పడుతుంది?

మనిషిని నిద్రనుండి దూరంచేసి శక్తి ఒక్క ఆలోచనకే వుందేమో?

***

సుమన్ కేసు తమిళనాడులో ప్రతీ మూలకూ పాకిపోయింది.

ఆంధ్రప్రదేశ్ లో కూడా  చర్చనీయాంశంగా మారింది. అభిమానుల్లో కలవరం.

తమ అభిమాన నటుడికి ఏ క్షణం ఏం జరుగుతుందో? రకరకాల రూమర్లు జాడలు విరబోసుకున్నాయి.

ఓ ప్రాక్క సుమన్ కండీషనల్ బెయిల్ మీద వుండగానే దాన్ని రద్దుచేయించడానికి ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి.

అదే జరిగితే సుమన్ తిరిగి జైలు గోడల మధ్యకు వెళ్లాల్సిందే!

***

కోర్టులో కేసు నడుస్తూనే వుంది.

సుమన్ కు ఇచ్చిన కండీషనల్ బెయిల్ ఏ క్షణంలోనైనా రద్దు కావచ్చనే వార్త కార్చిచ్చులా అంతటా వ్యాపించింది.

ముఖ్యంగా  ఇండస్ట్రీలో.

అక్కడే కౌంట్ డౌన్ స్టార్ట్ అవుతోంది.

ఈ వార్త నిర్మాతలను సహజంగానే భయపెడుతోంది.

సుమన్ తో చిత్రాలు నిర్మించాలనుకున్నవాళ్ళు భయపడే వార్త ఇది.

ఒక సమస్యను పరిష్కరించుకునే వ్యవధిలోనే మరో సమస్య...ఇలా సమస్యల పరంపర సుమన్ పై దాడిచేస్తుంటే చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో వుండిపోయాడు.

తప్పదు...తాను ఏమాత్రం అప్ ఎట్ అయినా కాన్ సన్ ట్రేషన్ దెబ్బతింటుంది.
కెమెరా ముందు తన ఫీలింగ్స్ బయటపడితే అది నిర్మాతకు దెబ్బ.

బరువైన బాధను గుండెలో దాచుకుని, అణగారుతోన్న నటనను పైకి తీసువచ్చి, నిర్మాతకు న్యాయం చేయసాగాడు.

మరో కొద్ది రోజుల్లో కండీషనల్ బెయిల్ గూర్చి జడ్జిమెంట్ వస్తుంది.

కండీషనల్ బెయిల్ రద్దవుతుందా? ఇదే హాట్ టాక్ ఆ పరిస్థితుల్లో.

***

కండీషనల్ బెయిల్ మీద తీర్పు మరునాడే. సుమన్ బెయిల్ మీద బయటకు రాగానే అరెస్టు చేసే ప్రయత్నాలు కూడా జరిగాయి.

బెయిల్ పై రిలీజైన తర్వాత ఇరవైనాలుగు గంటల్లోనే అరెస్టు చేసే ప్రయత్నం జరిగింది.

ఆ ప్రయత్నానికి అడ్డుకట్ట వేసి ఆదుకున్నారు ప్రముఖ న్యాయవాది రాంజెఠ్మలానీ.

ఇదిలా వుండగానే-

తెల్లవారితే బెయిల్ రద్దవుతుందా? కొనసాగుతుందా?? జడ్జిమెంట్ వస్తుంది.

పిల్లికి చెలగాటం - ఎలుకకు ప్రాణ సంకటం లాంటి పరిస్థితి.

ప్రతీ క్షణాన్ని టెన్షన్ తో గడుపుతున్నాడు. సెకన్ ముళ్ళు చేసే చిన్న శబ్దం కూడా భయంకరంగా వినిపిస్తోంది.

వరండాలోకి వచ్చి నిలబడ్డాడు సుమన్.

చిన్నపిల్లలు ఇద్దరు ముగ్గురు సుమన్ వైపు చూసి చేతులూపుకుంటూ వెళ్తున్నారు.

వాళ్ళని చూడగానే ఆనందం.

***

పదకొండు దాటింది.

స్లిప్పర్స్ వేసుకుని బయటకు నడిచాడు.

''ఎక్కడికి సార్!'' అడిగాడో కానిస్టేబుల్.

సుమన్ ను వాళ్ళు బాగా ట్రీట్ చేస్తారు.

''అలా బయటకు వెళదామని...'' చెప్పాడు సుమన్.

వాళ్లకు (పోలీసు స్టేషన్ లో పనిచేసే పోలీసులకు) సుమన్ ను పోలీసు బాధతోపాటు ఆశ్చర్యమూ కలుగుతుంది.

ఇంత మంచి వ్యక్తిమీద ఇలాంటి నింద ఎలా పడింది? దీన్ని ఎలా భరిస్తున్నాడు??

ఉదయం షూటింగ్ కు వెళ్తాడు. తనలో బాధను ఏమాత్రం బయటకు కనిపించనీయడు. ఎప్పుడు ఎవ్వరు పలకరించినా నవ్వుతూ మాట్లాడుతాడు.

పైకి ప్రశాంతంగా చిరునవ్వుతో కనిపించే సుమన్ లో జరిగే అంతర్ఘర్షణ అతని మనసు వరకే పరిమితం.

ప్రశాంతత వెనుక అల్లకల్లోలం.

చిరునవ్వు వెనుక విషాదహాసం వుందని ఎవరికీ తెలుసు?

***

స్మశానం దగ్గరికి వచ్చాడు సుమన్.

అప్పుడప్పుడు ఇలా వస్తాడు. స్మశానానికి వచ్చిన ప్రతిసారి సుమన్ కు అదో విధమైన భావం కాలుతోంది.

ఆ విషయాన్ని చెబుతూ సుమన్-

''స్మశాన వైరాగ్యం అని ఎందుకుంటారో ఇక్కడ గడిపితే అర్థమవుతోంది. ప్రతీ మనిషి పుడతాడు, గిడతాడు. మీరంటారు చూడండి పునరపి జననం - పునరపి మరణం...ఏమిటో పుట్టిన వక్తి మరణించడం తప్పదని తెలిసినా ఈ ఆరాటం ఎందుకో అనిపిస్తుంది. కొద్దిపాటి జీవితం కోసం ఎన్ని పాట్లు, ఎన్ని ఘోరాలు...ఎన్ని నేరాలు జరుగుతున్నాయి!''

రేపు మనం మరణిస్తే...?

ఈ భావం నా ముందుకు వస్తే..నా మనసంతా శూన్యమైనట్టు అనిపిస్తుందొక్క క్షణం. అందరూ స్మశానానికి రావడానికి భయపడతారేమోగాని నాకు ఒక్కోసారి ఇక్కడ ప్రశాంతంగా అనిపిస్తోంది.

ఇక్కడ బాధలుండవు! బాధ్యతలుండవ్!!

ఉన్నదంతా వైరాగ్యం లేదా ఉన్నదంతా శూన్యం అనిపించింది నాకా క్షణం''

అప్పటి జ్ఞాపకాలు సుమన్ లో ఓ వైపు బాధను, మరోవైపు ఆలోచనను కలిగిస్తున్నాయి.

అలా అర్ధరాత్రి పన్నెండు దాటేవరకు అక్కడే వున్నాడు.

ఒక విధమైన ట్రాన్స్ లో వుండిపోయాడు సుమన్.

అతనికి భగవద్గీత గుర్తుకొచ్చింది ఆ క్షణంలో.

***

''సార్ మీకోసం అభిమానులు వచ్చారు.''

బయటకు వచ్చాడు సుమన్.

బయట అభిమానులు వెయిట్ చేస్తున్నారు తనకోసం.

లోపలి రావడానికి బిడియపడుతున్నారు.

''లోపలి రండి'' సాదరంగా ఆహ్వానించాడు సుమన్. అందరూ లోపలి వచ్చారు.

''సార్ మీరు నేరం చేశారా? చేయనప్పుడు ఎందుకు సార్ మిమ్మల్ని అరెస్టు చేసి జైల్లో పెట్టడం?''

కలుక్కుమంది సుమన్ మనసు.

ఆ అభిమాని నొప్పించాలని అడగలేదు. తన అభిమాన నటుడిమీద పడ్డ నింద నిజం కాదని తెలుసుకోవాలనే తపనతో ఆవేశంగా అడిగేశాడు.

వాళ్ళకు టీ ఆఫర్ చేశాడు.

కాసేపు మాట్లాడి ఆనందంగా వెళ్లిపోయారు తమ అభిమాన హీరోని చూశామన్న సంతోషంతో.

***

ఎ.వి.ఎం లో షూటింగ్.

కోర్టు సీను.

'చాదస్తపుమొగుడు' చిత్రంలో కోర్టు సీను వుంది. హీరో మీద కేసు ఉంటుంది.

దాని తాలూకు షూటింగ్.

కానీ అప్పటికే-

స్టూడియో చుట్టూ పోలీసు బలగం మోహరించివుంది. ఈ విషయం షూటింగ్ లో వున్న సుమన్ కు తెలిసింది.

ఓవైపు కెమెరా స్టార్ట్ అయింది.

మరోవైపు బయట పోలీసుల మోహరింపు.

ఆ పరిస్థితుల్లో...

అది ఉద్విగ్నం నిండిన వాతావరణం.

సమయం పదిన్నర కావస్తోంది.

కోర్టు సీన్ కు సంభందించిన ఏర్పాట్లు జరుగుతూనే వున్నాయి. సుమన్ అప్పటికే లొకేషన్ కు వచ్చాడు.

కోర్టు సీన్ కు చూస్తుంటే తాను కోర్టులో వున్న క్షణాలు గుర్తొచ్చాయి. అప్పటికే బయట కోలాహలం.

షూటింగ్ తాలూకు కోలాహలం కాదు. మఫ్టీలో పొలిసు అధికారులు వచ్చారు.

స్టూడియో చుట్టూ పోలీసులు మోహరించారు.

షాట్ కు పిలుపొచ్చింది.

కుర్చీలోంచి లేచాడు సుమన్.

సీన్ కు సంభందించిన పేపర్లు చూస్తున్నాడు.

తన మూడ్ ను డైవర్ట్ కాకుండా చూసుకుంటున్నాడో ప్రక్క. క్షణమైనా సుమన్ కిచ్చిన కండీషనల్ బెయిల్ రద్దవుతుందనే వార్త అందర్నీ టెన్షన్ లో పడేసింది.

ఇక్కడ సుమన్ పరిస్థితి దారుణంగా వుంది.

జడ్జిమెంట్ ఎలా వస్తుంది.

కండీషనల్ బెయిల్ రద్దవుతుందా?

ఒక విధమైన డిప్రెషన్ లో వున్నాడు.

ఆటుపోటులను ఎదుర్కోవడానికి అతను ఫిజికల్ గా సిద్దపడే వున్నాడు.

అతని చేతుల్లో స్క్రిప్టు వుంది.

ఆలోచనలు కందిరీగల్లా అతడ్ని చుట్టుముట్టాయి.

ఒక్కసారి తల విదుల్చుకున్నాడు.

ముందు షాట్ ఓకే కావాలి.

తర్వాతే ఏ విషయమైనా? మనసులో స్థిరనిశ్చయం.

''సార్ షాట్ రెడీ''

''సార్ బయట మఫ్టీలో పోలీసులున్నట్టున్నారు.''

సీన్ పేపర్ ఒకసారి చూసుకున్నాడు.

అక్కడున్న ప్రతి ఒక్కరిలో టెన్షన్.

అప్పటి ఆ పరిస్థితి గూర్చి చెబుతూ సుమన్–

''ఆ క్షణం అందరిలోనూ టెన్షన్. నా కండీషనల్ బెయిల్ రద్దయిన మరుక్షణం నేను అరెస్టవుతాను. షూటింగ్ ఆగిపోతుంది. తిరిగి నేను జైలుగోడల మధ్య వుండాల్సి వుంటుంది...

నిజం చెప్పాలంటే నేను భయపడింది అందుక్కాదు. జైలుగోడల మధ్య మనసు రాటుదేలింది. కానీ ఈ క్షణంలో నేను అరెస్టు అయితే నా నిర్మాత పరిస్థితి ఏమిటి? మళ్ళీ ఆ జైలు మళ్ళీ ఆ వాతావరణం.

ఆ సంఘటనలు, ఆ వాతావరణం నా కళ్ళముందు మెదిలింది.

అందరూ నా వైపు చూస్తున్నారు. బయట పరిస్థితి చూస్తే పోలీసులు.

అప్పుడు నేను ఒకటే నిర్ణయం తీసుకున్నాను.

జడ్జిమెంట్ వచ్చేలోగా నేను ఎంతవరకు నటించగలనో అంతవరకూ నటించాలి.

ఎన్ని షాట్స్ చేయగలిగితే అంత బెటర్.

చివరిసారిగా మేకప్ సరిచూసుకుని కెమెరా ముందు నిలబడ్డాను. డైరెక్టర్, కెమెరామెన్ నావైపు చూస్తున్నారు.

వాళ్ళ చూపుల్లో ఆశ్చర్యం!

నేను ఈ పరిస్థితుల్లో యాక్ట్ చేయగలనా? కెమెరా స్టార్ట్ అయింది.

మనసులో భావాలను బయటకు రానీయకుండా నటుడిగా నన్ను నేను బ్యాలెన్స్ చేసుకున్నాను.

నటనలో లీనమయ్యాను.

'కట్' అనేవరకూ నేనేమీ ఆలోచించలేదు.

''షాట్ ఓకే సార్'' డైరెక్టర్ చెప్పారు. అప్పటికే పన్నెండు దాటింది.

నాకు ఓవైపు ఆకలిగా వుంది. మరోవైపు టెన్షన్ గా వుంది.

ఇన్ని ఆలోచనలు వున్న నేను మాత్రం కెమెరా ముందు యాక్ట్ చేస్తూనే వున్నాను.

ఆ రోజు తలచుకుంటే ఇప్పటికే ఆశ్చర్యమేస్తుంది.

***

పన్నెండు నలభై ఐదు

మరో కాసేపట్లోలంచ్ బ్రేక్. అప్పట్టికి రెండు మూడు షాట్లు తీశారు.

"సర్ కాఫీ".

"వద్దు" చెప్పబోయాడు సుమన్.

అప్పుడే వచ్చింది మెసేజ్.

సుమన్ కండీషనల్ బెయిల్ కంటిన్యూ అవ్వచ్చని.అంతే...

ఒక్కసారిగా ముప్పిరిగొన్న ఆనందం.

సుమన్ తిరిగి కోర్టు తీర్పు వచ్చేవరకు జైలుగోడలు మధ్య వుండవలిసిన పనిలేదు.

ఆనందం.... చప్పట్లు.... కేరింతలు....

ఆ స్పాట్ చిన్నపిల్లల  ఎక్స్ కర్షన్లా మారింది ఆ కాసేపు.

******

అందరిలోనూ సంతోషం.

అప్పటివరకు ఉన్న  ఉద్విగ్నం ఆందోళన .ఆ క్షణమే ఆనందమైంది. సుమన్ మనుసులో సంతోషం.

ఇది తాత్కాలిక విజయం.

తన నిర్దోషిత్వానికి తొలి సంకేతం.

ఆ ఆనందాన్ని అందరు సెలెబ్రేట్ చేశుకున్నారు. నిర్మాతలు ఊపిరి పీల్చుకున్నారు.

నిర్మాతలకు అంతకన్నా సంతోషం ఏముంటుంది?

నిర్మాతలు సుమన్ మీద పెట్టుకున్న నమ్మకం ఒమ్ముచేయలేదు.
సుమన్ తో సినిమాలు తీయవచ్చు.
సుమన్  తల్లిగారు ఈ విషయాన్ని తెలుసుకున్నారు.
బాబా ముందు మోకరిల్లింది.
కొన్ని సమయాల్లో మౌనం సంభాషిస్తుంది.
"బాబా నా బిడ్డను చల్లగా చూడు. నా ఆయుష్షును పోసుకొని వాడు నూరేళ్లు బ్రతికేలా చూడు. నిర్దోషిగా నా కొడుకు తిరిగి ఇంటికి రావాలి. వాడే నేరం చేయలేదు అని ఈ తల్లికి తెలుసు బాబా! కానీ ఈ లోకానికి తెలియాలి,"

* * *

కండీషనల్ బెయిల్ రద్దు కాలేదు. ఇది మొదటి విజయమే ...ఆయినా తాత్కాలికమే.
కోర్టు సుమన్ను నిర్దోషిగా వదిలిపేయాలి. అప్పటివరకూ...

***

వర్తమానం భవిషత్తును స్వాగతిస్తూ, గతంలోకి వెళ్తుంది. భవిషత్తు వర్తమానమవుతుంది. గడిచిన గతం తాలూకు అనుభూతులు మధురమైతే ఒక జీవిత కాలం మిగిలిపోతాయి.
తాత్కాలికంగా బెయిల్ పై ఉన్న  సుమన్, తుది తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు.
షూటింగ్స్ వెళ్తూనే వున్నాడు.
ప్రేమసామ్రాట్, ధర్మపత్ని, శ్రీమతి కానుక చిత్రాలు షూటింగ్స్  జరుగుతున్నాయి.
ఈ చిత్రాలు కాన్సంట్రేషన్ తో చేయసాగాడు. ఓ వైపు అధికారికంగా చర్చలు జరుగుతూనే ఉన్నాయి.
సుమన్ కేసు ఓ విధంగా చెప్పాలంటే సవాల్ లాంటిది.
ఏంచేయాలి? ఏం చేస్తే బావుంటుంది?? కేసు ప్రూవ్ అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయనేది బహిరంగ  రహస్యం. హోమ్ డిపార్ట్మెంట్ కానీయండి, న్యాయ సంబంధమైన  శాఖ కానీయండి, ఏంచేయాలా? అనే తర్జనభర్జనలు చేస్తున్నారు.
సుమన్ ఓ వైపు నటిస్తూనే వీటిగూర్చి తెలుసుకున్నాడు.

రోజుకోరకంగా వార్తలు రాసాగాయి.

షూటింగ్ నుండి రాగానే వీటికి సంబందించిన సమాచారం తెల్సుకుంటుండేవాడు సుమన్.

షూటింగ్లో ఉన్నప్పుడు కూడా దాని గూర్చే ఆలోచించేవాడ్ని, షూటింగ్ నుండి తిరిగి ఇంటికి రాగానే ఏం వార్త వినవల్సివస్తుందో? అది నెగిటివ్ గా ఉంటుందో, పాజిటివ్ గా ఉంటుందో  అనే ఆలోచనలు నిరంతరం  చుట్టుముట్టేవి.

షూటింగ్ లో ఆర్టిస్టులు, అభిమానులు నన్ను చిత్రంగా చూసేవారు.

అసలు ఈ మనిషి టెన్షన్ ఫీలవుతున్నాడా? అని అనుకునేవారు.

సాధ్యమైనంత వరుకూ నా ఫీలింగును బయటకు  వ్యక్తపరచేవాడ్ని కాదు.

ఇంటికి రాగానే తెలుసుకునేవాడిని ఆ రోజు ఏం జరిగిందోనని.

లాయర్లు కూడా అప్పుడప్పుడు వచ్చేవారు. ఒకటి మాత్రం నిజం. నిద్రలో కూడా ఇదే ఆలోచించేవాడ్ని. ఒకవేళ తీర్పు నాకు నెగటివ్ గ వస్తే...?

'రాదు' అనే స్థిరమైన నమ్మకం. నేరం చేయలేదు అని నాకు తెలుసు.

షూటింగ్లో నా అభిమానులు, కోఆర్టిస్టులను చూసినప్పుడల్లా వేయి ఏనుగుల బలం వచ్చేది.

కానీ ఇది శాశ్వతమవుతుందా?

ఇలాంటి సంఘర్షణలో ఉండేవాడిని.

స్నానం చేయగాఎం ఆలా ఆలోచిస్తూ ఉండేవాడిని. ఎక్కడికి వెళ్లాలని అనిపించేది కాదు,

నేను నటించిన చిత్రాల కాస్సెట్స్ చూస్తునో, అభిమానులు అభిమానంతో రాసిన ఉత్తరాలు చదువుతూనో ఉండేవాడిని. అది ఆశ నిరాశల మధ్య ఊగిసలాట.

***

క్షణాలు నిమిషాలై, నిమిషాలు గంటలై, గంటలు రోజులై...

కాలగర్భంలో నెలలు...సంవత్సరాలు , కరిగిపోతూనే వుంటాయి మంచి-చెడును , జయాపజయాలను తనలో ఇముడ్చుకుని.

డిసెంబర్, 1988

సుమన్ జీవితమనే డైరీలోని మూడే పేజీలు విషాదాక్షారాలతో నిండిపోయి నాలుగో పేజీకి చేరుకున్నాయి.

మూడు సంవత్సరాలు గడిచాయి.

కాలచక్రం ఎంత వేగంగా తిరిగినా దాని తాలూకు రాపిడి భయంకరంగా సుమన్ మనసులో విషాదమనే గాయమై బాధిస్తూనే వుంది.

మే 1985 లో ప్రారంభమైన విషాదం మూడు సంవత్సరాలకు పైగా వెన్నంటి వుంది.

ఇది మామూలు విషయం కాదు.

మామూలుగా అయితే ఏ మనిషి తట్టుకోలేడు. అందులో ఒక ఆర్టిస్టు?

తన బాధలతో, కష్టాలతో, కన్నీళ్ళతో ప్రమేయం లేకుండా కెమెరా ముందు నటించాలి.

అలా చేయడం చాలా కష్టమైన పని. కేవలం శరీర కదలికలతో నటించలేము.

మనసును కంట్రోలులో ఉంచుకుని చేయాల్సిన ప్రక్రియ నటన/

ఆమెన్ దాన్ని సాధించాడు. కేవలం అదృష్టంతో కాదు. అచెంచల ఆత్మవిశ్వాసంతో, గుండె నిబ్బరంతో.

''దాదాపు రెండువేల అయిదువందల కేసుల్లో, ఇలాంటి సెక్షన్ల కింద బుక్ అయి బెయిల్ ఆర్డర్ పొందిన వ్యక్తిగానీ, నిర్దోషిగా బయటకొచ్చిన వ్యక్తిగానీ సుమన్ ఒక్కరే బహుశా మొదటి వ్యక్తి మాత్రమే కాదు, చివరి వ్యక్తికూడా నేనే కావచ్చు'' అన్నారు సుమన్

***

సినిమా ఇండస్ట్రీలో ఈ విషయం చర్చనీయాంశమైంది. మూడు సంవత్సరాలు గడిచాయి. ఈ కేసు ఏమవుతుంది? సుమన్ భవిషత్తు ఏమిటి?

సుమన్ నిర్మాతలు సేఫ్ గా వుంటారా? సుమన్ తిరిగి ఇండస్ట్రీలో నిలబడగలదా?

తీర్పు అనుకూలంగా వుంటుందా? ప్రతికూలంగా వుంటుందా?

ఇలాంటి చర్చలు ఇండస్ట్రీలో ప్రారంభమయయ్యాయి. ఫ్రాంక్ గా చెప్పాలంటే ఆ

పరిస్థితిలో సుమన్ ఒంటరిగా పోరాడారు.

సుమన్ మీద వచ్చే తీర్పు ఇండస్ట్రీలో ఓ సంచలనం అవుతుంది. తీర్పు అనుకూలమైనా, ప్రతికూలమైనా !

ఓ ప్రక్క ఇండస్ట్రీ అంత ఆసక్తిగా తీర్పుకోసం ఎదురుచూస్తుంది.

ఓ ఆర్టిస్ట్ లైఫ్ జడ్జిమెంట్ మీద ఆధారపడివుండ సమయంలో.

లక్షలాది అభిమానులను సంపాదించకున్న ఆర్టిస్టు ఇండస్ట్రీలో నిలబడతాడా లేదా?

అన్నది హాట్ న్యూస్.

సరిగ్గా ఆ పరిస్థితిలోనే....

చట్టపు అట్టడుగున పొరల్లో నిక్షిప్తమై వున్న నిజం విస్ఫోటమై బయటకు రావడానికి సమాయత్తమవుతోంది.

నిద్రలేమితో గడిపిన సుమన్ కు తెలియదు అప్పటివరకు....

తన నిర్దోషిత్వం చరిత్ర పుటల్లో నిలిచిపోవడానికి సంసిద్ధమవుతుందని...

డిసెంబర్ నెల 1988.

మూడున్నర సంవత్సరాల అంతర్గర్షణల నేపథ్యంలో ఓ పొరపాటు తన తప్పు సరిదిద్దుకోవాలనుకుంటుంది.

మధ్యాహ్నం రెండున్నర,ఆరోజు షూటింగ్ లేదు,మెసెంజర్ వచ్చి చెప్పాడు.

మూడు గంటలకు కోర్టులో హాజరు కావాలి. ఇది ఫైనల్ జడ్జిమెంటో, కాదో తెలియాదు సుమన్ కు.

సైదాపేట కోర్టుకు రెండున్నరకు బయల్దేరాడు. కోర్టుకు వెళ్లేసరికి మూడయింది.

దాదాపు మూడున్నర సంవత్సరాల క్రితం ఏ కోర్టులో హాజరుపరిచారో అదే కోర్టులో వున్నారు సుమన్.

సమయం మూడున్నర అవుతోంది. ఓ బోను వుంది. ''మీరు ఆ బోనులో నిలుచోండి'' చెప్పాడు మేజిస్ట్రేట్.

బోనులోకి వచ్చి నిలబడ్డాడు సుమన్

ఓ అమ్మాయివచ్చి మరో బోనులో నిలబడింది. సుమన్ ఆ అమ్మాయివైపు

చూసాడు. ఆ అమ్మాయిని ఇంతక్రితం ఎక్కడా చూడలేదు. ఇదంతా ఎందుకో అర్ధంకాలేదు.

''చూడమ్మాయి, నువ్వు ఇతడ్ని ఎక్కడైనా చూసావా అడిగాడు మేజిస్ట్రేట్ ఆ అమ్మాయిని.

ఆ అమ్మాయి సుమన్ వైపు చూసి చెప్పింది. ''ఇతడ్ని నేను ఎక్కడా చూడలేదు.''

"ఇతనిమీద కంప్లయింట్ ఇచ్చావుగా? మేజిస్ట్రేట్ అడిగారు ఆ అమ్మాయి తల అడ్డంగా తిప్పి అంది.''నేను కంప్లయింట్ ఇచ్చిన మాట నిజమే కానీ, ఇతనిమీద కాదు. నా కంప్లయింట్ కు ఇతనికి ఏమి సంబంధం లేదు.''

మేజిస్ట్రేట్ ఒక్క క్షణం స్తబ్దుగా ఉండిపోయారు. సుమన్ కు అర్ధమవుతోంది.

''ఇక నువ్వెళ్లొచ్చు '' మేజిస్ట్రేట్ అన్నాడు.

ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.

తనమీద కంప్లైంట్ ఎవరెందుకిచ్చారో అర్థంకాలేదు సుమన్ కు.

ఆ అమ్మాయి నిజాయితీగా చెప్పినందుకు మనసులోనే అభినందించాడు.

ఇక్కడ ఓ వ్యవస్థ తాలూకు అవస్థ కనిపిస్తుంది. నిజాయితీకి ----సాక్ష్యానికి మధ్య బలమైన వారధి కనిపిస్తుంది.

మరో అమ్మాయిని బోనులోకి పిలిచారు.

"ఇతను మీకు తెలుసా? మేజిస్ట్రేట్ ప్రశ్నకు ఆ అమ్మాయి సుమన్ వైపు చూసింది.

"ఇతను మీకు తెలుసా? మరోసారి అడిగాడు మేజిస్ట్రేట్ "తెలుసు సర్" ఉత్సాహంగా చెప్పింది అమ్మాయి.

"ఎలా తెలుసు?"

"సినిమా యాక్టర్  సుమన్ గారు కదండీ. అయన తెలియకపోవటమేమిటి? ఆ అమ్మాయి సిన్సియర్ గా, అభిమానంగా  చెప్పింది.

"ఆలా కాదు, నువ్వు  ఇతనిమీద కంప్లైంట్ ఇచ్చావా?

"నేను కంప్లైంట్ ఇచ్చింది వేరే వ్యక్తి మీద. ఇతనిమీద కాదు" చెప్పిందా అమ్మాయి.

అక్కడ క్షణాలు భారంగా గడుస్తున్నాయి.
ప్రతిక్షణం ఉద్విగ్న భరితం ప్రతి నిమిషం ఆందోళన.
ఎప్పుడే క్షణం ఎం జరుగుతుందో... ఇక్కడ సుమన్ లో అంతర్మథనం.

***

సుమన్ కోర్టుకు వెళ్ళాడని తెలిసింది.
సుమన్ కోర్టుకు వెళ్ళే ప్రతిసారి ఆ తల్లి దేవుడ్ని ప్రార్థిస్తోంది. సుమన్ ను విడుదల చేయాలని కాదు. సుమన్ నిర్దోషిత్వం రుజువవ్వాలని, తల్లికి తెలుసు కొడుకు నిజాయితీ, కొడుకు మనసు, అందుకే నిజాయితీ గెలుపొందాలి.
ఎప్పటికప్పుడు సుమన్ గూర్చి తెలుసుకుంటేనే వుంది సుమన్ తల్లిగారు.
ఇది ఒక్కరోజు బాధకాదు.
మూడున్నర సంవత్సరాల విషాదం.
ప్రతిక్షణం గతం పై విషాదం పేరుకుపోతోంది. ఆ విషాదాన్ని తొలగించి కొడుకు భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకునే ప్రయత్నం జరుగుతుందక్కడ.
ఈ మూడున్నర సంవత్సరాలలో శారీరకంగా, మానసికంగా చాలా కృంగిపోయిందావిడ.
అది సహజం.

***

చేయని నేరానికి కొడుకు మానసికంగా శిక్షను అనుభవిస్తుంటే ఏ తల్లి మనసు తల్లడిల్లకుండా ఉండగలదు?
ఓ ప్రక్క అధికార నిధులు నిర్వహిస్తూనే కొడుకు గూర్చి ఆలోచిస్తుంది ఆ తల్లి.
ఎప్పుడికప్పుడు ఫోన్ చేసి తెలుసుకుంటూనే వుంది.

***

చివరి సాక్షిగా మరో అమ్మయిని పిలిచారు. ఆ అమ్మాయి వచ్చి కోర్టుబోనుఎక్కింది.
"నీకు ఈ వ్యక్తి తెలుసా? మేజిస్ట్రేట్ ఆ అమ్మాయిని అడిగారు.
ఆ అమ్మాయి సుమని వైపు చూసింది. మేజిస్ట్రేట్ కూడా క్యూరియాసిటీ . "ఈ అమ్మాయి ఎం చెబుతుందా అని?" ఆ అమ్మాయి నోరు విప్పింది.

నిజానికి అబద్ధానికి మధ్య వూగిసలాట .

ఆ అమ్మాయి చెప్పబోయే సాక్ష్యం మీద తన నిజాయితీ ఆధారపడి వుందా?

ఇదంతా సుమన్ ఉహించనిదే. .

అప్పుడు ఆ అమ్మాయి నోరు విప్పింది సుమన్ వైపు చూసి.

"అతడెవరో నాకు తెలియదు."

"మరి మీరిచ్చిన కంప్లైంట్."

"నేను ఇచ్చింది ఇతని  మీద కాదు."

"అతనెవరో మీకు తెలియదా."

"సినిమా నటుడిగా తెలుసు. అంతవరకే? అంతకుమించి తెలియదు.

సుమన్ వాళ్ళిద్దరి మాటలు వింటున్నాడు.

ఒక విధమైన భావం మనసులో కదలాడింది.

ఆ మూడో అమ్మాయి చాలా స్పష్టంగా చెప్పింది.

''నేను రిపోర్టు చేసింది ఇతని మీద కాదని.''

మిగితా అమ్మాయిల్లా ఈ అమ్మాయి కూడా సుమన్ కు తమ కంప్లయింట్ కు సంబంధం  లేదని చెప్పారు.

ఒక నిజం బ్రతకడానికి ఇంతకంటే మంచి సాక్ష్యం ఏముంటుంది?

సుమన్ కోర్టుకు వెళ్ళాడని ఇండస్ట్రీలో స్ప్రెడ్ అయింది. ఇది ఫైనల్ కావచ్చు.

అసలు సుమన్ బయటపడతారా? లేదా?

ఇండస్ట్రీలో ఈ వార్త చర్చనీయాంశమైంది.

కొంతమంది ఊహాగానాలు చేస్తున్నారు.

మరికొంతమంది తర్జనభర్జనలు చేస్తున్నారు.

ఏ తీర్పు వస్తే ఎలా ప్రొసీడ్ అవ్వాలో ఆలోచిస్తున్నట్లుగా వుంది.

సుమన్ నిర్దోషి అని నమ్మినవాళ్ళు కూడా వున్నారు.

***

అప్పటికే  రాష్ట్ర వ్యాప్తంగా కాదు దేశంలో  కూడా ఈ వార్త సంచలనమైంది ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్  .

అప్పటికే సుమన్ ఒక నటుడిగా ఎస్టాబ్లిష్ అయ్యారు. హిట్ చిత్రాల హీరోగా ఓ గుర్తింపు వుంది.

అలాంటి హీరో కేసు సాధారణంగా  సంచలనమవుతోంది

తమిళనాడులో కేసు జరగడం, తమిళ సినిమాల్లో కూడా సుమన్ నటించడంవల్ల మద్రాసు లో ఎక్కడ విన్నా ఇదే వార్త.

అంతేకాదు చిత్రసీమలో ఒక హీరో మీద ఇలాంటి కేసు రావడం జరుగలేదు.

సుమన్ కిది మొదటి కేసు. బహుశా చివరిది కూడా కావచ్చు.

అలాగే రికార్డు బ్రేక్ గా నిర్దోషిగా బయటపడ్డారు.

ఓ వైపు ఇండస్ట్రీ.

మరోవైపు అభిమానులు.

అభిమానుల్లో ఆత్రుత.

తమ హీరో  నిర్దోషిగా బయటకు రావాలి.

తమ అభిమాన హీరో నిర్దోషి అని రొమ్ము విరుచుకొని చెప్పాలి.

అభిమాన సంఘాలు, అభిమానులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

కనిపించిన ప్రతి దేవుడికి  విన్నవించుకుంటున్నారు.

ఉత్తరాల్లో అభిమానాన్ని కురిపిస్తూనే వున్నారు.

అభిమానులందరూ తమ కుటుంబం లోని సభ్యుడికి ఏదో జరిగినట్లు గా ఫీల్ అయ్యారు.

(ఇటీవల ఈ రియల్ సీరియల్ కు  సంబంధించి సుమన్ గారితో మాట్లాడుతున్నప్పుడు కొంతమంది అభిమానులు వచ్చారు.మాటల సందర్భంలో వాళ్ళు ఆంధ్రభూమిలో వస్తున్న సుమన్ ఫ్లాష్ బ్యాక్ గూర్చి ప్రస్తావిస్తూ "సర్ మీరు రాస్తున్న సీరియల్ చదువుతుంటే  మా కళ్ళు చెమ్మగిల్లాయి. మీరు మా గూర్చి కూడా రాయండి సర్. అచ్చులో చూసుకోవడానికి కాదు. అభిమానులు సుమన్ గారి కోసం

ఎంత తహతహలాడారో అందరికి తెలియాలి సర్.
సుమన్ గారి కేసు కోర్టులో నడుస్తున్నంతసేపు మేము ఎంతో టెన్షన్ గా ఫీల్ అయ్యాం.
సుమన్ గారు బెయిల్ మీద బయటకు వచ్చారని తెలిసినప్పుడు మేము సంతోషంతో పండుగ చేసుకున్నాం.
ఆ రోజు మా ఇంట్లో సేమియా పాయసం చేయించాను) అన్నారు.
మల్లికార్జునరావు అనే అభిమాని. (ఆరోజు సుమన్ షూటింగ్ చూడ్డానికి విజయవాడ, వైజాగ్ తదితర ప్రాంతాలనుండి ఆభిమాలులు వచ్చారు.
చాలామంది ఉండడంవల్ల పేర్లు ప్రస్తావించలేకపోతున్నాను) .
మరికొంతమంది అభిమానులు మాట్లాడుతూ మేము స్వీట్స్ కొని అందరికి పంచిపెట్టాం.
ఇంటింటికి తిరిగి 'మా సుమన్ నిర్దోషి' అందుకే బెయిల్ వచ్చింది. అన్నాడు కళ్ళల్లో నీళ్లు సుడులు తిరుగుతుండగా.
ఇంతమంది అభిమానాన్ని పొందిన సుమన్ నిజంగా అదృష్టవంతుడనిపించిందా క్షణం.
ఇంకా చాలామంది అభిమానులు సుమన్ పై తనుకున్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ సుమన్ అరెస్టు అయినప్పుడు తిరిగి బెయిల్ మీద బయటకొచ్చినప్పుడు ఎలా రియాక్ట్ అయింది చెప్పారు.
వీలు వెంబడి అవి రాయడానికి ప్రయత్నిస్తాను.

***

జడ్జి సాభిప్రాయంగా సుమన్ వంక చూశారు.
"మీరు కూర్చోండి" అన్నారు జడ్జి.
కూర్చున్నాడు సుమన్.
ఆ క్షణం సుమన్ కి తెలియదు.
తన నిజాయితీ, నిందారోపణలను ఛేదించి బయటకువచ్చిందని.
తను నిర్దోషి అనే నగ్నసత్యం మరోసారి బయటకు రావడానికి సమాయత్తమవుతుందని.

జడ్జి గొంతు సవరించుకున్నాడు.

జడ్జి తన జడ్జిమెంట్ వినిపించబోతున్నారు.

నిజాయితీకి పురస్కారం లభించబోతుంది.

మూడున్నర సంవత్సరాల క్రితం ఏ కోర్టులో తనను నిందితునిగా నిలబెట్టారో ...

ఇప్పుడు అదే కోర్టులో సుమన్ పై తుది తీర్పు రాబోతుంది.

ఎక్కడ నేరారోపణ చేయబడిందో....

ఏ న్యాయస్థాన ప్రాంగణంలో కేసు ఫైల్ అయిందో ....

అక్కడే తనపై నేరారోపణ రుజువు కాలేదని కాసేపట్లో తెలియబోతుంది,

దేవాలయం లాంటి న్యాయస్థానం తీర్పు చెప్పబోతోంది.

న్యాయమూర్తి తీర్పు చదవడానికి ఉద్యుక్తులయ్యారు.

న్యాయమూర్తి తన తీర్పును వినిపించబోతున్నాడు..

ఒక ఆర్టిస్ట్ లైఫ్ న్యాయమూర్తి చెప్పే తీర్పు మీద ఆధారపడి వుంది.

"సాక్షుల సాక్ష్యం ప్రకారం, కంప్లైంట్ ఇచ్చిన అమ్మాయిలకు , మీకు ఏ సంబంధంలేదని తెలిసింది. రాంగ్ ఐడెంటిఫికేషన్ గా భావిస్తూ,పోలీసులు జరిపిన ఇన్వెస్టిగేషన్ కు, మీకు ఏ సంబంధంలేదని కంప్లైంట్ ఇచ్చిన అమ్మాయిలు కూడా తమ ఫిర్యాదుకు సంబంధంలేదని, తాము కంప్లయింట్ ఇచ్చింది మీమీద కాదని తెలియజేసారు కాబట్టి ఈ కేసును ఇక్కడితో క్లోజ్ చేస్తున్నాం.

అంటే పోలిసు శాఖ ఇక సుమన్ మీద ఎటూవంటి చర్య తీసుకోరు.

తీసుకోలేదు కూడా.

సుమన్ నిర్దోషి!!

సుమన్ నిర్దోషి!!

సుమన్ నిర్దోషి!!

***

ఒక నక్షత్రం అంబరాన చుక్కలా నిలిచినట్టు...

ఒక అవ్యక్తానుభూతి తన స్పర్శతో మనసుకు పులకరింపజేసినట్టు...

ఆనందం అంబరమై అనుభూతి ఆర్ణవమై
గుండె గొంతులోనుంచి ఒక స్వేచ్ఛ గీతం బయటకొచ్చింది.
'మీరు నిర్దోషి' అన్న న్యాయమూర్తి మాటలు చెవుల్లో మార్మోగి మనసును పులకరింపజేస్తోంది.

***

ఆ కాలనీలో అందరికి స్వీట్స్ పంచారు సుమన్ తల్లిగారు.
'నా బిడ్డ నిర్దోషి... నా బంగారు కొండా ఏ తప్పూ చేయలేదు. 'ఆనందంతో ఆ తల్లి కన్నీటి పర్యంతమైంది.
ఇన్ని సంవత్సరాల మనోవేదన 'సుమన్ నిర్దోషి' అనే తీర్పుతో మంచులా కరిగిపోయింది.
అక్కడ కన్నీళ్లు ఆనందబాష్పాలయ్యాయి.
మనోవేదన మటుమాయమైంది.
ఆమె మాతృహృదయం నిండా అవ్యక్తానురాగమే. అవ్యాజమైన ఆమె ప్రేమకు అడ్డుకట్ట వేయగలమా?

***

సుమన్ అభిమానులకు అప్పుడే ఆ వార్త తెలిసింది. సాయంకాలం అన్ని తమిళ పత్రికలూ సుమన్ నిర్దోషి  అన్న విషయాన్ని ప్రచురించాయి.
ఆనాటి లేటెస్ట్ న్యూస్ అది.
ఆనందంతో రంగులు చల్లుకున్నారు.
నృత్యాలు చేశారు.... సుమన్ నిర్దోషి.... అంటూ ఒకరికొకరు చెప్పుకున్నారు.
ఆంధ్రప్రదేశ్ లో అయితే సుమన్ అభిమాన సంఘాలలో చెప్పలేని కోలాహలం.
అదేదో పర్వదినం అయినట్టుగా ఉత్సాహంగా వున్నారు. సుమన్ ఫోటోలు వెలిసాయి.
అన్ని ప్రత్రికల్లో వార్తలు వచ్చాయి. ఇండస్ట్రీలో హడావుడి మొదలైంది. సినిమా రంగానికి సంబంధించినవాళ్లు ఒక్కరొక్కరు వచ్చి సుమన్ కు అభినందిస్తున్నారు.
ఫోన్ కాల్స్.... అభినందలతో టెలీగ్రాఫ్స్.

***

సుమన్ ఆనందాన్ని దాచుకోలేకపోతున్నాడు.
అసంకల్పితంగా అతని కళ్ళు కన్నీళ్లు వర్షిస్తున్నాయి.
తను నిర్దోషి...తనే నేరం చేయలేదు.
తనిప్పుడు స్వేచ్ఛ విహంగం. మళ్ళీ తను నటుడిగా నిలబడతాడు.
అభిమానుల అభిమానం...ఇండస్ట్రీ సాన్నిహిత్యం ఓహ్...మళ్ళీ తను ఓ నాచగిగా పునర్జన్మ నెత్తబోతున్నాడు. ఇక తననే శక్తి  ఏమీ చేయలేదు.

ఆనాటి ఆ పరిస్థితి గుర్చి చెబుతూ సుమన్.

''నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేనండి. ఇన్ని సంవత్సరాలుగా ప్రతిరోజు ప్రతి క్షణం నా నిర్దోషిత్వం నిరూపించుకోవడానికి తపించిపోయాను.
నటుడిగా నా అభిమానుల గుండెల్లో ఒదిగిపోవడానికి తపించాను. నేను మళ్ళీ కెమెరా ముందు నిలబడాలి. అనుకోకుండా అరెస్టు అయ్యాను. ఆ క్షణం నుండి ఈరోజువరకు ఈ క్షణంవరకు నరకయాతన అనుభవించాను.
విశాల ప్రపంచంలో వున్న స్వేచ్ఛ లేదు.
ఇరుకుగోడల మధ్య ఇనుప ఊచల మధ్య మనశాంతి లేకుండా గడిపాను.
నేలమీద పడుకున్నాను. మాములు తిండి తిన్నాను. ఓ ఖైదీలా  జైలుగోడల మధ్య అనుభూతులు, ఆనందాలు చంపుకొని 'అమ్మ'కు దూరంగా వున్నాను.
బెయిల్ మీద బయటకొచ్చాక కూడా నాకు స్వేచ్ఛలేదు.
స్వేచ్ఛంటే మానసికమైన స్వేచ్ఛను.
కానీ నేనిప్పుడు నిర్దోషి అనే భావం ఈ రోజు ఆ గదిలో ఒంటరిగా కూర్చున్నా నేను మనుసులో ఎన్నో సార్లు అనుకున్నాను.
నా కళ్ళు మసకబారాయ క్షణం. అమ్మతో గంటలపాటు ఫోన్లో మాట్లాడాను.
అప్పటి ఆనందం వర్ణించలేనండి.
ఆ భావం నా మనుసులో ఇంకా పదిలంగానే వుంది" అన్నారు.
ఉద్వేగభరితంగా.

***

సుమన్ నిర్దోషి,
న్యాయస్థానం విశ్వసించింది.
సుమన్ నిర్దోషి.
లక్షలాది అభిమానుల నమ్మకం నిజమైంది.
సుమన్ నిర్దోషి.
ఆరు నెలలుగా ఆంధ్రభూమి ద్వారా అక్షరాలతో లక్షలాది పాఠకులను చేరుకున్న సుమన్ ఫ్లాష్ బాక్ ఈ రోజు ప్రతీ పాఠకుడిని ఆలోచింపజేస్తోంది.

ఒక నిజానికి- ఒక అబద్దానికి, అపార్థానికి అడ్డుగావున్న సన్నని రేఖ చెదిరిపోయింది కానీ ఆ సన్నని రేఖకు అవతల వున్న నిజం బయటకు రావడానికి పట్టిన కాలం మూడున్నర సంవత్సరరాలు.

ఎన్ని నెలలు, ఎన్ని వందల రోజులు...ఎన్ని వేల గంటలు, లక్షల క్షణాలు...

ప్రతీ క్షణం తన గుండె గదిలో ప్రతిధ్వనిస్తుంటే ఆ ప్రతిధ్వనిలో, శబ్దంతో అతలాకుతలమైపోతుంటే, మౌనంగా భరించాడు- అనుభవించాడు సుమన్.

ఇది నిజాయితీని నిరూపించుకునే ప్రయత్నానికి నాంది .

సుమన్ జైలుకు వెళ్ళాడు-నిర్దోషిగా బయటకు వచ్చాడు,

ఈ రెంటి మధ్య సుమన్ అనుభవించిన మానసిక వ్యధ అక్షరాలకతీతమైనది.

గ్లామర్ ప్రపంచంలో బ్రతికిన వక్తి, చేయని నేరానికి నిందితుడిగా, అనుమానితుడిగా నిలబడవలసి రావడం ఎంత దురదృష్టకరం?

ఎట్టకేలకు సుమన్ నిర్దోషిగా బయటకు వచ్చాడు.

ఈ సీరియల్ తాలూకు ఇరవై రెండవ చాప్టర్(సుమన్ నిర్దోషిగా విడుదలైన భాగం) ఇచ్చాక సుమన్ ని కలవడం జరిగింది.

''మీరు నిర్దోషిగా బయటకు రావడానికి ముందు మీరనుభవించిన మానసిక సంఘర్షణను జరిగిన సంఘటనలను పాఠకులకు అందిస్తూ వచ్చాం... మిమ్మల్ని మీరేమిటో పాఠకులు, అభిమానులు మరింతగా అర్థంచేసుకొని దగ్గరయ్యారు. ఇప్పుడే మీరు నిర్దోషిగా విడుదలైన చాప్టర్ ఎడిటర్ గారికిచ్చి వస్తున్నానని చెప్పినప్పుడు...

అప్పుడు...

అప్పుడు చాలా ఉద్వేగంగా కనిపించారు సుమన్. మనసు పొరల్లో, నరనరాల్లో ఉద్వేగం స్పష్టంగా కనిపిస్తోంది.

''ఆంధ్రభూమి ద్వారా నేను మరి కొంత మంది అభిమానులను సంపాదించుకున్నాను'' సిన్సియర్ గా చెప్పారు సుమన్.

లక్షలాది పాఠకుల ప్రతిస్పందన అందుకున్న మీ(ఈ) సీరియల్ మీద మీ ప్రతిస్పందన ఏమిటని అడిగినప్పుడు...

అప్పుడు రాత్రి ఎనిమిది దాటింది.

అప్పుడే షూటింగ్ నుండి వచ్చారు. చాలా అలసటగా వున్నారు. కానీ అలా కనిపించలేదు.

ఆ గదిలో నేను, సుమన్ గారే వున్నాం.

''ముందుగా రాజు (ఎడిటర్) గారు, నా ఫ్లాష్ బాక్ ను సీరియల్ గా పాఠకులకు అందిస్తానన్నప్పుడు ఆశ్చర్యపోయాను. ఇంత కాలం జరిగాక, రీడర్స్ రిసీవ్ చేసుకుంటారానని... ఆ తరువాత మీరు సీరియల్ రాయడం ద్వారా, నేను మానసిక సంఘర్షణ పాఠకులకు, అభిమానులకు చెప్పడం ద్వారా, నిజానిజాలేమిటో తెలుస్తాయన్నారు...యస్...మీరన్నది నిజమే అయింది.

మొదటి రెండు మూడు వారాలు మామూలుగా గడిచాయి. ఇప్పుడు గతం చెప్పడం బావుంటుందానని? కొందరు ఆప్తులు అడిగారు.

అయితే చిత్రంగా నాలుగోవారం నుండి మొదలైంది పాఠకుల నుండి అభిమానులనుండి ప్రతిస్పందన మామూలుగా కాదు.

ఉత్తరాల ద్వారా, టెలిఫోన్ల ద్వారా.

ఇది నేనూహించిన విషయం చాలా ఉద్వేగంగా మాట్లాడుతున్నారు.

అసిస్టెంట్ ని పిలిచి చెప్పాడు ఎవర్నీ లోపలి పంపించవద్దని.

కాసేపు సైలెంట్ గా వున్నారు సుమన్. ఆ తర్వాత...''జైలు గోడల మధ్య అనుభవించిన బాధను మీర్రాసాక చదువుతుంటే నాకే ఆశ్చర్యంగా తోచింది. నిజంగా

జైలుగది గోడల మధ్య నేనింత బాధను అనుభవించానా?

"నిజంగా జైలు గోడల మధ్య నేనింత మానసిక క్షోభను శారీరక ఇబ్బందులను ఫేస్ చేసానా అనిపించింది.

సీరియల్ ను ప్రతీవారం అసిస్టెంట్ చేత చదివి వినిపించుకునే వాడిని.

మ్యాగజైన్ రిలీజ్ అవ్వగానే ఆ రాత్రి నేను ఒంటరిగా కూర్చునే భూమి తిరిగేసేవాడిని.

అందులో నా ఫోటోలు....నా ఫ్లాష్ బాక్...

అసిస్టెంట్ చదువుతుంటే నా మనసు అంతా బ్లాంక్ గా తయారయ్యేది. అది గతం తాలూకు ఆలోచనల ప్రభావం.

నాలాంటి పరిస్థితి మరెవరికి రాకూడదనిపించింది. ఆ క్షణంలో నాకు ఆ సీరియల్ 'నాది' గా అనిపించలేదు. ఎవరో ఓ వ్యక్తి బాధను చదువుతున్నట్టనిపించింది. నా మనసులోని బాధను, మీ అక్షరాల అద్దంలో చూసుకున్నట్టనిపించింది.

ఆ రోజు డేట్ గుర్తులేదు.

బాంబేలో వున్నాను. బోయ్ ని పంపించాను. 'ఆంధ్రభూమి' మ్యాగజైన్ తెమ్మని..

నేననుభవించింది మీరు రాస్తున్నారు...నేను చెప్పిందే మీరు రాస్తున్నారు...కానీ మీరు రాసాక చదువుతుంటే నిజంగా నాకే వండర్ గా అనిపించేది. విషాదాల తాలూకు క్రీనీడలు ప్రత్యక్షరంలోనూ స్పష్టంగా కనిపించేవి.

ఇంకా మ్యాగజైన్ రాలేదని బోయ్ చెప్పాడు.(బొంబాయిలో లేటుగా రిలీజవుతుంది మ్యాగజైన్) .

నెక్స్ట డే వచ్చిందని తెచ్చాడు. ఆ రాత్రి హోటల్ గదిలో కూర్చున్నాను. కూడా ఓ ఫ్రెండ్ వున్నాడు. రాత్రి పది దాటినా తర్వాత మ్యాగజైన్ తీశాను. అతను చదువుతున్నాడు.

జైలు గోడల మధ్య వున్నప్పుడు నాకు వచ్చిన భయంకరమైన కల గూర్చి చదువుతుంటే ఆ ఏసీ రూంలో కూడా నాకు చమట్లు పట్టాయి.

నిజంగా అలా జరిగితే నా పరిస్థితి ఎలా వుండేదో! ఆ విషయాన్ని చాలా మంది తర్వాత వుత్తరాల ద్వారా తెలియజేసారు.

అలా ప్రతీవారం నా గూర్చి నేను చెప్పిన విషయాలను మీర్రాసాక(వీక్లీలో) చదువుకునే వాడిని. గతం తాలూకు ఆ అనుభవాలు 'చేదు' అయినా చదివిన ప్రతీసారి...నాకు ఓ విధమైన మానసిక స్థయిర్యాన్ని కలిగించేవి. ''నువ్వని ప్రాబ్లెమ్ ఫేస్ చేసావు, నీకిక తిరుగులేదన్నట్టు''

ఇది నా వరకు నాకు కలిగిన ఫీలింగ్.

ప్రతీవారం 'భూమి' కోసం ఎదురుచూసే వాడిని.

ఇక అభిమానులనుండి వచ్చే ప్రతిస్పందన చెప్పలేను.

రోజు మామూలుగా ఫ్యాన్ మెయిల్ వస్తుంటుంది.

సీరియల్ ప్రారంభమైన మూడోవారంనుండి అనుకుంటాను.

మెయిల్ సంఖ్య పెరిగింది.

ప్రతీ ఉత్తరంలోనూ అభిమానాన్ని కురిపించే పాఠకులే.

నా అభిమానులతోపాటు మరి కొంత మంది భూమి పాఠకులకు నాకు అభిమానులుగా చేసిన క్రెడిట్ 'ఆంధ్రభూమి' ది ఎడిటర్ కనకాంబరాజుగారిది'' అన్నారు సిన్సియర్ గా సుమన్.

ఇండస్ట్రీ గూర్చి చెప్పండి అని అడిగినప్పుడు.

''అదే చెప్పాలనుకుంటున్నాను. మీరు సీరియల్ ప్రారంభించాక చాలా మంది ఆర్టిస్టులు చెప్పారు మీ సీరియల్ భూమి' లో చదువుకున్నామని, మరి కొంత మంది ఆర్టిస్టులు (అప్ కమింగ్) నిజంగా మీరు జైలుగోడల మధ్య అన్ని బాధలు ఫేస్ చేశారా? ఆ సీరియల్ చదువుతుంటే మా మనసులో బ్లాంక్ అయ్యిందండి'' అన్నారు.

షూటింగ్స్ లలో షాట్ గ్యాప్ లో తప్పకుండా ఈ ప్రసక్తివచ్చేది.

''మీ సీరియల్ ప్రారంభించాక కొన్ని మర్చిపోలేని సంఘటనలు జరగాయండీ''

చెప్పడానికి మేము అక్షరరూపం ఇస్తే ఆ అక్షరాలూ లక్షలాది పాఠకులను ఆలోచింపచేసి ప్రతిస్పందింపచేసాయి.

''కేవలం సుమన్ జైలుకెళ్ళొచ్చాడు. పోలీసులు అరెస్టు చేసారు'' అని చాలా

సింపుల్ గా అనుకునేవాళ్ళే. అరెస్టుకు, నిర్దోషిగా విడుదలకు మధ్యనున్న అగాధాన్ని అర్థం చేసుకున్నారు.

సీరియల్ ప్రారంభమయ్యాక తనకు కలిగిన అనుభూతులు, తనకెదురైన సంఘటనలు చెబుతూ సుమన్

''అత్తిలిలో అమ్మాయిజోరు - అల్లుడిపోరు'' షూటింగ్ జరుగుత్తోంది సూరపరాజు రైస్ మిల్లులో షూటింగ్. అది ఓ గ్రామం. సాధారణంగా అక్కడ స్త్రీలు ఎక్కువగా బయటకు రారు. షూటింగైనా సరే. కానీ నేను వచ్చానని తెలిసింది.

చిన్నారులు ఇళ్ళ పైభాగాలనుండి, బంగళాలు ఎక్కి నవ్వుతూ చేతులూపారు. స్త్రీలు బైటకొచ్చి ఆసక్తిగా చూసారు.

ఓ అమ్మాయి దగ్గరకొచ్చి 'అన్నయ్య' అవి పిలిచింది. నా మనసులో చెప్పలేని ఆనందం. నాకు చెల్లెళ్ళు లేకపోవచ్చు. కానీ అన్నయ్య అని నోరారా అని పిలిచినా ఆ అమ్మాయి నాకు సోదరితో సమానం.

ఆ అమ్మాయి చేతిలో ఆంధ్రభూమి వీక్లి వుంది. నా ఫ్లాష్ బాక్ చూపిస్తూ 'అన్నయ్య మీ గురించి ఆంధ్రభూమిలో వస్తున్న సీరియల్ చదువుతున్నాను. మీరు అరెస్టు అయినప్పుడు మా స్నేహితురాండ్లు అందరూ ఆడో విధంగా మాట్లాడారు. ఏదో చేసి ఉండకపోతే అలా ఎందుకు పోలీసులు పట్టుకెళ్తారు అన్నారు. కానీ ఆంధ్రభూమిలో సీరియల్ చదువుతుంటే చాలా బాదేందన్నయ్యా. మీరు జైలులో ఉండగా బెయిల్ మీద ఇన్ని కష్టాలు పడ్డారా అనిపించింది.

ఇవన్నీ ఎలా భరించారన్నయ్యా'' అం అడిగింది.

సాధారణంగా సినిమా యాక్టర్లు కనబడగానే త్రోసుకొచ్చి, ఫోటోలు తీసుకుని మీ సినిమా అది బావుంది, ఇది బావుంది అంటారు. మేము మీ అభిమానులం సార్ అంటారు'' కానీ ఆ అమ్మాయి నోరార అన్నయ్య అని పిలిచి తన మనసులోని భావాల్ని చెప్పింది.

నిజంగా నా రక్తం పంచుకుపుట్టిన సోదరి ఉంటే అలానే ప్రేమగా, ఆప్యాయంగా అన్నయ్యా అంటూ మాట్లాడేది. నాకా అమ్మాయిని చూసాక ఎంతో సంతోషం వేసింది.

''మరి ఈ అన్నయ్యా నిర్దోషి అని నువ్వు నమ్ముతున్నావా'' అని అడిగాను.
ఆ అమ్మాయి చలించిపోయింది.
''నిజంగా నువ్వు నిర్దోషివి అన్నయ్య' అంది.
చాలు. ఒక ఆడపడుచు నన్ను మనస్ఫూర్తిగా నిర్దోషి అని నమ్మిందంటే నాకంతకన్నా ఆనందం ఇంకేముంటుంది.
ఆమె ఎవరో, నేనెవరో!
కానీ నా ఫ్లాష్ బాక్ చదివి, నా ఆవేదనను అర్థం చేసుకుంది. షూటింగ్ జరిగినన్ని రోజులు అత్తిలి, చుట్టుప్రక్కల ఊళ్ళల్లో ఉండే స్త్రీలు అందరూ నన్ను చూడడానికి వచ్చేవాళ్ళు.
చాలామంది నా ఫ్లాష్ బాక్ గుయించి మాట్లాడేవాళ్ళు.
''మీరనుభవించిన బాధ చదువంటే చలించిపోయాం'' అని చెప్పేవాళ్ళు.
అది నేను మరిచిపోలేని సంఘటన. నేను జైలులో ఉండగా అనుభవించిన బాధను ఇదిగో ఇలాంటి అపురూపమైన ఓదార్పులతో మరిచిపోతాను''
ఈ సీరియల్ ప్రారంభించాక భూమి కార్యాలయానికి కూడా ఉత్తరాలు బాగా వచ్చేవి.
మరో సంఘటన గూర్చి చెబుతూ సుమన్
''ఇటీవల బొంబాయిలో  షూటింగుకి వెళ్ళాను.
అక్కడ చాలామంది తెలుగువాళ్ళు వున్నారు. సాధారణంగా బొంబాయిలో సినిమా వాళ్ళను ఎక్కువగా పట్టించుకోరు.
తెలుగు సినిమా స్టార్స్ గురించి వాళ్లకు ఎక్కువగా తెలీదు.
అలాంటిది ఆ రోజు నేను షాపింగ్ చేసి తిరిగి వస్తున్నాను.
కొంతమంది నా వైపు ఆసక్తిగా చూస్తున్నారు.
నాకు పెద్దగా అర్థంకాలేదు. కాస్త ముందుకొచ్చాను.
నావైపు చోసిస్తూ ఎదో మాట్లాడుకుంటున్నారు ఇద్దరు వ్యక్తులు.
బుక్ స్టాల్ లో ఆంధ్రభూమి వీక్లి కనిపించింది.
అప్పుడర్థమైంది . మ్యాగజైన్ లో నా ఫోటో చూసి ఉంటారని.

ఇంతలో ఓ ఫ్యామిలీ నా దగ్గరకి వచ్చింది.

''ఎక్స్ క్యూజ్ మీ సార్... మీరు సినిమా స్టార్ సుమన్ కదూ?'' అడిగాడో వ్యక్తి.

''అవును'' చెప్పాన్నేను.

''మీ గురించి భూమి మ్యాగజైన్ లో రెగ్యులర్ గా చదువుతున్నాం సార్"

మా ఫ్యామిలీ అందరూ చదువుతున్నాం. అప్పుడెప్పుడో మీరు అరెస్టు అయ్యారనే వార్త చదివాము. ఇలా అరెస్టు అయినవారు మీరొక్కరే అనుకుంటాను. తర్వాత మర్చిపోయాం.

ఈ మధ్య భూమిలో మీ ఫ్లాష్ బాక్ వస్తోందని ఓ మిత్రుడు చెప్పాడు. మేము ఎక్కువగా తెలుగు మ్యాగజైన్స్ చదవం'' ఇంగ్లీషులో చెప్పాడతను.

తర్వాత అతనే మాట్లాడుతూ

''భూమి మ్యాగజైన్ అప్పుడప్పుడు చూస్తాం. వేంటనే రెగ్యులర్ గా వీక్లి తెప్పించాం. మిస్సయ్యింది ఇష్యుస్ కూడా తెప్పించుకుని చదివాము.

మీరు జైలులో గడిపిన లైఫ్ గూర్చి చదువుతుంటే బాగా ఫీలయ్యేవాళ్ళం. మీరాన్ని కష్టాలు అనుభవించారని మాకు తెలియదు. ఏదో సింపుల్ గా జైలుకెళ్లారు. కేసు జరిగింది. కొట్టేశారు అనుకున్నాం.

కానీ మూడున్నర సంవత్సరాల గ్యాపులో జరిగిన సంఘటనలు తలుచుకుంటే ఆశ్చర్యంగా అనిపించాయి. రియల్లీ రియల్ హీరో మీరు...

ఇన్ని కష్టాలు ఫేస్ చేశారు'' మనస్ఫూర్తిగా ఆ ఫ్యామిలీ అంటుంటే ఓ విధమైన గర్వం...ఆనందం.

నిజం చెప్పాలంటే ఆంధ్రభూమిలో మీరు రాస్తున్న నా ఫ్లాష్ బాక్ ద్వారా నేను మరికొంతమంది అభిమానులను సంపాదించుకోగలిగాను అన్నారు నాతో సుమన్.

దాదాపు నేనే షూటింగ్ కెళ్ళినా అక్కడ స్పాట్ లో నా ప్రసక్తి వచ్చేది.

అన్నట్లు జడ్జిమెంట్ అయ్యాక కొన్ని కో -ఇన్సిడెంట్స్ జరిగాయండి అన్నారు సుమన్.

''రాముడు కాదు రాక్షసుడు'' సినిమా షూటింగ్ జరుగుతుంది. అందులో నేను

జైలు నుండి ఎస్కేప్ అవుతాను. జైలులో దానికి సంభందించిన దృశ్యాలు చిత్రీకరిస్తున్నారు.

నన్ను ఎక్కడైతే జైల్లో పెట్టారో అక్కడే షూటింగ్. అక్కడే అదే ప్లేస్ లో ఫుడ్డు కోసం ఎదురు చూసేవాడిని కానీ, చిత్రంగా ఇప్పుడు అదే ప్లేస్ లో నా చుట్టూ అసిస్టెంట్లు, నాకో చెయిర్, ప్రక్కనే గొడుగు పట్టుకొని ఓ కుర్రాడు. ఈ రాజవైభోగానికి, ఆ నాటి నా పరిస్థితికి మధ్య ఎంత వృత్యాసం. అది తల్చుకున్నప్పుడు నాకే ఆశ్చర్యం కలిగింది. ఆ స్పాట్ లో నాకు చైనీస్ ఫుడ్డు తెచ్చారు. నా ముందు అసిస్టెంట్ చేతులు కట్టుకుని నిల్చున్నాడు. అయినా నేను గతాన్ని మర్చిపోలేదు. విషాదంలో నుండి బయటపడ్డా, దాని తాలూకు కసి నాలో లేదు. వార్డెన్ ని రమ్మన్నారు. వాళ్ళనూ నాతోపాటు భోంచేయమన్నాను. వాళ్ళు కాస్త గిల్టీగా ఫీలయ్యారు. వాళ్లకు చెప్పాను. ''మీరు మీ డ్యూటీ చేస్తున్నారు. అలాగే అప్పుడు కూడా మీ డ్యూటీ మీరు చేశారు''

వాళ్ళ కళ్ళలో ఆనందాన్ని చూసానా రోజు. మరిచిపోలేని సంఘటన.

నేను జైలులో వున్న రోజుల్లో సాంబారు బాగా లేదంటే జైలు ఫుడ్డు అలవాటు చేసుకోవాలన్నారు.

అది వాళ్ళ అప్పు కాదు. అందులో వాళ్ళ తప్పు లేదు. దానినే 'ఫేట్' అంటారేమో!

***

మరో సంఘటన గూర్చి చెబుతూ సుమన్ 'డేవిడ్ అనే ఇన్ స్పెక్టర్ నేను అరెస్ట్ అయినప్పుడు పరిచయం అయ్యారు.

నేను పోలీస్ స్టేషన్ లో వున్నాను.

అప్పుడు మధ్యాహ్నం అవుతుంది.

ఓ వైపు నా టెన్షన్ లో నేనున్నాను.

మరోవైపు నాకు ఆకలిగా వుంది.

మనసును చంపుకోవచ్చేమో గాని 'ఆకలి' ని చంపుకోలేము?'

ఆ ఇన్ స్పెక్టర్ నన్ను పిలిచి చెప్పాడు. ''మీక్కావలసిన ఫుడ్డు తీసుకోండి'' అన్నాడు.

తర్వాత తింటానని చెప్పాను. దానికతను.

''మంచి భోజనం మళ్లీ మీకు దొరక్కపోవచ్చు'' అన్నారు. నాకా క్షణం అర్ధం కాలేదు.

అతను నా బాధను అర్ధం చేసుకున్నట్టు అన్నాడు. ''దయచేసి వివరాలు అడక్కండి. మీకు న్యాయం జరుగుతుంది''.

ఇది జరిగిన తర్వాత నేను కోర్టు కెళ్ళడం, అక్కడి నుండి జైలు కెళ్ళడం జరిగాయి...

నేను నిర్దోషినని కోర్టు తీర్పిచ్చాక, ఓ రోజు మెరీనా బీచ్ లో షూటింగ్ జరుగుతోంది. నైట్ ఎఫెక్ట్ లో సీన్స్ చిత్రీకరిస్తున్నారు.

జనాల్ని కంట్రోల్ చేయడానికి పోలిసు వాళ్ళు వస్తారు సాధారణంగా. ఆ రోజు ఓ ఇన్ స్పెక్టర్ తన బలగంతో వచ్చాడు.

ఆ ఇన్ స్పెక్టర్ మరెవరో కాదు... ఇన్ స్పెక్టర్ డేవిడ్. అతడు నన్ను చూసి పలకరింపుగా నవ్వాలా? వద్దా? అని ఆలోచిస్తున్నట్టున్నాడు.

నేనే దగ్గరికి వెళ్లి పలకరించాను. 'నేను గుర్తున్నానాసార్?' అని అడిగాడు.

అతని దృష్టిలో నేనో సినిమా స్టార్ ని.

షూటింగ్ అయ్యేవరకు వున్నాడు . నాతో పాటే భోజనం చేయమన్నాను .

ఆ సంఘటనపట్ల అతను ఎంతో సంతృప్తిగా ఫీలయ్యాడు.

***

నేను జైల్లో వున్నప్పుడు నన్ను చూడ్డానికి మా మమ్మి వచ్చేది. జైలర్ ని కలవాల్సి వచ్చేది. అయితే జైలర్ మమ్మీని చాలా సేపు వెయిట్ చేయించారు.

మమ్మి లైన్ లో నిలబడి వెయిట్ చేయాల్సి వచ్చేది. నాకు చాలా బాధేసేది. కానీ తప్పదు.

విధి వ్రాతను తప్పించలేరేమో!

నేను రెళ్ళీజయ్యాక...ఓ రోజు ఈవినింగ్ మమ్మి చెప్పారు.

''నిన్ను చూడ్డానికి వచ్చినప్పుడు ఎవరైతే నన్ను నిలబెట్టి వెయిట్ చేయించారో, అతనే ఈ రోజు తన కూతురికి సీటు కోసం వచ్చి మూడు గంటలు వెయిట్ చేశారు. నేను వెంటనే లోపలికి తీసుకెళ్లి వాళ్ళమ్మాయికి సీటు యిప్పించాను. అతను గిల్టీగా ఫీలయ్యాడు. సారీ కూడా చెప్పాడు.''

***

ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి.

ఏది జరిగినా అంతా మంచికే అనుకుంటాను. ఒకరిని ద్వేషించడం నా పాలసీ కాదు.

నేను జైలు గోడల మధ్య గడపక ముందు ఎలా వున్నానో, జైలు గోడల మధ్య అలానే వున్నాను.

ఇప్పుడు నా నిజాయితీ రుజువయ్యాక కూడా నా మనస్తత్వంతో మార్పు లేదు.

మనిషి మారడం సహజం, మనసు-మనస్తత్వం. వ్యక్తిత్వం పదేపదే మారకూడదు.

***

తన కేసును వాదించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు చెప్పారు.

సుమన్ కేసును టేకప్ చేసిన న్యాయవాదులు జి.ఆర్ (జి.రామస్వామి), సోలి సురాబ్జి, రాంజెఠ్మలానీ, సల్మాన్ కుర్షీద్, డి.కుమార్.

***

ఇక్కడో గమనించాల్సిన విషయమేమిటంటే, ఈ సీరియల్ ప్రారంభమైన నాటి నుండి నేటి వరకూ(ఈ చాప్టర్ రాస్తున్న సమయం వరకూ చాలా మంది సినిమా రంగానికి చెందిన ఆర్టిస్టులను, టెక్నీషియన్లను కలుసుకోవడం జరిగింది.

మాటల సందర్భంలో నేను రాస్తోన్న సుమన్ ఫ్లాష్ బాక్ ప్రసక్తి వచ్చేది. ప్రతీ ఒక్కరూ సుమన్ మంచితనాన్ని చెప్పేవాళ్ళు. జూనియర్ ఆర్టిస్ట్ మొదలు స్టార్ ఆర్టిస్టు వరకూ సుమన్ ముంచుతనాన్ని, వ్యక్తిత్వాన్ని ప్రశంసించేవారే.

దటీజ్ సుమన్.

*****అయిపోయింది*****

## సుమన్ కు సంబంధించిన కొన్ని వివరాలు ఆంధ్రజ్యోతి సౌజన్యంతో

**సుమన్ మాటల్లో...**

చెన్నై టి.నగర్‌లో జన్మించాను. నా పూర్తిపేరు సుమన్ తల్వార్. మా నాన్నగారు సుశీల్ చందర్. అమ్మ కేసరి తల్వార్. నా మాతృభాష తుళు. కర్ణాటకలో మంగుళూరు ప్రాంతం ఈ భాషకు ప్రసిద్ధి. ఐశ్వర్యారాయ్, దీపికాపదుకొనే, శిల్పాశెట్టి... వీళ్లందరూ తుళు భాషకు చెందినవారే.

చెన్నై చర్చ్ పార్క్‌లోని ప్రైమరీ స్కూలులో ఐదవతరగతి వరకు చదివాను. తమిళనాడు ముఖ్య మంత్రి జయలలిత, టి.చిదంబరం చదివింది కూడా ఇక్కడే. పచ్చయప్ప కాలేజీలో పి.యు.సి మొదటి సంవత్సరం చదువుతూ ఉండగానే నాకు సినిమాల్లో అవకాశం వచ్చింది. విద్యార్థిగా ఉన్నప్పటి నుండీ సినిమాలు బాగా చూసేవాణ్ణి.

**సినీభిక్ష పెట్టిన కార్ మెకానిక్**

చాలా యాక్సిడెంటల్‌గా సినీరంగ ప్రవేశం చేశాను. సినిమా పరిశ్రమతో ఏ మాత్రం సంబంధంలేని ఒక కార్ మెకానిక్ నన్ను ఈ రంగానికి పరిచయం చేశారు. ఆయన పేరు కిట్టూ. ఆయన కార్ మెకానిక్ కావడంతో ఎందరో దర్శకులు ఆయన దగ్గరకు వచ్చేవారు. రామణ్ణి అనే తమిళ దర్శక నిర్మాత దగ్గరకు తీసుకెళ్లి నన్ను పరిచయం చేశారు కిట్టూ. కొత్త నటుల అన్వేషణలో ఉన్న రామణ్ణి నా ఫేస్‌కట్ చూసి ఎంతో ఇంప్రెస్ అయ్యారు. కరాటేలో బ్లాక్‌బెల్ట్ నాకు మరో ప్లస్ పాయింటైంది. ఎలాంటి స్క్రీన్ టెస్టులు లేకుండా వెంటనే నన్ను సెలెక్ట్ చేసి డైరెక్ట్‌గా నన్ను కెమేరా ముందుకు తీసుకెళ్లారు. ఆ విధంగా మొట్టమొదట 'స్విమ్మింగ్ పూల్' అనే తమిళ చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాను. ఈ చిత్రం ఎంతో విజయవంతంగా ఆడింది. ఈ చిత్రంలో అందరూ కొత్త నటులే.

**గాడ్ బ్రదర్ భానుచందర్**

నటుడు భానుచందర్ నాకు మిత్రుడు. తెలుగు పరిశ్రమలో ఇంతపేరు తెచ్చుకుని ఈ రోజు నేను ఇంత మంచి పొజిషన్‌లో ఉండటానికి కారణం భానుచందరే. తెలుగులో

ఇన్ని చిత్రాల్లో నటిస్తూ రాణిస్తున్నానంటే ఆ క్రెడిట్ భానుచందర్‌కే దక్కుతుంది. అతడే నా గాడ్ బ్రదర్. తెలుగు చిత్ర పరిశ్రమ నీకు బాగా సరిపోతుంది, తెలుగులో నువ్వు ఖచ్చితంగా హిట్ అవుతావు, గ్రేట్ హీరో అవుతావు అని ప్రోత్సహించి తమ్మారెడ్డి భరద్వాజగారి దగ్గరకు తీసుకెళ్లి పరిచయం చేశాడు భానుచందర్. ఆ విధంగా 'ఇద్దరు కిలాడీలు' చిత్రంలో నటించాను. మేం ఇద్దరం కలిసి కొన్ని సినిమాల్లో నటించాం.

**తరంగిణి**

తెలుగులో నేను అంగీకరించిన మొదటిచిత్రం 'ఇద్దరు కిలాడీలు'. కానీ విడుదలైన నా మొదటి చిత్రం 'తరంగిణి'. ఇది సూపర్‌హిట్ చిత్రం. ఇందులో భానుచందర్, పూర్ణిమ, తరంగిని తదితరులున్నారు. కోడి రామకృష్ణ దర్శకత్వంలో 1982లో విడుదలైంది. ఇక తర్వాత సితార, మెరుపు దాడి, పండంటికాపురానికి పన్నెండు సూత్రాలు, కల్యాణవీణ, కోడలు కావాలి...వంటి చిత్రాల్లో నటించాను.

**అన్నమయ్యకు బ్రహ్మరథం**

నా సినీ జీవిత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చిత్రం అన్నమయ్య. వేంకటేశ్వరస్వామి పాత్రకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఆ వేంకటేశ్వరుని అవతారమే ఆ పాత్రలో చూశాం అని ఎందరో భక్తులు చెప్పారు. తెలుగులో నేను అంతకుముందు నటించిన 20వ శతాబ్దం, ఖైదీ ఇన్‌స్పెక్టర్, బావా బావమరిది, కలెక్టర్‌గారి అల్లుడు, పెద్దింటి అల్లుడు వంటి చిత్రాలన్నీ విజయవంతమైనవే. కలెక్టర్‌గారి అల్లుడు, పెద్దింటి అల్లుడులో కామెడీ పాత్రలు చేశాను. నా చిత్రాల్లో ఫ్లాప్ మాటే లేదు. బావ బావమరిది చిత్రంలో నటనకుగాను ఉత్తమ నటుడుగా నాకు నంది అవార్డు లభించింది.

**రాష్ట్రపతి మెచ్చిన అన్నమయ్య**

ఆనాటి రాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మగారు అన్నమయ్య చిత్రం చూశారు. త్రివిధ దళాధిపతు లందరితో సహా సి.బి.ఐ చీఫ్ డైరెక్టర్ కార్తికేయగారు వచ్చారు. వీళ్లందరితో కలిసి కూర్చుని ఆ చిత్రం నేనూ చూశాను. వారితో కలిసి భోజనం చేశాను. ఇంతటి

అదృష్టం ఎంతమంది నటులకు దక్కుతుంది చెప్పండి? అందుకే అన్నమయ్య నా జీవితంలో మరచిపోలేనిది. రాష్ట్రపతి చేతులమీదుగా ఆరోజు నాకు జరిగిన సన్మానం అదృష్టంగా భావిస్తాను. నా సినీ జీవిత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చిత్రం.

**శివాజీలో ఛాలెంజింగ్ పాత్ర**

కెరీర్‌లో ఛాలెంజింగ్ చిత్రం శివాజీ. ఒక నటుడుగా, ఒక హీరోగా నేను విలన్ పాత్రను అంగీకరించి చేయడం, పైగా రజనీకాంత వంటి సీనియర్ నటుడికి ప్రతినాయకునిగా చేయడం చాలా కష్టం. ఇది కత్తిమీద సాములాంటిదే. షూటింగ్ జరుగుతున్నన్ని రోజులూ రాత్రిపూట రజనీకాంత నాకు ఫోన్ చేస్తూ, ఎంతో ఎంకరేజ్ చేసేవారు. ఆ చిత్రం విజయవంతం కావడానికి మెయిన్ రీజన్ ఆయనే.

**రజనీకాంత్ గొప్పగుణం**

'శివాజీ' చేస్తున్నప్పుడు గ్లామర్ హీరో విలన్ పాత్ర ఎలా చేస్తాడు? అనుకున్నారు. విలన్‌గా నేను ఫెయిల్ అవుతాననుకున్నారు. కానీ దర్శకుడు శంకర్ విలన్‌గా నా పాత్రను ఎంతోబాగా తీర్చిదిద్దాడు. ఈ చిత్రం సంచలనం సృష్టించింది. రజనీకాంత్‌ను డామినేట్ చేసేవిధంగా నా పాత్ర ఉన్నప్పటికీ ఆయన ఎలాంటి రియాక్షన్ లేకుండా ఎంతో సంతోషంతో నాతో నటించారు. ఆయన స్థానంలో మరో హీరో ఉండి ఉంటే, విలన్‌పాత్ర నన్ను డామినేట్ చేస్తోంది, కట్ చెయ్యండి అనేవారు. రజనీ అలా చేయలేదు. అదీ ఆయన గొప్పగుణం.

**కరుణానిధి సన్మానం**

శివాజీ చిత్రంలో ఉత్తమ ప్రతినాయకునిగా తమిళనాడు ప్రభుత్వ అవార్డు అందుకున్నాను. ఆనాటి ముఖ్యమంత్రి కరుణానిధి చేతులమీదుగా రజనీకాంత, కమల్ హాసన్‌ల సమక్షంలో అవార్డు అందుకోవడం నాకు గర్వకారణం. ఇంత కంటే గొప్ప విషయం ఏదైనా ఉంటుందా?

**మూడు తరాలతో..**

మూడు తరాల నటులతో నటించడం మరో గొప్ప అదృష్టం. 'రావుగారింట్లో రౌడీ' చిత్రంలో అక్కినేనితో నటించాను. ఆయన సెట్‌లో ఎంతో చమత్కారంగా, సంతోషంగా మాట్లాడేవారు. ఆయన తీరుతో షూటింగ్‌లో అలసటే ఉండేదికాదు. శోభన్‌బాబుగారితో 'దోషి నిర్దోషి'లో నటించాను. కానీ ఎన్టీఆర్‌గారితో, సావిత్రిగారితో నటించలేకపోయాను. అది నా దురదృష్టం. ఇక తమిళంలో ఎంజీఆర్, శివాజీగణేశన్ నాకు రెండు కళ్లులాంటివారు. వాళ్లని చూసే నేను నటనలో ఇన్‌వాల్వ్ అయ్యాను. డైలాగ్ డెలివరీ నేర్చుకున్నాను. మనదేశంలో నటుడుగా రాణించి రాజకీయపార్టీపెట్టి ముఖ్యమంత్రిగా పాలించి పదవిలోనే మరణించింది ఎం.జి.ఆరే. తమిళనాట ఆ తర్వాత జయలలిత తెరమీదకు వచ్చారు. ఇవన్నీ నాకు బాగా నచ్చాయి.

**తెలుగు నేర్పిన రేలంగి నరసింహారావు**

ఈ రోజు ఇంత చక్కగా నేను తెలుగు మాట్లాడటానికి కారణం రేలంగి నరసింహారావుగారే. నా అభివృద్ధికి కృషి చేసిన దర్శకుల్లో ఆయన ఒకరు. ప్రత్యేక శ్రద్ధతీసుకుని ఒక కో డైరెక్టర్‌ను నియమించి నాకు తెలుగు నేర్పించారు. ఎలాంటి కోపం, చిరాకు లేకుండా ఎంతో మర్యాదగా ఉండేవారు. రైటర్ డైలాగ్ కష్టంగా ఉన్నాసరే మార్పులేకుండా యాజిటీజ్‌గా చెప్పించడం ఆయన గొప్పతనం. నో కాంప్రమైజ్ అనేవారు.

**అభివృద్ధిపథంలో తెలుగు రాష్ట్రాలు**

రామ్మూర్తినాయుడుగారు నాకు క్లోజ్‌ఫ్రెండ్. అప్పట్లో టీడీపీలో చురుగ్గా పాల్గొన్నాను. చంద్రబాబుగారు మంచి పాలనాదక్షుడు. దార్శనికుడు. హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధిచేశారు. కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. సినిమారంగంలో మొదట జై తెలంగాణ అని నినదించింది నేనే. రెండు రాష్ట్రాలూ అభివృద్ధి చెందాలని నేను కోరుకున్నాను. ఇప్పుడు రెండూ అభివృద్ధి చెందుతున్నాయి.

**నా తుది శ్వాస సినిమా**

సినిమా పవర్‌ఫుల్ మీడియా. ఏ సందేశమైనా ఫాస్ట్‌గా ప్రజలకు చేరుతుంది. ఏ మెసేజ్ అందించాలన్నా సినిమాకు మించిందిలేదు. దీనికి తిరుగులేదు. నా తుదిశ్వాస వరకు సినిమా రంగాన్ని వదలను. సినిమా నా జీవితం, సర్వస్వం. 38 సంవత్సరాల సినీజీవితం పూర్తిచేశాను. ఇంగ్లీషుతో పాటు పలు భాషల్లో నటించాను. ఇంకా ఎన్నో అవకాశాలు వస్తున్నాయి. ఒకవేళ నేను రాజకీయాల్లోకి వచ్చినా పూర్తికాలం కేటాయించలేను. ఫుల్‌టైమ్ పాలిటిక్స్‌లోకి వస్తే ప్రజాజీవితంలో పూర్తిగా మమేకం కావాలి. పేదలకోసం, అట్టడుగు వర్గాలకోసం పనిచేయాలి. ఒకవేళ రాజకీయాల్లోకి వచ్చినా మరో రెండేళ్లు పడుతుంది. ప్రజల రక్షణ, ప్రయోజనాలకు ఉద్దేశించిన ఆకాంక్షలు నాకున్నాయి. నాకున్న ఉద్దేశాలు, అభిప్రాయాల్ని అంగీకరించిన పార్టీలోనే జేరతాను.

**తీర్చిదిద్దిన దర్శకులు**

ఎంతోమంది దర్శకులు నన్ను తీర్చిదిద్దారు. ఏ పాత్ర ఇచ్చినా అవలీలగా చేయగలనన్న ఆత్మవిశ్వాసం ఉండటం, అందుకు తగ్గట్టు దర్శకులు అండగా నిలబడటం గొప్ప విషయం. ఆ విధంగా దర్శకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాత్రలకు న్యాయం చేశాను. నవరసాలొలికే విభిన్న పాత్రలు చేశాను. అది దేవుడు నాకిచ్చిన వరం. అభిమానుల కోరిక మేరకు చాలా చిత్రాల్లో పోలీస్ ఆఫీసర్ పాత్రలు చేశాను.

నా భార్య పేరు శిరీష. డి.వి.నరసరాజుగారి మనవరాలు. మాకు ఒక కుమార్తె. పేరు ప్రత్యూష.

**సైకిల్ సరదా!**

చిన్నప్పుడు నాకు సైకిల్ నేర్చుకోవాలనే కోరిక బలంగా ఉండేది. రోజు మా ఇంట్లో వాళ్లకు తెలియకుండా అద్దె సైకిల్ తీసుకొని స్నేహితులను వెంటేసుకుని సైకిల్ నేర్చుసేవాడిని. ఒక్కరోజులోనే సైకిల్ తొక్కడం నాకు వచ్చేసిందనే నిర్ణయానికి

వచ్చేశాను. మరుసటి రోజు ఎవరూ లేకుండా ఒక్కణ్నే అద్దె సైకిల్ తీసుకుని ఎక్కాను. అది నా ప్రమేయం లేకుండానే ముందుకు కదిలింది. నాకు బ్యాలెన్స్ తప్పింది. సరాసరి వెళ్లి అది ఓ కాల్వలో పడింది. ఆ సైకిల్ ని,నన్ను బయటకి తీసేసరికి గంట పట్టింది. ఆ తర్వాత ఇంటికొచ్చాక ఇంట్లో నన్ను మరో గంట వీపుమీద వాయించారు (ఆ తర్వాత నాకు మరో సైకిల్ కొనిచ్చారులెండి. అది వేరే విషయం)

**సరస్వతి వేషం!**

ఓసారి ఫ్యాన్సీ డ్రస్ కాంపిటీషన్ జరుగుతోంది- చిల్డ్రన్స్ డే నాడు. నేను సరస్వతి వేషం వేసి వీణ పట్టుకుని పెర్ ఫార్మెన్స్ ఇచ్చాను. అందరూ 'ఈ అమ్మాయి బాగుంది' అంటూ బుగ్గ గిల్లి మెచ్చుకున్నారు.

అలాగే ఇంటికి వెళ్ళాను. మా మమ్మీ కూడా నన్ను గుర్తుపట్టలేదు. 'పాప బాగుంది' అంటూ బుగ్గమీద ముద్దు పెట్టుకుని ఎందుకో అనుమానం వచ్చి 'ఒరేయ్ నువ్వా కన్నా' అంది ఆశ్చర్యపోయి చూస్తూ. ఎంతైనా అమ్మకదా? గుర్తుపట్టింది కొద్దిసేపట్లోనే. మా అమ్మకు నేనొక్కణ్నే కాబట్టి కూతుర్ని కూడ నాలో చూసుకుంది. నన్ను గుండెలకు హత్తుకుని ముద్దు పెట్టుకుంది. ఇప్పటికి ఆ సంఘటన గుర్తుకు వస్తే ఆడో అనిర్వచనీయమైన ఆనందం కలుగుతుంది.

**ర్యాగింగ్ అనుభవం**

డిగ్రీలో జాయిన్ అయిన మొదటిరోజు శుభ్రంగా వైట్ పాంటు, షీర్ట్ టాక్ చేసి కాలేజీ కెళ్లాను. అప్పటికే సీనియర్స్ నా కోసం కాపుకాసారని తెలియదు. కాలేజీలోకి వెళ్లగానే 'పాంటు షీర్ట్ విప్పి స్టాట్యూని తుడవమన్నారు.

అప్పటివరకు వినటమేగాని ర్యాగింగ్ గురించి అనుభవం లేదు. ఎలా తప్పించుకోవాలో అర్థంకాక షర్ట్ విప్పే సమయానికి తెలిసినవాళ్లు వచ్చి కాపాడారు.

ర్యాగింగ్ అనుభవం మిస్సయిందన్న బాధకన్నా తెల్లచొక్కా పాడవ్వలేదన్న సంతోషం కలిగింది నాకు.

**షూటింగ్ ముచ్చట్లు**

నా ఫస్ట్ పిక్చర్ ఫస్ట్ సీన్ చేస్తున్నాను. ఫైటర్స్ తో ఫైట్ చేయాలి. అదీ సినిమా ట్రిక్ లా చేయాలి తప్ప రియల్ గా కాదుగదా! ఇక్కడేం జరిగిందంటే లాస్ట్ పర్సన్ ని పంచ్ చేయాలి. డైరెక్టర్ కట్ చెప్పాడు. ఫస్ట్ షాట్ లో ఓకే అయిందని సంతోషపడి చూస్తే ఫైటర్స్ ఎవ్వరూ లేరు. లాస్ట్ ఫైటర్ కు పన్ను ఊడింది. అందరికి దెబ్బలు బాగా తగిలాయి.

''మీరు ఫైట్స్ చేస్తున్నట్లు, వాళ్ళను బాదుతున్నట్లు ఎక్స్ ప్రెషన్స్ ఇచ్చి యాక్షన్ మాత్రం చేయండి. జీవించొద్దు'' అంటూ ఫైటర్లు, డైరెక్టర్ మొత్తుకున్నారు.

***

**ఇడ్లీలు విసిరేవాడిని**

మధ్యాహ్నం లంచ్ కు ఇడ్లీలు తీసుకెళ్ళేవాడిని. ఒక్కోసారి క్లాసులెగ్గొట్టి సినిమాలకు మ్యాట్నీషోలకు వెళ్ళడం అలవాటు.

ఓసారి సినిమా కెళ్ళాము. మంచి ఊపులో వుంది. కానీ ముందు కూర్చున్న వాళ్ళు ఈలలు వేస్తూ గట్టిగా మాట్లాడుతూ గోల చేస్తున్నారు. (ఆఫ్ కోర్స్ మేమూ చేసేవాళ్ళం). కానీ సినిమా ఇంట్రెస్ట్ గా వుంది. ముందు వాళ్ళ డిస్ట్రబెన్స్ ఎక్కువైంది. మాకు వళ్ళు మండింది.

లంచ్ కు తీసుకొచ్చిన ఇడ్లీలు, చట్నీ ముందు వరుసలో కూర్చున్న వాళ్ళమీద విసిరికొట్టాం. వాళ్ళు బిత్తరపోయారు. అంతా చీకటి కదా! అయినా ఎందుకైనా మంచిదని ఇంటర్వెల్ లో చెక్కేసాం.

**కారుతో ఫీట్స్**

ఇంకా టీనేజ్ రాలేదు. మా ఫ్రెండ్స్ కు అందరికి కార్లున్నాయి. ఓ రోజు కారులో బయల్దేరాం. యామాసుపీడుగా డ్రైవ్ చేస్తుంటే ఎదురుగా ఓ కారు వచ్చేసింది. అందరం 'గోవిందా' అని మనసులో అనుకుని కళ్ళు మూసుకున్నాం. ఆ కంగారులో స్టీరింగ్ వదిలేశామో, యాక్సిలేటర్ మీద కాలేశామో అర్థం కాలేదు. పెద్ద సౌండ్

మాత్రం వచ్చింది. తీరా చూస్తే ఎదురుగా వస్తున్న కారును గుద్దేసింది. ఓ వైపు ఆ కారు ఓనర్, మరోవైపు మా హెచ్.ఎం (హెడ్ మాస్టర్) మమ్మల్ని చితక్కొట్టారు.

**కుముదమ్ లో సుహాసిని**

సుమన్ తో రెండు సినిమాలు చేశాను. నాకు సుమన్ గూర్చి తెలుసు. సుమన్ అలాంటి వ్యక్తి కాదు. అలా చేయాల్సిన అవసరం లేదు. డబ్బు, పేరు పుష్కలంగా వుంది అవి వస్తున్న సమయంలో అతని మీద ఇలాంటి ఆరోపణలు రావడం బహుశా అతని ప్రొఫెషన్ ను దెబ్బతీయడానికి కావచ్చు.

(ప్రముఖ తమిళ పత్రికలో సుమన్ అరెస్టు తరువాత సుహాసిని ఇచ్చిన ప్రకటనలో సారాంశం ఇది. ఈ విషయాన్నీ సుమన్ ఇటీవల గుర్తుచేసి సుహాసిని థాంక్స్ చెప్పారు కూడా)

**టైగర్ తో ఫైట్**

అప్పుడు చండీరాణి పిక్చర్ షూటింగ్ జరుగుతోంది. టైగర్ తో ఫైట్ చేయాలి. అదీ నా మొదటి ఫైట్ టైగర్ తో. ఓ గొయ్యి ఉంటుంది. అందులోకి టైగర్ ని వదిలారు. కెమెరా స్టార్ట్ అయింది. టైగర్ నిజంగానే రెచ్చిపోయింది. లైటింగ్ ఎఫెక్ట్స్ చూసి బెదిరిపోయిందో ఏమోగానీ మొత్తంమీద రెచ్చిపోయింది. కంట్రోలు తప్పింది. ఫలితంగా ఒళ్ళంతా అక్కడక్కడ గీరుకుపోయింది నాకు. అది పాయిజనయింది. తర్వాత ఇంజక్షన్లు, ట్రీట్ మెంట్ అది వేరే సంగతనుకోండి.నా మొదటి టైగర్ ఫైట్ ఎక్స్ పీరియన్స్ అది. తల్చుకున్నప్పుడల్లా ఒళ్ళు గగుర్పొడుస్తుంది.

***

**రియల్ హీరో సుమన్**

సినిమాల్లో నటిస్తారు. విలన్లను చావా బాదినట్లుగా, పోలిసు స్టేషన్లలో బాధలను అనుభవించినట్టుగా నటిస్తారు. కానీ నిజ జీవితంలో సుమన్ చాలా కష్టాలను ఎదుర్కొన్నారు. ఎవ్వరూ లేకుండా, తనకు తానుగా నిర్దోషిగా బయటకొచ్చారు.

తనకు జరిగిన అన్యాయాన్ని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్నాడు. తిరిగియు చెక్కుచెదరని గుండెనిబ్బరంతో ఇండీస్ట్రీలో నిలదొక్కుకున్నాడు. అందుకే రియల్ హీరో సుమన్.

**-డి.రామానాయుడు**

***

**ఇలా ఎందుకు జరిగింది?**

"సుమన్  అరెస్టు ఐయ్యారు తెలియగానే ఆశ్చర్యపోయాను.అప్పుడే నేను తమిళ సినిమాల్లో నటిషున్నాను. అప్పటికి సుమన్ గారి తో పెద్దగా పరిచయం లేదు. ఆర్టిస్టుగా  వారి పేరు తెల్సు. ఆ తర్వాత నేను తెలుగు ఇండస్ట్రీ కి వచ్చాను. ఇపుడు సుమన్ గారి సరసన కూడా నటిస్తున్నాను. సెట్ లో అందరితో కలిసిమెలిసి ఉంటారు. ఫ్రెండ్లీ నేచర్...  ఫ్రెండ్లీగా ఉండే సుమన్ గారిని చూస్తుంటే ఆశ్చర్యమేస్తుంది.నాకు తెలిసిన సుమన్ మంచి సంస్కారం, కోఆర్టిస్టుల పట్ల స్నేహభావం, అభిమానులపట్ల అభిమానం ఉన్న వ్యక్తి, వెరసి మంచి ఆర్టిస్టు సుమన్!

**-వాణి విశ్వనాధ్**

***

**మంచి మనిషి సుమన్**

సుమన్ వ్యక్తిగతంగా, వృత్తిపరంగా (ఆర్టిస్టుగా) నాకు తెలుసు. చాలా మెత్తని మనిషి. అతనితో సినిమా తీయాలనుకుని అడ్వాన్స్ ఇచ్చి వేరే కారణంవల్ల తీయలేకపోయాను. ఆ కోరిక 'కలెక్టర్ గారి అల్లుడు' తో తీరింది. సుమన్ అరెస్టు అయ్యారని తెలియగానే ఒక మంచి మనిషికి రాకూడని కష్టం అని బాధపడ్డాను. సుమన్ తప్ప మరొకరు ఆ పరిస్థితిలో ఉంటే మళ్ళీ నిలదొక్కుకునే వారు కాదేమో.

**-నవభారత బాబూరావు (నిర్మాత)**

***

**సుమన్ అరెస్టు 'షాక్ న్యూస్'**

నేనెప్పుడు 'మావారిగోల' షూటింగ్ లో ఉన్నట్టున్నాను. అప్పుడే తెలిసింది సుమన్ గారు అరెస్టు అయ్యారని. ఒక్కసారి 'షాక్' తిన్నాను. సుమన్ గారు అరెస్టు కావడమేమిటి? బిజీగా వున్నా సుమన్ నేరం చేశారని అనాదమేమిటి? మూడ్ అప్ సెట్ అయింది. 'పేకప్' చెప్పను. వెంటనే. ఫ్రెండ్లీ నేచర్ సుమన్ గారిది. అతనితో 'దాకు' చిత్రం చేశాను.( డైరెక్టర్ గా ) చాలా సాఫ్ట్ మనిషి ఆయన. ఇలాంటి వ్యక్తిని అరెస్టు చేయడం ఊహించలేని విషయం. ఏవిధమైనా ఆ 'బాబా' దయతో బయటకొచ్చారు నిజాన్ని ఎవరూ అడ్డుపెట్టి అరెస్టు చేయలేరు. సుమన్ నీ అంతే.

**– సాగర్ (డైరెక్టర్)**

***

**అంతుబట్టని విషయం**

కొన్ని విషయాలు ఎంతకూ అంతుబట్టవు. అలాంటి అంతుపట్టని విషయమే సుమన్ గారి అరెస్టు. ఇప్పటికి నాకర్థం కాదు సుమన్ గారిని ఎందుకు అరెస్టు చేశారో. సుమన్ గారిని చేశారని తెలిసిన మరుక్షణం చాలా బాధపడ్డాను. సినిమాల్లో మాత్రమే కాకుండా ఇండస్ట్రీలో కూడా ఆయన గూర్చి అందరు మంచిగా చెప్పుకునేవాళ్ళే.

సుమన్ గారితో పెద్ద పరిచయం లేకపోయినా ఆయన చాలా మంచి వ్యక్తి. తోటి నటులతో కామెడియన్లే కానీయండి, విలన్స్ కానీయండి చివరికి జూనియర్ ఆర్టిస్టులతోనైనా చక్కగా మాట్లాడుతారు. భేషజం లేని మంచి మనిషి సుమన్ కు జారకుడని దుర్ఘటన.

**–బాబూ మోహన్**

***

**సుమన్ చాలా మంచి వ్యక్తి**

సుమన్ గాను అరెస్ట్ అయ్యారని తెలిసి మేము ముందుగా నమ్మలేకపోయాం. సుమన్ గారు అరెస్ట్ అయినప్పుడు మేము మద్రాస్ లోనే వున్నాం. ఎప్పుడో బిజీగా వుంటారు. చాలా స్వభావం తాను స్వన్తంగా ఫైట్ చేయగలరు. వారితో ఫైట్ మాస్టర్

గా ఫైటర్స్ గా మాకు ఎంతో సన్నిహిత సంభందం ఉంది. అందరితో కలిసిపోయే మనస్తత్వం, అలాంటి వ్యక్తి మీద నేరారోపణలు రావడం నిజంగా శోచనీయం. వారితో మాకున్న పరిచయాన్నిబట్టి సుమన్ ఖచ్చితంగా నిర్దోషి అని ఆ రోజే మాకు తెలుసు. నిజ్జం ఎప్పుడైనా బయటకు వస్తుంది. అందరితో కలిసి మెలిసిపోయే సుమన్ లాంటి వ్యక్తి, ఎప్పుడూ షూటింగ్స్ బిజీలో వుండే వ్యక్తి నేరం చేయడం ఏమిటి?
ఇవన్నీ అసత్యాలు, సుమన్ చాలా మంచి వ్యక్తి.

**-జయమణి (ఫైట్ మాస్టర్)**

***

**అంతర్మథనం**

ఇది జైలుగోడల మధ్య సుమన్ డైరీలో రాసుకున్న ఓ పేజీ. భావాలను, అంతర్ఘర్షణలను అక్షరాలుగా (ఇంగ్లీషులో) రాసుకున్న కవితలోని భావాలను తెలుగులో అక్షరీకరిస్తే)

నక్షత్రాల వెలుగులో ఆకాశం కనిపిస్తోంది.
లైట్ల వెలుగులో విశాల ప్రపంచం కనిపిస్తోంది.. గాలి వీస్తోంది
సూర్యోదయ, సూర్యాస్తమయాలు జరుగుతూనే వున్నాయి
ప్రకృతి స్తంభించిపోలేదు.
కానీ, నా మనోప్రాంగణంలో
ఆలోచనలు ఆకాశంలోని మబ్బుల్లా,
విశాల ప్రపంచం ఇరుకైన భావం
జైలుగోడల మధ్య నిర్వీర్యమైన అనుభూతులు
అంతర్మథనంలో విషాదమే హాలాహలం
నా చుట్టూ ఫ్లాష్ లైట్లు లేవు, సెర్చిలైట్లు తప్ప
నా చుట్టూ స్వేచ్ఛ లేదు, అడ్డుగా వూచలు తప్ప
గ్లామర్ ప్రపంచంలో నుండి చీకటి
ప్రపంచంలో...అర్ధరాత్రి నవ్వుతూంది పరిహాసంగా

నిద్రాదేవి ఛుషాన్డి వెక్కిరించగా
అనుభూతుల్లేవ్, అభద్రతా భావం తప్ప
వున్నదంతా భయంకర నిశ్శబ్దమే ఆ భయంకర నిశ్శబ్దంలో నేను(?)

***

**హర్ట్ అయ్యాను**

సుమన్ నాకు బెస్ట్ ఫ్రెండ్. మా కాంబినేషన్ లో చాలా పిక్చర్స్ వచ్చాయి. అందరితో కలిసిపోయే మనస్తత్వం. ఎవరిని నొప్పించే తత్త్వం కాదు సుమన్ ది.
అలాంటి వ్యక్తి ఎందుకు అరెస్టు అయ్యాడో అర్థం కాదు. నేరం చేయాల్సిన అవసరం అతనికేమిటి? పూర్తి బిజీగా వుంది, గ్లామర్ ఫీల్డ్ లో పేరును, డబ్బును సంపాదిస్తున్న వ్యక్తి నేరం చేయగలడా? ఇంపాజిబుల్.
సుమన్ అరెస్టు అయ్యారని తెలినప్పుడు చాలా హర్ట్ అయ్యాను.
సుమన్ ముమ్మాటికీ నేరం చేయలేదు. మంచి వ్యక్తి సుమన్ కు జరగకూడని దుర్ఘటన జరిగింది.

**(చిత్రపరిశ్రమలో పలువురు సినీ ప్రముఖులు)**

***

సుమన్ నటించిన చిత్రాలు,సుమన్ తో నటించిన కథానాయికలు ,సుమన్ కు సంబంధించిన విశేషాలు...1992 వరకు(అంటే ఈ పుస్తకం తొలి ముద్రణ జరిగిన సంవత్సరం ) మాత్రమే వివరాలు పొందు పర్చబడ్డాయి.ఆ తర్వాత సుమన్ మరెన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించాడు.అన్నమయ్యలో శ్రీవెంకటేశ్వర స్వామి పాత్ర,శివాజితో ప్రతినాయకపాత్ర,లాంటివి పోషించారు....పబ్లిషర్స్

చిత్రాలలో సుమన్ పాత్రలు

సుమన్ టార్జాన్ గా కనిపించే చిరం – చండీరాణి; మహిషాసురునిగా – త్రివేణి సంగమం; గుఢాచారి పాత్రలో – జేమ్స్ బాండ్ 999 ; డాక్టర్ గా – మాంగల్యబంధం; షబ్ ఇన్ స్పెక్టర్ గా – చట్టానికి సవాల్ (డబ్బింగ్); షబ్ ఇన్ స్పెక్టర్ గా – నేటి భారతం(తెలుగు); ఫారెస్టు డిపార్ట్ మెంట్ ఎస్.ఐ గా–

కోడలుకావాలి; భగత్ సింగ్ గా - దేశంలో దొంగలుపడ్డారు; లెక్చరర్ గా- న్యాయం మీరే చెప్పాలి; అల్లూరి సీతారామరాజుగా - దేశంలో దొంగలు పడ్డారు; ముసలి (వృధునిగా) - చట్టానికి సవాల్(డబ్బింగ్) ; శివునిగా - సితార; జర్నలిస్టుగా - చక్రవ్యూహం; ద్విపాత్రాభినయం చేసిన తొలి చిత్రం - దొంగల్లో దోరా; షాజహాన్ గా - శ్రీమతికో కానుక; తొలి చిత్రం - హిమబిందు; బాక్సర్ గా- పట్టుదల; రజనీకాంత్ తో కలిసి నటించిన తమిళ చిత్రం - 'తీ' (దీవార్ హిడి మూలం); ఎ.ఎన్.ఆర్ తో కలిసి (తెలుగు) -రావుగారింట్లో రౌడీ; శోభన్ బాబుతో (తెలుగు) -దోషి-నిర్దోషి; కృష్ణం రాజుతో (తెలుగు) -రారాజు; కమల్ హాసన్ తో- రంగూన్ రాజు (తమిళ డబ్బింగ్)

**అవార్డ్స్**

1. ఇండియన్ పనోరమ నందు ప్రదర్శించిన చిత్రం 'సితార'
2. నేషనల్ అవార్డు రజిత కమలం అందుకున్న చిత్రం 'సితార'.
3. 6 నంది అవార్డ్స్, ఫిలిం జర్నలిస్టులు అవార్డు, మరికొన్ని విశేషమైన అవార్డులు అందుకున్న చిత్రం 'నేటిభారతం'
4. మారిషస్ చలన చిత్ర ఉత్సవంలో ప్రదర్శించిన చిత్రం 'నేటి భారతం'

**సుమన్ పై అభిప్రాయాలు**

1. సుమన్ మంచివాడు, మంచి మిత్రులు, మంచి నటుడు - గొల్లపూడి
2. నా హీరోలందరిలోనూ నాకు నచ్చిన హీరో సుమన్ - సుహాసిని
3. 'టాక్ లెస్ వర్క్ మోర్ ' అనే విధంగా ఉండే మంచి నటుడు సుమన్ - భానుప్రియ
4. మహాఅందగాడు, మంచి నటుడు - కుష్బు
5. నా అభిమాన కథానాయకుడు - రజని

**సుమన్ హీరోయిన్స్**

1. శ్యామలాగౌరి, 2. పూర్ణిమ, 3.ముచ్చర్ల అరుణ, 4.సాధన, 5.విజయశాంతి, 6. వనితశ్రీ, 7. సుహాసిని' 8. సుమలత, 9. భానుప్రియ, 10. జయసుధ,

11. రాధిక, 12. మహాలక్ష్మి, 13. తులసి, 14.రజని, 15. శోభన, 16. కీర్తి, 17.గౌతమి, 18.అర్చన, 19.పవిత్ర, 20.కుష్ బు, 21. నిశాంతి, 22. రాధ, 23.వాణివిశ్వనాథ్, 24. అశ్వనీ, 25. కల్పన, 26. లిజి, 27. సుమారంగనాథ్, 28.బిందియా, 29.యమున, 30.సబియా, 31.అంబిక, 32.నిరోష, ౩౩.గాయత్రి, 34.కవిత, 35. వినీత, 36. నగ్మా.

**సుమన్ చిత్రాల దర్శకులు**

1.కోడి రామకృష్ణ, 2 పి. చంద్రశేఖర్ రెడ్డి, 3 .గిరిధర్, 4. రేలంగి నరసింహారావు, 5.రాజాచంద్ర, 6.టి.కృష్ణ, 7.కొమ్మినేని కృష్ణమూర్తి, 8.సాంబశివరావు, 9. వంశీ, 10.రామచంద్రరావు, 11.విద్యాసాగర్ రెడ్డి, 12.రామ్మోహన్ రావు, 13. కె.వాసు, 14. కట్ట సుబ్బారావు, 15.మణివణ్ణన్. 16.బి.ఎల్.వి ప్రసాద్, 17.రాజశేఖరరెడ్డి, 18. విజయబాపినీడు, 19.అనిల్ కుమార్, 20.బోయిన సుబ్బారావు, 21.శరత్, 22.ముక్కామల రామకృష్ణ, 23.సుగంధ రమేష్ రాజ్, 24.మోహన్, 25.తాతినేని ప్రసాద్, 26.ఎ.కోదండరామిరెడ్డి, 27.సత్యారెడ్డి, 28.ముత్యాల సుబ్బయ్య, 29. ఆర్. త్యాగరాజన్, 30.ప్రసాద్, 31.జె.ఎస్. రంగరాజన్, 32. వెంకటేష్, 33. టి.ఆర్.రామన్. 34. నివాస్, 35. కె.నారాయణ, 36. భాగ్యరాజా, 37. ఎస్.పి.ముత్తురామన్, 38. కర్ణన్, 39. వై. నాగేశ్వరరావు, 40. దాసరి నారాయణరావు, 41. సునీల్ వర్మ, 42. ఆర్.ఎస్. రామరాజు, 43. విజయన్, 44. బాలుమమహేంద్ర, 45. జి.సి.శేఖర్, 46. కనకసేన, 47. కె.రంగారావు, 48. చంద్రా.

**శ్రీ సుమన్ సహాయ విరాళాలు**

1. 1984 సంవత్సరము నందు విడులురు నందు షిర్డీ సాయిబాబా మందిర నిర్మాణానికి సుమన్ గారు 40 వేలు ఇచ్చారు. ఆగస్టు 16 న మందిరం శంకుస్థాపన జరిగింది. ఆ రోజు 15,౦౦౦ రూపాయలు అద్వాన్స్ గా ఇచ్చారు.

2. 1986 బర్త్ డే ఆగస్టు 28 నాడు గోదావరి వరద బాధితులకు తాను చాలా కష్టకాలంలో ఉండి కూడా 50,000 రూపాయలు విరాళం అందజేశారు.
3. 1989 లో ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ కు తుఫాను బాధితులకు నవంబర్ 1 న సహాయార్థం 1,00,000 రూపాయలు ఇచ్చారు.
4. 1989 లో మరణించిన విజయనగరం ఫాన్స్ బి.ఎన్. శర్మకు నివాళులు అర్పించి, వారి కుటుంబానికి 5,000 రూపాయలు సహాయం ఇచ్చారు.
5. 1989 ఆగస్టు 28 న ఫిలిం జర్నలిస్టుల సంక్షేమ సంఘమునకు 25,000 రూపాయలు అందజేశారు.
6. 1989 లో కాకినాడకు చెందిన బాలరాజుకు 3,000 రూపాయలు ఇచ్చారు.
7. 1990 ఆగస్టు 28 న ఫిలిం జర్నలిస్టుల సంఘానికి 15,000 రూపాయలు ఈయగా, ఆ చెక్ ను ఆ సంస్థ అధ్యక్షులు టి.ఆర్.శ్రీనివాస్ అందుకున్నారు.
8. 1990 నవంబర్ 9 న హైదరాబాద్ కళానికేతన్ వారు సన్మానం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధికి 1,00,000 విరాళం ప్రకటించారు.
9. 1990 లో గతంలో తనకు సెక్రటరీగా పనిచేసిన సారధి అకాల మరణంతో వారి కుటుంబం చాలా కష్టాలపాలు కాగా 50,000 రూపాయలు వారికి సహాయం చేశారు.

**సుమన్ పర్సనల్ ఫైల్ నుంచి**

సుమన్ రంగు - తెలుపు;
పొడవు - 6 అడుగుల 1 అంగుళం;
బరువు - 85 కిలోలు.
రోజులో ఇష్టమైన సమయం - ఉదయం 5-6 గంటల మధ్య; ఇష్టమైన గేమ్ - క్యారమ్స్; స్పోర్ట్స్ - టెన్నిస్; కారు - బెంజి; కూల్ డ్రింక్ - థమ్స్ అప్; టి.వి.న్యూస్ రీడర్ - రీని సైమన్' టూరిస్ట్ ప్లేస్ - ఊటీ; ఇష్టపడే విశ్రాంతి స్థలం - ఢిల్లీ; రెస్టారెంట్ - మద్రాసు బెంజ్; నచ్చిన షాపింగ్ సెంటర్ - బొంబాయి; మెచ్చిన నవలలు - జేమ్స్ హార్డ్ లీ ఛేజ్ వి;

ఇష్టమైన పేర ఫ్ర్యూమ్స్ - అబ్ సెషన్; సీజన్ - శీతాకాలం.
తాను మరువని సంఘటన - తాను సినీ ప్రవేశం, హీరో అవటం, అభిమాన నాయకా నాయకులు - శ్రీదేవి, కమల్ హాసన్ ; ఇష్టమైన టి.వి అడ్వార్ టైజ్ మెంట్ - విమల్; ఎక్కువగా ఇష్టపడేది - చిన్నపిల్లలను; నచ్చిన బైక్ - బులెట్, యమహా; మెచ్చే రంగు - తెలుపు; నచ్చిన డాన్స్ - ఫోక్ డాన్స్; నచ్చిన డ్రెస్ - జీన్ ప్యాంట్, వైట్ షర్ట్.
ఇష్టపడిన టి.వి సీరియల్ - కరమ్ చంద్; తన సినిమాలో నచ్చిన పాత -అమ్మను మించి దైవమున్నదా(20 శతాబ్దం); ఇష్టపడే సినిమా - రాకీ(1,2,3,4,5 పార్ట్స్, ఇంగ్లీష్); తన చిత్రాలందు తనకు నచ్చినవి - నేటిభారతం, ఉగ్రనేత్రుడు, పండంటి కాపురానికి 12 సూత్రాలు, మెరుపుదాడి, న్యాయం మీరే చెప్పాలి; సుమన్ లో తనకు తాను ఇష్టపడే అంశం - ఎదుటివాళ్ళు తప్పుచేసినా ఎత్తి చూపించలేకపోవటం; సుమన్ ఇష్టపడే ఆడవాళ్లు - చక్కని ప్రవర్తన, నిరాండబరమైనవారిని; నచ్చిన పౌరాణిక పాత్రలు - శ్రీరామాయణంలో శ్రీరాముడు, భారతంలో కృష్ణుడు.

**సుమన్ జననం**

1959 విళంబి నామ సంవత్సరం, దశమి, శుక్రవారం. ఆగస్టు 28 సాయంత్రం గం.6.04 నిలకు మద్రాసునందు. సుమన్ డి కుంభ లగ్నం. తల్లి - కేశరీచందర్, ప్రిన్సిపల్, యతిరాజా కాలేజ్, తండ్రి - సుశీల్ చందర్, ఐ.ఓ.సి మార్కెటింగ్ మేనేజర్.

**విద్యాభ్యాసం**

1963-68 - 1-5 వ క్లాస్ వరకు చర్చిపాల్ కాన్వెంట్; 1968-73-6-10 వ క్లాస్ వరకు అడయార్ దిసాఫికర్ హైస్కూల్ (బీసెంట్ హైస్కూల్); 1973-78 - పచ్చయప్ప కళాశాల; చదువు - బి.ఎ., లిటరేచర్; హెచ్.ఎ.ఎస్. శాస్త్రిగారివద్ద సంస్కృతం నేర్చుకున్నారు. సాయంత్రం 6 నుంచి 9 వరకు క్లాసు; సుమన్ లక్కీ నెంబర్లు - 1,5,6,9; సుమన్ బెస్ట్ ఫ్రెండ్ - శ్రీ ఎమ్.వి.ఎస్ ప్రసాదరావు.

**శ్రీ సుమన్ జీవిత ముఖ్య విషయాలు**

1975 --- కరాటే స్కూల్ లో చేరుట

1978 --- తమిళ చిత్రంలో నటించే అవకాశం

1979 --- "నిచ్చల్ కులం " తమిళ చిత్రం ప్రారంభం.ఇది ట్.ఆర్..రామన్ గారి సోదరులు ట్.ఆర్ .చక్రపాణి గారు నిర్మించారు.దానికి ట్.ఆర్ .రామన్ గరే దర్శకులు. సుమన్ కు 500 రూపాయలు పారితోషకం ఇచ్చారు. సుమన్ తొలి సంపాదన అది. ఈ చిత్రం మద్రాసు నందు కమల ,రాక్సీ థియేటర్స్ నందు రిలీజ్ చేసారు.సుమన్ జనం మధ్య కూర్చొని చిత్రం చూసారు .సుమన్ గారి నటనకు మంచి రెస్పాన్స్ వచ్చింది.ముఖ్యముగా లేడీస్ నుంచి. తొలి చిత్రం విజయవంతంగా నడుస్తుండగా పెరుంబుర్లోని గీత ఫైన్ ఆర్ట్స్ వారు సుమంకు సన్మానం చేసారు. తరువాత 'ఇలామైకాలంగళ్' తమిళ చిత్రంలో రాధికా సరసన నటించారు .తొలిసారి ఔట్డోర్కు ఊటీ వెళ్లరు .కే.బాలాజీగారు హిందీ 'దీవార్ " చిత్రం తమిళం లో రజినీకాంత్ సుమంలా తో నిర్మించారు.ఆ చిత్రం కోసం సుమన్ యూనిట్ తో కలిసి శ్రీలంక వెళ్లరు.అదే తొలి విదేశీ యాత్ర .

1982 --- తెలుగు నందు తొలి చిత్రం భరద్వాజగారిది 'ఇద్దరు కిలాడీలు' ప్రారంభం. కె.రాఘువగారిది 'తరంగిణి' చిత్రం సుమన్ తొలి తెలుగు చిత్రంగా రిలీజ్ అయి సూపర్ హిట్టయి గోల్డెన్ జూబ్లీ జరుపుకుంది.

1983 -- 15 -- 83 న స్టేట్ ఫైడ్ ఫాన్స్ రమనే యన్. కె.కె.డి నందు ఓపెన్ చేశారు. 'పండంటికాపురానికి 12 సూత్రాలు' సూపర్ హిట్టయి సుమన్ కు మంచి నటుడిగా మంచి గుర్తింపు తెచ్చింది. 'నేటి భారతం' విడుదల సంచలమైన విజయం. 6 నంది అవార్డులు, ఫిలిం జర్నలిస్టులు వారి అవార్డు మరియు ఇతర అవార్డులు వచ్చాయి. సుమన్ కు ఫాన్స్ విపరీతంగా పెరిగారు.

1983 - 15- 1- 83 న కాకినాడనందు ఎస్.రామానుజం తొలిసారిగా స్టేట్ ఫైడ్ ఆర్గనైజషన్ స్థాపించారు. ఆ సంస్థకు గౌరవ అధ్యక్షులు ఎమ్.ఎస్.రెడ్డి, సెక్రటరీ కె.రాఘువ, కె.రాఘువగారి సంస్థ ప్రొడక్షన్ మేనేజర్ కె.శేషగిరిరావుగారు రాఘువగారి

తరపున లెటర్ వ్రాస్తూ విపరీతంగా కలర్స్ స్టిల్స్ పంపి వారి సహకారం ఎప్పుడూ ఉంటుందని చెప్పి సుమన్ స్టేట్ వైడ్ ఫాన్స్ అభివృద్ధికి విపరీతంగా ప్రోత్సాహించి సహకరించారు.

1984 - జనవరిలో 'నేటిభారతం' 100 రోజులు ఫంక్షన్ చేశారు. ఆగస్టులో 'సితార' 100 రోజుల ఫంక్షన్ చేశారు. సుమన్ అప్పుడు అమెరికానందు ఉన్నారు. ఆగస్టు 28 న సుమన్ గారి బర్త్ డే 'అమెరికా అల్లుడు' చిత్రం షూటింగ్ అమెరికానందు జరిగింది. న్యూయార్క్ నందు బర్త్ డే ఫంక్షన్ జరిగింది. 1984 లో వరుసగా 3 హిట్స్ వచ్చాయి. 1. సితార, 2. జేమ్స్ బాండ్-999 , 3 మెరుపుదాడి.

1984 - మారిషస్ లో జరిగిన చలనచిత్ర ఉత్సవానికి ఆంధ్రా తరపున వెళ్లిన ఏకైక హీరో సుమన్. అక్కడ ఫంక్షన్ లో 'నేటి భారతం' చిత్రం ప్రదర్శించారు. సెప్టెంబర్ లో స్పెషల్ గా అమెరికా నుంచి తిరిగి వచ్చారు. సెప్టెంబర్ 28 న బి.బి.సి. వారి సుమన్ తో స్పెషల్ గా మద్రాసునుండి చిత్ర నిర్మాణం పై ఇంటర్వ్యూ. 'ఉక్కుసంకెళ్లు' చిత్రం చిత్రకారణను బి.బి.సి వారు చిత్రీకరించారు. బి.బి.సి డైరెక్టర్ బిల్ నిగళ్ సం, కెమెరామెన్ జాన్ మొగాల్సన్ తదితర సభ్యులు కలిసి 3 గంటల సేపు ఫైటింగ్ చిత్రీకరించారు.

1984 - వరుసగా 2 హిట్స్. 1 . దేశంలో దొంగలు పడ్డారు, 2 న్యాయం మీరే చెప్పాలి. సుమన్ అన్ని రకాలుగానూ దినదినాభివృద్ధి చెందుతున్నారు. మే 19 ఆదివారం అర్ధరాత్రి సుమన్ అరెస్టు. మే 21 పిపెంటివ్ డిటెక్టిన్ యాక్ట్ క్రింద ఆమెన్ అరెస్టు ప్రతిపాదించారు. జైలులో ఉంచారు.

మే 24న సుమన్ కు బెయిల్ కై సుమన్ చిత్రాల నిర్మాతలు ఫిలిం ఛాంబర్ కార్యాలయానందు సమావేశం. జూన్ 1 న తొలిసారిగా సుమన్ కోర్టుకు రావటం. జూన్ 17న మళ్ళీ సుమన్ ను పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు. సుమన్ అప్పీల్ ను న్యాయ పరిశీలన సంఘం నిరాకరించింది. 1985 జూన్ నెలలో 2 చిత్రాలు రిలీజ్ అయి హిట్ అయ్యాయి. 1.అమెరికా అల్లుడు, 2.దర్జాదొంగ. అమెరికా అల్లుడు

చిత్రం రిలీజ్ కు స్టేట్ వైడ్ ఫాన్స్ ను ఆలిండియా ఆర్గనైజషన్ గా మార్పు చేశారు కాకినాడలో.

జులై 11 న కేసు వాయిదా. ఆ రోజు రహస్యంగా రిమాండు పొడిగించారు. ఆగస్టు 28 సుమన్ గారి బర్త్ డే జైలులో. కాకినాడ వచ్చిన ఎస్.రామానుజంవారి ఫాన్స్ సుమన్ ను ఆగస్టు 15 న, ఆగస్టు 28 న కలుద్దామని రెండుసార్లు నిర్మాతలను కొందరిని, చిత్రభూమి పత్రిక కార్యాలయానికి వెళ్ళి వారిని కలిసి సుమన్ పరిస్థితి తెలుసుకుని ఆ పత్రికల వారితో గుడ్ లక్ థియేటర్ లో 'కంచుకవచం' చిత్రం చూడటం జరిగింది.

1985 అక్టోబర్ 1 న కండిషనర్ బెయిల్ పై రాత్రి 7 .30 గంటలకు విడుదల.

1985 అక్టోబర్ 3 న మద్రాసు నుంచి మధురై ప్రయాణం. మధురై నందు పాండ్యన్ హోటల్ నందు నివాసం.

1985 అక్టోబర్ 3 నుంచి డిసెంబర్ 12 వరకు మధురై నందు ఉన్నారు.

1985 దీపావళి సుమన్ మధురై నందు జరుపుకున్నారు. హోటల్ స్టాఫ్ మధ్య జరిగింది. హోటల్ స్టాఫ్, సుమన్ గ్రాండ్ గా దీపావళి చేసుకున్నారు. ఫ్రెండ్స్ ఇంటికి వెళ్ళి భోజనం చేశారు. 'నెవర్ ఎండింగ్ స్టోరీ' ఆంగ్ల చిత్రాన్ని దీపావళి రోజు మధ్యాహ్నం సినిమా థియేటర్ కు వెళ్ళి సుమన్ చూశారు. రాత్రి 7 .00 గంటల నుంచి అర్ధరాత్రి 2 .00 గంటల దాకా పటాసులు కాల్చారు.

1985 డిసెంబర్ 10 న మధురై నుంచి చెంగల్పట్టు రావడం, డిసెంబర్ 11 నుంచి చెంగల్పట్టునందు ఉన్నారు. డిసెంబర్ 13 న చెంగల్పట్టు నుంచి సుమన్ ఎ.వి.ఎమ్ కు రావటం, 'ఇద్దరుమిత్రులు' చిత్రం పాటల చిత్రీకరణ నందు పాల్గొనుట. ఆ రోజు ఎ.వి.ఎమ్ లో సింహద్వారాల వద్ద సుమన్ కు నిర్మాతలు స్వాగతద్వారాలు, బేనర్లు కట్టారు. సుమన్ 9.45 కు ఏ.వి.ఎస్ కు వచ్చారు.నిర్మాతలు, అభిమానులు సుమన్ ను దండలతో ముంచెత్తారు. ఆ రోజు 'ఉక్కుసంకెళ్లు' పాటలు ఎం.వి.ఎమ్ లో చూసారు. అదేరోజు కృష్ణ, విజయశాంతి పేష గా సుమన్ గారిని పరామర్శించుటకు వచ్చారు.

1986 - జనవరిలో చెంగల్పట్టునందు వినాయకుడిని గుడిలో సుమన్ పూజలు చేయించారు. ఆ రోజు ఎ.వి.ఎమ్ నందు 'ప్రేమసామ్రాట్' చిత్రం షూటింగ్ నందు పాల్గొన్నారు.

మార్చి 20 గురువారం మిద్దె రామారావు శరత్ దర్శకత్వంలో 'డియర్' నవలను 'చాదస్తపు మొగుడు' చిత్రంగా ప్రారంభించారు. చెంగల్పట్టునుంచి రోజూ ఎ.వి.ఎమ్ కి వచ్చి నటించేవారు.

1986 ఆగస్టు 28 న బర్త్ డే ఉదయం ముందుగా వినాయకుని గుడికి వెళ్ళి పూజలు చేయించుకుని 6.00 గంటల నుంచి 7.30 దాకా ఫాన్స్ తో చెంగల్పట్టు నందు గడిపి, 7.30 గంటలకు బయలుదేరి ఎ.వి.ఎమ్ కు వచ్చి 'శ్రీ మాతికానుక' చిత్రం వర్క్ లో పాల్గొన్నారు. ఆ రోజు షూటింగ్ నందు 'ఎస్' ఆకారంలో ఉండే కేక్ కట్ చేశారు సుమన్ నిర్మాతలు, అభిమానుల మధ్య. ఆ రోజు సాయంత్రం 4.00 గంటలకు ప్రెస్ వారి మధ్య కేక్ కట్ చేశారు. అప్పుడే గోదావరి వరద బాధితులకు రూ.50,000 లు సహాయం చేశారు. సుమన్ కు ఎ.వి.ఎమ్ కుమారన్, వారి కుమారులు, దర్శక, నిర్మాతలు, ఫాన్స్ దండాలు వేసి అభినందనలు, శుభాకాంక్షలు చెప్పారు.

1986 - 88 వరకు సుమన్ గారు చంగల్ పల్లి నుంచి ఎ.వి.ఎంకు వచ్చి చాదస్తపుమొగుడు, ప్రేమసామ్రాట్, మారుతి, శ్రీమతికానుక, బందిపోటు చిత్రాలందు నటించారు.

1988 జనవరి 1 న చిరంజీవి క్లాప్ ఇవ్వగా బందిపోటు చిత్రం ప్రారంభం.

1988 జులై 10 న ఒకటి, 16 న ఒకటి సుమన్ పెట్టిన కేసు కొట్టివేశారు.

1988 ఆగస్టు 4న బందిపోటు విడుదలై హిట్టయింది. సుమన్ కు, సుమన్ ఫ్యాన్స్కు మంచి ఊపు ఇచ్చింది.

1988 ఆగస్టు 16 గతంలో రెండు కేసులు కొట్టివేయగా మిగిలిన మూడు కేసులు ఈ రోజు కొట్టివేశారు. సైదాపేట మేజిస్ట్రేట్ స్టేట్ శ్రీ రాధాకృష్ణ తీర్పు చెప్పారు.

1988 ఆగస్టు 28 న పుట్టినరోజునాడు సుమన్ పూర్తిగా చంగల్ పల్లి నందు ఫాన్స్

మధ్య గడిపారు. 29 సంవత్సరాలు పూర్తిచేసుకుని 30 లోకి అడుగుపెట్టిన సుమన్ ఉదయాన్నే శ్రీ సాయిబాబా, వారి తల్లిగారి ఆశీర్వచనాలు తీసుకుని,ఆంధ్రా నుంచి వచ్చిన ఫాన్స్ మధ్య కేక్ కట్ చేసి, ఆనందంగా గడిపారు. బందిపోటు వీడియో వేయటం జరిగింది. ఆ రోజు ఫాన్స్ అంతా చూసారు.

1988 సెప్టెంబర్ నందు 7 వ తేదీన రిలీజ్ అయినా సినిమా రంజనిలో 'సుమన్ చెప్పిన కథలు' అని శీర్షికలో సుమన్ జైలు అనుభవాలు సీరియల్ గా ప్రచురించుట ప్రారంభించారు.

1988 దీపావళి చంగల్ పల్లి నందు వైభవంగా చేశారు.

1988 డిసెంబర్ 20 న రాత్రి విడుదల అయి పూర్తి స్వేచ్ఛ పొందారు. సమం డిసెంబర్ 21 న దేవి-శ్రీదేవినందు ఉగ్రనేత్రుడు చిత్రం తన తల్లితో కలిసి వచ్చి చూసారు. అదేరోజు ప్రెస్ మీట్ కూడా అయింది.

1989 నూతన ఉత్సాహంతో నూతన సంవత్సరం వేడుకులు నూతన చిత్రాలకు అంగీకారం.

1989 ఆగస్టు 28 పుట్టినరోజు ఉదయం రావుగారి ఇంట్లో రౌడీ చిత్రం షూటింగ్ నందు ఫ్యాన్ మధ్య మధ్యాహ్నం హైదరాబాద్ వెంకటరెడ్డి హాల్ నందు జరిగాయి.

1989 సెప్టెంబర్ 1 న సాయంత్రం 4.30 కు నాచారం స్టూడియోనాన్డు విశ్వామిత్ర షూటింగ్ నందు ఎన్టీఆర్ ను కలవటం. వరదబాధితులకు ఒకళాక్ష రూపాయలు విరాళం ఇచ్చుట.

1989 సెప్టెంబర్ 10 న ఆదివారం ఉదయం 11 గంటలకు మద్రాసు తాడ్ హోటల్ నందు పల్నాటి రుద్రయ్య వందరోజుల పండుగ. కృష్ణరాజు, ఎం.ఎస్.రెడ్డి ముఖ్యఅథిధులుగా వచ్చారు.

1990 జనవరి 25 నుంచి మైనంపాటి భాస్కర్ ఇంటర్వ్యూ ఆరువారాల ఆంధ్రభూమిలో వచ్చాయి. సూపర్ స్టార్ టైటిల్ ఇచ్చారు.

1990 నందు విడుదల అయినా రావుగారింట్లో రౌడీ, నేతిచరిత్ర, 20 వ శతాబ్దం లందు సుమన్ నటనకు ప్రష్మసాలు.

1990 సుమన్ కు హైదరాబాద్ నందు సన్మానంచేసి సూపర్ హీరో బిరుదు ప్రధానం.
1990 మే నెలయందు షిర్డీవెళ్ళిసాయిబాబా దర్శనం చేసుకున్నారు.
1990 జులై నెలలో మహాయజ్ఞం చిత్రంలో ప్రమాదం జరిగి సుమన్ కాలికి బలమైన గాయం అయింది. 20 వ శతాబ్దం 50 రోజులుఅడిగినందుకుగాను ఎస్.రామానుజం ఆధ్వర్యంలో సూపర్ హీరో సుమన్ ఫ్యాన్ తిరుమల ఏసీలో గొప్పగా ఫంక్షన్ చేసి షీల్డులను ఇచ్చారు.
1990 ఆగస్టు 28 పుట్టినరోజు మద్రాసునందు ముందుగా ఉదయం ఇంటివద్ద, తరువాత మహాయజ్ఞం షూటింగ్ నందు ఫాన్ మధ్య కళ్యాణమండపం నందు జరిగింది. ఫాన్ తోనే సుమన్ భోజనం చేశారు. అప్పుడే 'సుమన్ జన్మదిన సంచిక' విడుదలచేశారు. అందులో ఫాన్స్ అడ్రసులు సుమన్ ఫ్యాన్స్చేసిన సేవా కార్యక్రమాలు మరియు ఎస్.రామానుజం స్వయంగా ఎంతో కృషితో తయారుచేసిన సుమన్ జీవిత విశేషాలు, చిత్రాల వివరాలు, విశేషాలు ఉంటాయి. సాయంత్రం 5 గంటలకు ప్రామ్ గ్రోవ్ హోటల్ నందు మన్నెం శారదాగారు వ్రాసిన సూపర్ హీరో నవల రిలీజ్, ప్రెస్ మీట్, రాత్రి అడయార్ గెట్ నందు చలనచిత్ర ప్రముఖులందరికి గ్రాండ్ పార్టీ. (నవల సూపర్ హీరో) రిలీజ్ ఫంక్షన్ నందు కాకినాడ ఫాన్ ప్రెస్ మీట్ ఎస్.రామానుజం, నెల్లూరు ఫాన్ మల్లేశ్వరరావు, మండపేట ఫాన్ బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.
9.9.1990 న త్యాగరాయగానసభ హైదరాబాద్ నందు కళానికేతన్ వారు ఘనసన్మానం చేశారు. ఈ సభలో ముఖ్యమంత్రి సహాయనిధికి లక్షరూపాయలు విరాళం ఇచ్చారు. 10.9.1990 న సాయంత్రం హైదరాబాద్ సంగం థియేటర్ నందు 20 వ శతాబ్దం 100 రోజులు ఫంక్షన్ చేశారు. సుబ్బరామిరెడ్డి సుమన్ కు షీల్డు ఇచ్చారు.
1990 దీపావళి విముక్తి షూటింగ్ కి తిరుగుపతి వద్ద యూనిట్ మధ్య జరుపుకున్నారు.
1990 చివర దోషి - నిర్దోషి 1991 లో ఆత్మబంధం, పెద్దన్న అల్లుడు విజయం సాధించాయి.

1990 అక్టోబర్ 21 రాత్రి సుమన్ తన స్నేహితులతోకలిసి రాత్రి 8.30 గంటలకు కాలినడకన బయలుదేరి రాత్రి తిరుమలకొండ ఎక్కి ఆ రోజు రాత్రి పద్మావతి గెస్ట్ హౌస్ నందు ఉండి తరువాత రోజు ఉదయమే స్వామి దర్శనం చేసుకున్నాడు.

1991 జూన్ నెలలో ఆత్మబంధం రిలీజ్ అయి హిట్ అయింది.

1991 మే 7 న సుమన్ గారు హైదరాబాద్ నుంచి బయలుదేరి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం వెళ్ళి శ్రీ రాఘువేంద్రస్వామి దర్శనం చేసుకున్నారు. ఆ రోజునే కర్నూలు ఫాన్స్ మీట్ నందు పాల్గొని తిరిగి హైదరాబాద్ వెళ్ళినారు.

1991 మే నెలలోనే పట్టుదల చిత్రం షూటింగ్ జరుగుతున్న రోజులలోనే ఒక హాలిడేనాడు జంట నగరాలలో చూడవలసిన స్థలాలన్నీచూసారు. ముందుగా సాయిబాబా గుడికి వెళ్ళి తరువాత బిర్లామందిర్, చార్మినార్, గోల్కొండ, కుతుబ్ షాహి టూన్స్ తరువాత జూ చూసారు

1991 మే నెలాఖరున పెద్దింటల్లుడు రిలీజ్, హిట్.

1991 ఆగస్టు 28 న పుట్టినరోజు పట్టుదల షూటింగ్ లో ఓట్లైనందు జరుపుకున్నాడు. ఆ రాత్రి గ్రాండ్ పార్టీ అందరికి సుమన్ ఏర్పాటుచేశారు.

1992 జనవరి 31 న ఆంధ్రలో తనకు ఫస్ట్ఫాన్స్ స్థాపించి కాకినాడ వచ్చారు. ఆ రోజు ఫాన్స్ మీట్ జరిగింది. తరువాత ఎస్.రామానుజం ఇంటివద్ద మూడుగంటలపైనా గడిపి అటునియించి రాఘువేంద్రస్వామి గుడికివెళ్ళగా అక్కడ పూజలు జరిగిన తరువాత శాలువా (బృందావనంలో ఉంచిన) ను సుమన్ పై కప్పి సన్మానించి దేవుని చిత్రపటం ఈయటం జరిగింది. అటునుంచి మొత్తం బీచ్ అంతా తిరిగి హోటల్ కు వచ్చి ప్రెస్ మీట్ నందు పాల్గొన్నారు. ఆ రాత్రి విందు తరువాత ఫాన్స్ తో కలిసి దళపతి చిత్రం థియేటర్ కు వెళ్ళిచూశారు.

1992 ఫిబ్రవరి 3,4,5 తేదిలందు తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని ప్రముఖ దేవాలయాలను ఎస్.రామానుజం సుమన్ కు చూపటం జరిగింది. అన్నిచోట్లా ప్రత్యేక పూజలు జరిగినాయి. రాజమండ్రివద్ద తీరెగునందు ఉన్న సుమన్ గారి బెస్ట్ ఫ్రెండ్ ప్రసాదరావుగారి ఇంటికికూడా వెళ్ళటం జరిగింది. ఐదు సాయంత్రం తిరిగి మద్రాసు

బయలుదేరి వెళ్ళినారు. ఫాన్స్ కోసం ముఖ్యంగా (ఎస్.రామానుజం) కోసం ఆరురోజుల ఉండిపోవుట తొలిసారిగా జరిగింది. ఏహీరో చరిత్రలోను ఏ ఫాన్స్ చరిత్రలోను జరగని విషయం ఇది.

1992 ఆగస్టు 12 న రాజమండ్రిలో హోటల్ సూర్యా (స్టార్ హోటల్) ప్రారంభోత్సవం చేశారు.

1992 ఆగస్టు 14 ఉదయం కాకినాడలో శివాజీ పిక్చర్ పాలస్ ప్రారంభంచేసారు.

1992 సెప్టెంబర్ 25 న హైదరాబాద్ కృష్ణ ఓబ్రాయి హోటల్ లో జెట్ ఫైటర్ విడుదల చేశారు.

1992 అక్టోబర్ 2 న గాంధీ జయంతి సందర్భంగా అత్తిలిలో ప్రముఖుల కోరికపై జయంతి ఉత్సవంలో పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి తనకోసం వచ్చిన ప్రజలను వివిధ పార్టీల, అభిమానులను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ పార్టీల నాయకులు సుమన్ గారిని పూలమాలలతో ముంచెత్తారు.


1992 అక్టోబర్ 6 విజయదశమి సందర్భంగా అత్తిలి పరిసర ప్రాతాలలోని ప్రముఖ దేవాలయాలను తెల్లవారు జామున సందర్శించి పట్టుబట్టలు ధరించి పూజలు చేశారు. (సుబ్రహ్మణ్యేశ్వర స్వామిగూడు, అయ్యప్పగుడి) గాయత్రి ఆలయంలో హోమాలు చేశారు. అది 3 రోజులు 3 సార్లు హోమాలుచేశారు.


మా సుమన్ గారు నేటివరకు తమిళచిత్రాలు (11 అందులో తెలుగులోకి వచ్చాయి), 57 తెలుగు చిత్రాలకు 48 మంది దర్శకత్వంలోను, 14 మంది సంగీత దర్శకులు 25 మంది ఎడిటర్సు, 12 మంది డాన్సుమాస్టర్లు, 43 మంది ఫోటోగ్రాఫర్స్, 24 మంది మాటల రచయితల మున్నగు సాంకేతిక నిపుణుల కలయికలో పనిచేశారు.

******

# Flash Back
# Jailu Godala Madhya Hero Suman
by
VIJAYARKE





సూపర్ హిట్స్ బిజీగా వున్న హీరో...
క్షణం తీరికలేని బిజీ షెడ్యూల్..
షూటింగ్‌లో అలిసిపోయి ఇంటికి వచ్చాక
ఓ రాత్రి తలుపు చప్పుడైంది. తలుపు తీస్తే పోలీసులు.
"మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామన్నారు"
ప్రపంచం తలక్రిందులు అవ్వడమంటే ఏమిటి?
ఒక హీరోను పోలీసులు అరెస్ట్ చేయడమేమిటి?
తప్పు చేయకున్నా ఆరు నెలలు
జైలు గోడల మధ్య గడపడం ఏమిటి..?
లైట్స్, కెమెరా, యాక్షన్‌ల మధ్య గడిపే హీరో
జైలులో ఎలా వున్నాడు?
ఆంధ్రభూమిలో 1991లో 24 వారాలపాటు
సీరియల్‌గా వచ్చి సంచలనం సృష్టించిన
ఫ్లాష్‌బ్యాక్
జైలు గోడల మధ్య సుమన్
అసలు ఆరోజు ఏం జరిగింది?
ప్రముఖ రచయిత విజయార్కె పరిశోధనాత్మక కథనం
ఫ్లాష్‌బ్యాక్
జైలు గోడల మధ్య సుమన్
మేన్ రోబో పబ్లికేషన్స్ ప్రతిష్ఠాత్మక ప్రచురణ

www.youtube.com/manroboteluguindia
www.manrobo.com
మేన్ రోబో
Manrobo Publications